సూర్య 18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

బుధవారం | 16 ఏప్రిల్ 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 173
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహుళ తదియ ఉ.10.24, అనూరాధ తె.3.06 వర్జ్యం ఉ.6.57 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.39 నుంచి 12.27 వరకు

## లాభాలతో స్టాక్ మార్కెట్‌లు


5 లో

- ఉదయం సానుకూలంగా ప్రారంభమైన మార్కెట్‌లు
- 1,577 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్
- 500 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త వ్యాఖ్యలు వివాదాస్పదం


3 లో

రేవంత్ రెడ్డి సర్కార్పై అన్ని వర్గాల వారు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని.. ఈ ప్రభుత్వాన్ని కూల్చివేస్తామంటూ దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండిపడుతున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త ప్రభాకర్ రెడ్డి స్పందించారు.

## దక్షిణ కాలిఫోర్నియాలో భూకంపం

### వింతగా ప్రవర్తించిన ఏనుగులు!


6 లో

దక్షిణ కాలిఫోర్నియాలో ప్రకంపనలు భయాందోళనలు కలిగించాయి. శాన్ డియాగోలో 5.2 తీవ్రతతో భూకంపం నమోదయింది. లాస్ ఏంజిల్స్ సహా దక్షిణ కాలిఫోర్నియాలో ప్రకంపనలు కలకలం రేపాయి. ఒక్కసారిగా సంభవించిన భూకంపంతో..జనం భయాందోళనకు గురయ్యారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి


3 లో

- ఇల్లు లేని పేదలకు 100 గజాల స్థలం పట్టాలుఇవ్వాలలి
- 26న భారీ ధర్నా. నిర్వహిస్తాం
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య

ప్రభుత్వం ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృఎష్ణయ్య డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నివసించే ఇల్లులేని పేదలకు 100 గజాల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద భారీ ధర్నా జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు .

# మే 2న అమరావతికి ప్రధాని రాక

- రూ. 41 వేల కోట్లతో నిర్మాణ పనులకు శ్రీకారం
- ఇప్పటికే ఈ నిర్మాణ పనులకు టెండర్ల ఖరారు
- గ్లోబల్ స్థాయిలో అమరావతికి గుర్తింపుకు అవకాశం
- సిఎం చంద్రబాబు ఆలోచన, వ్యూహం ప్రకారమే ప్రోగ్రాం
- మరిన్ని కొత్త ప్రాజెక్టులు ప్రధాని ప్రకటించే ఆస్కారం
- అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేలా పర్యటనపై దృష్టి


6 లో

ప్రధాని మోది ఏపీ పర్యటన ఖరారు అయింది. ఆయన మే రెండో తేదీన అమరావతికి రానున్నారు.. ఈ సందర్భంగా అమరావతి పునర్ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన వివరాలను ప్రధాన మంత్రి కార్యాలయం నేడు విడుదల చేసింది.

# సీఎం రేవంత్ రెడ్డి మిషన్ ఫ్యూచర్

### నేటి నుండి మూడు రోజులు టోక్యో పర్యటన

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు జపాన్ పర్యటనకు బయల్దేరనున్నారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర అధికారుల ప్రతినిధి బృందం కూడా ఉంటారు. ఈ టూర్ నేటీ నుంచి 22 వరకు కొనసాగనుంది. తెలంగాణ ముఖ్యమంత్రి కే.రేవంత్ రెడ్డి, రాష్ట్ర అధికారుల బృందం జపాన్ పర్యటనకు సిద్ధమయ్యారు. ఈ పర్యటన 2025 ఏప్రిల్ 16 నుంచి 22 వరకు కొనసాగనుంది. జపాన్‌లో ముఖ్యంగా టోక్యో, మౌంట్ ఫుజి, ఓసాకా, హీరోషిమా నగరాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటన తెలంగాణకు పెట్టుబడులు, పారిశ్రామిక సాంకేతిక సహకారాన్ని పెంచేందుకు ఎంతో కీలకమైనవని చెప్పవచ్చు.


3 లో

## తెలంగాణకి సహకరిస్తాం

### సిఈఏ చైర్ పర్సన్ ఘన్ శ్యామ్ ప్రసాద్


2 లో

తెలంగాణ రాష్ట్రంలో నిరంతర విద్యుత్ సరఫరా కోసం కేంద్ర ఎలక్ట్రిసిటీ అథారిటీ నుండి అవసరమైన పూర్తి సహకారాన్ని తెలంగాణ విద్యుత్ సంస్థలకు అందజేస్తామని ఘన్ శ్యాం ప్రసాద్, చైర్ పర్సన్, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ తెలిపారు. హైదరాబాద్ లో ఈ రోజు మంగళవారం, 15, ఏప్రిల్, 2025 న సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ, గౌరవ చైర్ పర్సన్ శ్రీ ఘన్ శ్యామ్ ప్రసాద్ గారి అధ్యక్షతన ఒక ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు.

## ఎస్సీ సబ్ ప్లాన్ అమలు చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది


2 లో

- సంక్షేమంతో పాటు ప్రజా సమస్యల పరిష్కరిస్తుంది
- ప్రజా సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుంది
- బీసీ కులదరణపై ఎస్సీ వర్గీకరణపై బిజెపి బీఆర్ఎస్‌లు తమ వైఖరి స్పష్టం చేయాలి
- డిప్యూటీ సీఎం భట్టి

సంక్షేమం ఒక ఎత్తు అయితే.. ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన పకడ్బందీగా పూర్తి చేశాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం సీఎల్పీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నాం అని కాంగ్రెస్ మంచిగా చేస్తుందని లబ్ధిదారులు అనుకుంటున్నారు.

## ఆర్టీసీలో చారిత్రాత్మక ఘట్టం

- సీఎం ప్రజావాణి చొరవ...
- 136 మందిని తిరిగి విధుల్లోకి తీసుకున్న ఆర్టీసీ యాజమాన్యం
- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, చిన్నారెడ్డి, దివ్యలకు ధన్యవాదాలు తెలిపిన ఆర్టీసీ ఉద్యోగులు

2 లో

## వారం రోజుల్లో బీసీ మేధావులతో సమావేశం

### బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్


3 లో

రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని వారం రోజుల్లో బీసీ మేధావులతో సమావేశం ఏర్పాటు చేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం శంషాబాద్ నోవాటెల్ వద్ద మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల సర్వే జరిపిందనీ, ఇందుకోసం సబ్ కమిటీ ,డెడికేటెడ్ కమిటీ వేసుకొని కాబినెట్ తీర్మానం చేసుకొని స్థానిక సంస్థలు, విద్యా ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ రెండు వేరు వేరు బిల్లులు చట్టం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ బీసీల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!




అయితే ఫోన్ ట్యాపింగ్, ఇంటలిజెన్స్ నిఘాలుంటాయేమో !

## మేలో సరస్వతి పుష్కరాలు

- మే 15 నుండి 26 వరకు పుష్కరాలు
- పుష్కరాల కోసం 35 కోట్ల విడుదల
- వెబ్ పోర్టల్‌ను ప్రారంభించిన దేవాదయ శాఖ మంత్రి కొండా సురేఖ


2 లో

ఈ నేపథ్యంలో వీటిని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకోసం రూ. 35 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. అలాగే ఈ పుష్కరాలకు సంబంధించిన వెబ్ పోర్టల్తోపాటు పోస్టర్ను మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. ఈ ఏడాది సరస్వతి నది పుష్కరాలు జరగనున్నాయి.

# బీసీ ఉద్యమానికి మరో సంస్థ

- అట్టహాసంగా ప్రారంభమైన మాస్ సంస్థ
- ప్రెసిడెంట్ ఆఫ్ ది ఫారిన్ కరస్పాండెంట్ క్లబ్ అఫ్ సౌత్ ఏషియా ఎస్. వెంకట నారాయణ హాజరు
- డాక్టర్లు, ఇంజనీర్లు, విశ్రాంత ఉద్యోగులు
- కవులు కళాకారులు, మేధావులు హాజరు
- బీసీలను జాగృతం చేసేందుకు గ్రామ, పట్టణ స్థాయి వరకు చైతన్యం
- గల్లీ నుంచి ఢిల్లీ స్థాయి వరకు బీసీ పోరాటం
- మన ఆలోచన సాధన సమితి అధ్యక్షులు కటకం నర్సింగరావు


3 లో

బీసీలను జాగృఎతం చేస్తూ బీసీ ఉద్యమాన్ని గ్రామ గ్రామానికి విస్తరించి ఉద్యమాన్ని బలోపేతం చేయడం కోసమే మన ఆలోచన సాధన సమితి (మాస్) ముఖ్య దేశమని మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు కటకం నర్సింగరావు అన్నారు.

## భూముల అమ్మకాలతోనే కాంగ్రెస్ పాలన?

- జిహెచ్ఎంసి అనుమతి లేకుండా హెచ్‌సీయు లో చెట్లు ఎలా నరికారు
- వక్ఫ్ చట్టంతో ముస్లింలకు న్యాయం
- దక్షిణాదిన బలపడతాం
- సన్న బియ్యం లో కేంద్రం సహకారం ఉంది
- కాంగ్రెస్ సర్కార్‌పై విరుచుకుపడ్డ
- కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి


2 లో

రేవంత్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి కిష్రనెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. హైదరాబాద్ అభివృాఎద్ధి కిష్రనెడ్డికి ఇష్టం లేదనే మాటలు చిల్లర మాటలు అని ధ్వజమెత్తారు. ఎవరైనా అభివృాఎద్ధి జరగకూడదని అనుకుంటారా అని ప్రశ్నించారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము గెలుస్తామనే నమ్మకం ఉందని కిష్రనెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ఆర్టీసీలో చరిత్రాత్మక ఘట్టం

● సీఎం ప్రజావాణి చొరవ... ● 136 మందిని తిరిగి విధుల్లోకి తీసుకున్న ఆర్టీసీ యాజమాన్యం ● సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, చిన్నారెడ్డి, దివ్యలకు ధన్యవాదాలు తెలిపిన ఆర్టీసీ ఉద్యోగులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముఖ్యమంత్రి ప్రజావాణి చొరవతో, ఆర్టీసీ యాజమాన్యం అంగీకారంతో ఆర్టీసీ చరిత్రలో నూతన అధ్యయనానికి తెర లేచింది. ఆర్టీసీలో చరిత్రత్మాక ఘట్టం మంగళవారం ఆవిష్కృతమైంది. వివిధ కారణాలతో ఉద్యోగాల నుంచి తొలగించబడ్డ 136 మంది ఉద్యోగులకు ఆర్టీసీ యాజమాన్యం తిరిగి విధుల్లోకి తీసుకుంది. ఇందులో కండక్టర్స్, డ్రైవర్స్, మెకానిక్స్, సెక్యూరిటీ ఘార్డ్స వంటి వాళ్ళు ఉన్నారు. ఆర్టీసీలో ఉద్యోగాలు కోల్పోయిన దాధావు 472 మంది ఆర్టీసీ ఉద్యోగులు తమ తప్పులను క్షమించి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సీఎం ప్రజావాణిలో ఇంచార్జ్ చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యలకు కొన్ని నెలల క్రితం విజ్ఞప్తి చేశారు. చిన్నారెడ్డి, దివ్య రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి ఆర్టీసీ ఉద్యోగుల అంశాన్ని తీసుకెళ్లారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్ చైర్మన్ గా సెర్ప్ సీఈఓ, ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య మెంబర్ గా, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మెంబర్ కన్వీనర్ గా కమిటీ వేశారు. త్రీమెన్ కమిటీ ఆర్టీసీ ఉద్యోగుల విషయాన్ని పరిశీలించి తొలి విడతగా 136 ఉద్యోగులకు తిరిగి విధుల్లోకి తీడుకుంటూ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఉత్తర్వులు జారీ చేశారు. మిగిలిన 336 మంది ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు వినేందుకు బ్యాచ్ వారీగా తేదీలను ఖారారు చేసి షెడ్యూల్ ప్రకటించారు. మహాత్మా జ్యోతిబా వూలే ప్రజా భవన్ లో మంగళవారం జరిగిన సీఎం ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఆర్టీసీ ఉద్యోగులు చిన్నారెడ్డి, దివ్య సహా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ధన్యవాదాలు తెలిపారు.

# భూముల అమ్మకాలతో పాలన?

● జిహెచ్ఎంసి అనుమతి లేకుండా హెచ్ సీ ఇల్లు చెట్లు ఎలా నరికారు ● వక్ఫ్ చట్టంతో ముస్లింలకు న్యాయం ● దక్షిణాదిన బలపడతాం ● సన్న బియ్యం లో కేంద్రం సహకారం ఉంది ● కాంగ్రెస్ సర్కార్ పై విరుచుకుపడ్డ ● కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రేవంత్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి కిషనెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. హైదరాబాద్ అభివృద్ధి కిషనెడ్డికి ఇష్టం లేదనే మాటలు చిల్లర మాటలు అని ధ్వజమెత్తారు. ఎవరైనా అభివృద్ధి జరగకూడదని అనుకుంటారా అని ప్రశ్నించారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము గెలుస్తామనే నమ్మకం ఉందని కిషనెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణలో భూముల అమ్మకాల ద్వారా పరిపాలన చేయాలని చూస్తున్నారని కేంద్రమంత్రి కిషనెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మద్యం, భూములు అమ్మడం ద్వారా నిధులు రాబట్టి పరిపాలన చేయాలని రేవంత్ ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. ఇంట్లో ఉన్న చెట్టు కొట్టాలన్న జీహెచ్ఎంసీలో పర్మిషన్ తీసుకోవాలని అలాంటి హెచ్సీయూలో చెట్లను ఎలా కొట్టారని ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం కన్జర్వేషన్ యాక్ట్ను ఉల్లంగించిందని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఏ రాష్ట్రంలోనూ భూములు అమ్మలేదని స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నిక త్వరలో ఉంటుందని.. ఈ విషయంలో మీడియాకు ఎక్కువ ఆతృతమిత ఉందన్నారు. తమకు , తమ పార్టీ కార్యక్రమాలు అన్ని సమగ్రంగానే జరుగుతున్నాయని కిషనెడ్డి స్పష్టం చేశారు. ఏఐడీఎంకేతో గతంలో బీజేపీకి పొత్తు ఉండేదని.. ఇప్పుడు దాని పునరుద్దరణ జరిగిందని కిషనెడ్డి గుర్తుచేశారు. అన్నామలైకి జాతీయ స్థాయిలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అవకాశం ఇస్తారని అన్నారు. నియోజకవర్గ పునర్విభజనపై మోదీ ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. బీజేపీకి సౌత్లో బలపడాలని ఉంటుంది కదా అని అన్నారు. తాము ఎందుకు సౌత్కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటామని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ రంగాల సంస్థలను తాము బలోపేతం చేస్తున్నామని అన్నారు. బీఎస్ఎన్ఎల్, ఎల్ఐసీ , బ్యాంకింగ్ రంగాలను లాభాల్లోకి తీసుకువచ్చామని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం కూలిపోతే తమకు ఇప్పటికిప్పుడు ఏం వస్తోందని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు సరైన తీర్పు ఇస్తారని చెప్పారు. గుజరాత్ వ్యాపారులకు ఏం పనిలేదా... వారు ఎందుకు రేవంత్ ప్రభుత్వాన్ని కులుస్తారని ప్రశ్నించారు. బీసీల రిజర్వేషన్ పెంచాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తే బీజేపీ ఏ నిర్ణయం తీసుకోదని అన్నారు. బీజేపీ స్వతంత్ర ఆలోచనా చేస్తుందని.. తాము ఎప్పుడు నిర్ణయం తీసుకోవాలో అప్పుడు తీసుకుంటామని స్పష్టం చేశారు. వక్ఫుట్టన్ని వ్యతిరేకిస్తున్నారంటే భూ బకాసురులకు వత్తాసు పలకడమేనని కిషనెడ్డి చెప్పారు. వక్ఫ్ చట్టంతో పేద ముస్లింలకు న్యాయం తప్ప అన్యాయం జరగదని కిషనెడ్డి తేల్చిచెప్పారు. వక్ఫ్ బోర్డు తీసుకున్న నిర్ణయంపైన తాము కోర్టుకు వెళ్లే అవకాశం కల్పించామని అన్నారు. వక్ఫ్ చట్టం తెస్తామని తాము మేనిఫెస్టోలో పెట్టలేదన్నారు. ప్రజల ఆమోదంతో మూడోసారి అధికారంలోకి వచ్చామని.. మేనిఫెస్టో అమలు చేశామని గుర్తుచేశారు. అన్యాక్రాంతం అవుతున్న భూములను కాపాడటమే తమ లక్ష్యమని చెప్పారు. వక్ఫ్ భూములపైన అక్రమంగా లబ్ధి పొందిన వారే ఈ ధర్నాలు చేస్తున్నారని అన్నారు. వక్ఫ్ నుంచి ఆదాయం పెంచుతామని, వచ్చిన ఆదాయాన్ని వారికే పంచుతామని స్పష్టం చేశారు. దేవాలయాలకు, వక్ఫోర్డుకు పోలిక లేదని... బోర్డులకు మసీదులపై సంబంధం లేదన్నారు. మసీదులకు వచ్చే ఆదాయం దేవాలయానికి వచ్చే ఆదాయంతో పోల్చాలని అన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము గెలుస్తామనే నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఓటర్లు ఏ పార్టీ వారైనా కలుస్తామని.. వారిని తమకు ఓటు వేయమని అడుగుతామని చెప్పారు. పాత బస్తీల్లో హిందువుల కాలనీలు స్లోగా ఖాళీ అవుతున్నాయని కిషనెడ్డి అన్నారు. వారిని భయభ్రాంతులకు గురి చేసి అక్కడి నుంచి వెళ్లిపోయేలా కొంతమంది చేస్తున్నారని కిషనెడ్డి ఆరోపించారు. పాత బస్తీకి పరిమితమైన ఎంఐఎం ఇప్పుడు న్యూ సిటీకి విస్తరిస్తోందని అన్నారు. ఎర్రగడ్డ, బోరబండ లాంటి ప్రాంతాల్లో ఎంఐఎం విస్తరిస్తోందని చెప్పారు. వీరికి కాంగ్రెస్, బీఆర్ఎస్ సహకరిస్తోందని ఆరోపించారు. ఎవరు అధికారంలో ఉంటే వారితో ఎంఐఎం నేతలు అంటకాగుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ అయినా దాని బాసు మాత్రం అసదుద్దీన్ ఒవైసీనేనని.. అలాగే కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్గాంధీ అయిన దాని బాసు మాత్రం అసదుద్దీన్ ఒవైసీనే అని ఆరోపణలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ హెచ్సీయూ గురించి ఎక్కడ అనలేదని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కిషనెడ్డికి ఇష్టం లేదనే మాటలు చిల్లర మాటలని ధ్వజమెత్తారు. ఎవరైనా అభివృద్ధి జరగకూడదని అనుకుంటారా అని ప్రశ్నించారు. రాజకీయంగా మాట్లాడే మాటలకు తాను ఏం సమాధానం చెబుతానని నిలదీశారు. అంబర్పేట, బీహెచ్ఈఎల్, శంషాబాద్ విమానాశ్రయం ఫ్లై ఓవర్లు తాను కేంద్రమంత్రిగా ఉండగానే పూర్తి అయ్యాయని గుర్తుచేశారు. త్వరలో నితిన్ గడ్కరీతో వీటిని ప్రారంభిస్తామని, మరికొన్ని నేషనల్ హైవేస్కు శంకుస్థాపన చేస్తామని ప్రకటించారు. దేశం మొత్తం మీద ఎంఐఎంకు ఒక స్టాండ్ ఉందని, తెలంగాణకు మరో స్టాండ్ ఉంటుందని విమర్శించారు. దేశవ్యాప్తంగా అన్ని స్థానాల్లో తాము పోటీ చేస్తామని అన్నారు. ఇక్కడ బీజేపీ గెలవకుండా ఉండేందుకు ఎంఐఎం పోటీకి దూరంగా ఉంటుందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి బ్రాండ్ ఏంటో వచ్చే ఎన్నికల్లో ప్రజలు చెబుతారని కిషనెడ్డి అన్నారు.

నేషనల్ ఇజమే నా బ్రాండ్. ఎస్సీ , ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్రాలకే ఉంటుంది. ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం కేటగిరీలు చేస్తుంది. మేము తెలంగాణలో అధికారంలోకి వస్తే సింగరేణి కార్మికులకు టాక్స్ రీయింబర్స్మెంట్ ఇస్తాం. ఇప్పటికే ఇచ్చిన ట్యాక్స్ ఎగ్జామ్స్ వల్ల చాలామందికి లబ్ధి జరుగుతుంది. రేషన్ బియ్యం వద్ద ఇచ్చే రసీదు చూస్తే తెలుస్తుందని... ఎవరు ఎంత ఇస్తున్నారనేది. మేము ఇచ్చే 5కిలోలు కాకుండా అదనంగా సన్న బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి. గాలి మాటలు మాట్లాడటం కాదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చేవి పాకిస్థాన్ నుంచో, నరేంద్ర మోదీ జేబులో నుంచో ఇవ్వట్లేదు. రేవంత్ రెడ్డి ఇచ్చేవి ఆయన జేబులో నుంచి ఇవ్వడం లేదు. ఎవరిచ్చిన ప్రజల కట్టె ట్యాక్స్ నుంచి ఇచ్చేవే. ప్రజలు కట్టె డబ్బులతోనే ప్రభుత్వాలు నడుస్తున్నాయి. రాష్ట్రం ప్రారంభించే ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చేంత ఇస్తుంది.. మీరు అడిగినంత ఇస్తుంది. ఉత్తరం రాయగానే డబ్బులు ఇస్తుందా. కేంద్రం వద్ద ఏం మిగులు నిధులు లేవు అని కిషనెడ్డి పేర్కొన్నారు.

# మేలో సరస్వతి పుష్కరాలు

● మే 15 నుండి 26 వరకు పుష్కరాలు ● పుష్కరాల కోసం 35 కోట్ల విడుదల ● వెబ్ పోర్టల్ను ప్రారంభించిన దేవాదయ శాఖ మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఈ ఏడాది సరస్వతి పుష్కరాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో వీటిని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకోసం రూ. 35 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. అలాగే ఈ పుష్కరాలకు సంబంధించిన వెబ్ పోర్టల్తోపాటు పోస్టర్ను మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. ఈ ఏడాది సరస్వతి నది పుష్కరాలు జరగనున్నాయి. ఇది మే 15 నుంచి 26వ తేదీ వరకు ఈ పుష్కరాలను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో సరస్వతి పుష్కరాల వెబ్ పోర్టల్ను తెలంగాణ దేవాయదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. పుష్కరాలకు సంబంధించిన పోస్టర్ను ఆమె విడుదల చేశారు. అలాగే ఈ పుష్కరాల యాప్ను మంత్రి శ్రీధర్ బాబు విడుదల చేశారు. అనంతరం మంత్రి కొండా సురేఖ విలేకర్లతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం యాదగిరి గుట్ట మినహా మిగతా దేవాలయాలను నిర్లక్ష్యం చేసిందంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. తమ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలోని అన్ని దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. దేవాలయాల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. రూ. వంద కోట్లు దాటిన ఆలయాలను పాలక మండలి కిందకు తీసుకువస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. అలాగేటెంపుల్ టూరిజం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. అందులో భాగంగానే ఈ సరస్వతి పుష్కరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పుష్కరాల సందర్భంగా రూ. 35 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని వివరించారు. ఇక 17 అడుగుల సరస్వతి విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. పుష్కరాలు జరిగే 12 రోజులపాటు కాశీ నుంచి వచ్చిన పండితులతో ప్రత్యేక హోమాలు, హారతి నిర్వహిస్తామని తెలిపారు.

# ఘనంగా ఆకాశవాణి వజ్రోత్సవాలు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం వజ్రోత్సవాలు ఈనెల 15వ తేదీ సాయంత్రం రవీంద్ర భారతి లో అహూతుల సమక్షం లో ఘనంగా జరిగాయి. ముందుగా, చిరస్మరణీయమైన ఈ సందర్భానికి గుర్తుగా ఆకాశవాణి ప్రాంగణం లో నిర్మించిన ఒక పైలాన్ ని ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ డా. ప్రజ్ఞ పలివాల్ గౌర్ ఢిల్లీ నుంచి వర్చువల్ పద్ధతిలో ఆవిష్కరించారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు రవీంద్ర భారతిలో జ్యోతి ప్రజ్వలన ప్రార్ధనా గీతం తో వేడుకలు శుభారంభమైనాయి. ఆరంభమయినాయి. అనంతరం వర్చ్యువల్ పద్ధతి లో ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ ప్రగ్యా పాలివాల్ గౌర్ , ఏ డి జి గీతా రాణి గారు అభినందనలు తెలియజేసారు. ఆకాశవాణి హైదరాబాద్ ప్రోగ్రాం హెడ్ సుంకసారి రమేష్ స్వాగత వచనాలతో లాంచనంగా ఆకాశవాణి ... దూరదర్శన్ ల తెలంగాణ రాష్ట్ర క్లస్టర్ హెడ్స్ బి. హరి సింగ్ ఎన్.వి. రమణ గార్లు, న్యూస్ విభాగాల సంచాలకులు ఎం. ఎస్ మహేష్ ; దూరదర్శన్ ప్రోగ్రాం హెడ్ పి.వి.సత్యనారాయణ తో పాటు తెలంగాణా రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరి కృష్ణ పాల్గొని ఆకాశవాణి ఔన్నత్యాన్ని, ప్రశంసనీయమైన సేవలని కొనియాడారు. సాంకేతికంగా ఆకాశవాణి సాధించిన ప్రగతిని డెప్యూటీ డైరెక్టర్ జనరల్ బి. హరి సింగ్ వివరిస్తూ ఆకాశవాణి మొబైల్ ఆప్ ని, ప్రసారభారతి ఇటీవల ప్రారంభించిన వేవ్స్ అనే ఓ.టి.టి. ప్లాట్ ఫాం ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు. అనంతరం, 1950 నుంచి స్వతంత్ర భారత ప్రభుత్వ అధీనంలో బహుజన హితాయ – బహుజన సుఖాయ అన్న ఆశయం తో ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం శ్రోతలకి ప్రజాహిత ప్రసారాలు అందించటం ప్రారంభమైందని 75 వసంతాలు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకుని వజ్రోత్సవ వేడుకలు నిర్వహించడం ముదావహమని ఈ వేడుకలలో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు.

## బీసీ ఎస్సీ సబ్ ప్లాన్ అమలు చేయడంలో
# ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

● సంక్షేమంతో పాటు ప్రజా సమస్యల పరిష్కరిస్తుంది ● ప్రజా సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుంది ● బీసీ కులదరణ పై ఎస్సీ వర్గీకరణ పై బిజెపి బీఆర్ఎస్లు తమ వైఖరి స్పష్టం చేయాలి ● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సంక్షేమం ఒక ఎత్తు అయితే.. ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన పకడ్బందీగా పూర్తి చేశాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం సీఎల్పీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నాం అని కాంగ్రెస్ మంచిగా చేస్తుందని లబ్ధిదారులు అనుకుంటున్నారు. 21 వేల కోట్లతో రైతు రుణమాఫీ, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, 56 వేలకు పైబడి ప్రభుత్వ ఉద్యోగాలు, 8 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం, సన్న ధాన్యంకు రూ. 500ల బోనస్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లెక్కలేనని చేస్తున్నామన్నారు. సంక్షేమం ఒక ఎత్తు అయితే.. ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన పకడ్బందీగా పూర్తి చేశాం. ఈ రెండు అంశాలు గత కొన్ని దశాబ్దాలుగా గొప్ప గొప్ప నాయకులే చేయలేకపోయారు మన ప్రభుత్వం ధీరోదాతంగా అందరికీ చెప్పి చేసిందన్నారు. ఈ రెండు అంశాలు చేయాలని ఇప్పుడు దేశవ్యాప్తంగా డిమాండ్ మొదలవుతుందని, ఎన్నికల ముందు మన ప్రియతమ నేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు ఆమోదం పొందింది అన్నారు. ఎస్సీ కుల వర్గీకరణ జరిగింది, దేశంలో కొద్దిమందికి ఇష్టం లేకపోయినా భూసంస్కరణలు వంటి గొప్ప నిర్ణయాలు కాంగ్రెస్ పార్టీ గతంలో చేపట్టింది. అందుకే ఈ దేశంలో సుదీర్ఘ కాలం పాటు కాంగ్రెస్ అధికారంలో కొనసాగింది. బీసీ కుల గణన, వర్గీకరణ పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన బి ఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీలను మూట కట్టి మూలన పడేసే విషయాలు.. ఇవి వారి అస్తిత్వానికే ప్రమాదం కాబట్టి బీఆర్ఎస్, బిజెపి చేతులు కలిపి ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు చిత్రీకరిస్తున్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని భావించి కంచ గచ్చిబౌలిలో ఏనుగులు, పులులు తిరుగుతున్నట్టు బిజెపి, బీఆర్ఎస్ కలిసి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ని ఉపయోగించి కుట్రలు చేస్తున్నాయి. బీసీ కుల సర్వే మీ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది. ఏకంకండి, మాతో కలిసి రండి అని చెప్పి బహుజన వర్గాలను చైతన్యం చేయాలి. కులగణన ద్వారా పొందాల్సిన ఫలితాలను అందిస్తున్నామన్నారు. సంక్షేమ పథకాలు, బీసీ కుల సర్వే, ఎస్సీ వర్గీకరణ నిశ్శబ్ద విప్లవాలు. వీటి ఫలితాలను కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

# బీసీల సమస్యలు పరిష్కరించండి

● బీసీల అంశాలపై జాతీయ కమిషన్ చైర్మన్కు వినతి ● బీసీ ఆజాది ఫెడరేషన్ నాయకుల విజ్ఞప్తి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశవ్యాప్తంగా కుల గణన కోసం, తెలంగాణ బీసీ బిల్లులను తొమ్మిదో షెడ్యూల్లో చేర్చేందుకు, మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులకు భారతరత్న ప్రకటించేందుకు కమిషన్ తరువున చొరవ చూపాలని ఢిల్లీలోని కమిషన్ కార్యాలయంలో జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హన్సరాజు గంగారాం జి ని బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ కలిసి వినతి పత్రం సమర్పించారు, జక్కని సంజయ్ వినతి పత్రం చైర్మెన్ కు జనాభా ప్రాతిపదికన బీసీలకు హక్కులను రాజ్యాంగబద్ధంగా అందించేందుకు కుల గణన కావాలని మొదటి బీసీ కమిషన్ కాకా కలేల్కర్ కమిషన్, రెండవ బీసీ కమిషన్ బీపీ మండల్ కమిషన్ కోరిందని గత ప్రభుత్వాలు ఈ అంశాన్ని దాటవేస్తూ వచ్చారని 2018లో పార్లమెంట్లో రాజ్ నాథ్ సింగ్ తమ ప్రభుత్వం కుల గణన చేస్తుందని హామీ ఇచ్చారని గుర్తు చేశారు, 1881 నుంచి 1931 వరకు జరిగిన కుల గణన దేశానికి స్వాతంత్రం వచ్చిన నుంచి నేటి వరకు నిర్లక్ష్యంగా ఉన్నారని కానీ ప్రస్తుత పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా కులగనూరు చేయాలని ప్రధానమైన డిమాండ్ గా ఉందని దీనికోసం ఇండియా కూటమిలోని అన్ని పార్టీలు, ఎన్డీఏ కూటమిలోని అన్ని పార్టీలు ఏకగ్రీవంగా మద్దతు తెలువుతున్నాయని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నదని ప్రభుత్వం కుల గణన చేపట్టేందుకు తమరి కమిషన్ ద్వారా చొరవ తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కుల గణన జరిగిందని, రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీ తీర్మానం చేసిందని ఆ బిల్ గవర్నర్ వద్ద ఉందని ఆ బిల్ ను అమలులోకి తీసుకురావాలని పార్లమెంట్లో చట్టం చేసి 9వ షెడ్యూల్ లో చేర్చాలని దాని కోసం కృషి చేయాలని కోరారు, సామాజిక ఉద్యమాల పిత మహాలు మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రి భాయి పూలే దంపతులకు భారతరత్న అవార్డు ప్రకటించాలని ఆ విషయంలో చొరవ తీసుకోవాలని కోరారు. దేశ వ్యాప్త కుల గణన కోసం బీసీ ఆజాది జేఏసీ నేత బత్తుల సిద్దేశ్వర పటేల్ గత 15 రోజులుగా ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారని వారి ఆరోగ్యం క్షీణిస్తున్నదని కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయం తీసుకోనుటకు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ నేతలు బత్తుల రాం నర్సయ్య, కొంగర నరహరి, విజయ్ కుమార్, చతుర్భుజ్ పాల్గొన్నారు.

# తెలంగాణకి సహకరిస్తాం

సిఈఏ చైర్ పర్సన్ ఘన్ శ్యామ్ ప్రసాద్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రం లో నిరంతర విద్యుత్ సరఫరా కోసం కేంద్ర ఎలక్ట్రిసిటీ అథారిటీ నుండి అవసరమైన పూర్తి సహకారాన్ని తెలంగాణ విద్యుత్ సంస్థలకు అందజేస్తామని ఘన్ శ్యాం ప్రసాద్, చైర్ పర్సన్, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ తెలిపారు. హైదరాబాద్ లో ఈ రోజు మంగళవారం, 15, ఏప్రిల్, 2025 న సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ, గౌరవ చైర్ పర్సన్ శ్రీ ఘన్ శ్యామ్ ప్రసాద్ గారి అధ్యక్షతన ఒక ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర విద్యుత్ డిమాండ్ – సరఫరా, రిసోర్స్ ప్లాన్, రెన్యువబుల్ విద్యుత్ లక్ష్యాల సాధనకు తీసుకుంటున్న చర్యలు, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ నుండి కావల్సిన తోడ్పాటు, రాష్ట్రం లో అమలవుతున్న ప్రాజెక్టుల పురోగతి వంటి తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్ర ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి, శ్రీ సందీప్ కుమార్ సుల్తానియా, , తెలంగాణ ట్రాన్స్ కో చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కృష్ణ భాస్కర్, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ, చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ, చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, వరుణ్ రెడ్డి, తమ సంస్థలలో అమలవుతున్న ప్రాజెక్టుల వివరాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలను చైర్మన్ కి నివేదించారు. రాష్ట్రం లో గత ఏడాదిన్నర కాలంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతున్నది. రైతులకు 24 విద్యుత్ సరఫరా అందించడం తో పాటు, పారిశ్రామిక, గృహ రంగాల్లో అనూహ్యంగా పెరుగుతున్న డిమాండ్ కు తగినట్లుగా విద్యుత్ ను సమకూర్చడంతో పాటు, గ్రీన్ ఎనర్జీ, ఆర్ పి ఓ లక్ష్యాల సాధనకు విద్యుత్ సంస్థలు కృషి చేస్తున్నాయి. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఎఫ్ వై 2025 లో రాష్ట్ర గరిష్ట విద్యుత్ డిమాండ్ 16877 మెగా వాట్లుగా ఉంటుందని తమ రిసోర్స్ అడిక్వెసీ ప్లాన్ లో పొందుపరచారు. కానీ వాస్తవానికి ఈ ఏడాది మార్చి 20 న 17162 గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదయ్యింది. సిఈ ఏ రిసోర్స్ అడిక్వెసీ ప్లాన్ ప్రకారం 2030 నాటికి 24215 ఏం డబ్ల్యు, ఎఫ్ వై 2035 నాటికి గరిష్ట విద్యుత్ డిమాండ్ 31809 మెగావాట్లకు చేరుతుందని అంచనా వేయడం జరిగింది. అలాగే గ్రేటర్ హైదరాబాద్ నగరం లో ఎఫ్ వై 2030 నాటికి గరిష్ట విద్యుత్ డిమాండ్ 9089 మెగావాట్లకు చేరుతుందని అంచనా వేశారు. కేంద్ర నూతన పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ నిర్ణయించిన లక్ష్యాలను అందుకోవడం కోసం తెలంగాణ విద్యుత్ సంస్థలు ఒక ప్రణాళికను రూపొందించాయి, దాని ప్రకారం రాష్ట్రంలో సోలార్, విండ్ (బ్యాటరి ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్) ప్రోత్సాహం ద్వారా ఆర్ పి ఓ లక్ష్యాలను చేరుకుంటాం అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ఎఫ్ వై 2025 న రాష్ట్రంలో నమోదయిన గరిష్ట విద్యుత్ డిమాండ్ ను పరిగణనలోకి తీసుకుని సి ఏ రూపొంచిన రిసోర్స్ ఎడిక్వసీ ప్లాన్ (2024– 25 నుండి 2034 – 35) ను రివైజ్ చేయాలి. పథకం కెపాసిటీ ను పెంచాలి. దీనికి తోడు, బడ్జెట్, రెగ్యులేటరీ విషయాల్లో తెలంగాణ విద్యుత్ సంస్థలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యుత్ సంస్థల చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ లతో పాటు, ట్రాన్స్ కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస రావు, అనిల ఇంచార్జి డైరెక్టర్ లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బీసీలు ఎక్కడ?

● రాజకీయ పదవుల నుంచి మొదలు ఉద్యోగుల వరకు ● అటెండర్ నుండి ఆఫీసర్ వరకు అన్నిట్లో అగ్రకుల ఆధిపత్యం ● రాష్ట్ర స్థాయి పదవులు నుండి కేంద్ర ప్రభుత్వ ప్రధాన అధికారుల వరకు ● వార్డ్ మెంబర్ నుండీ మంత్రి వరకు కార్పొరేషన్ చైర్మన్ లలో అన్యాయం ● బీసీలకు అన్యాయం జరుగుతూనే ఉంది ● రాజ్యాధికారంతోనే బీసీలకు న్యాయం ● టి. చిరంజీవులు బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతదేశం మతాల, కులాల సమాహారం. వేల సంవత్సరాలుగా నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో నలిగిపోయిన శూద్రులు ,దళితులు ,ఆదివాసీలకు సమాన అవకాశాలు కల్పించి వారు మిగతా వర్గాలతో సమానంగా ఎదగటానికి భారత రాజ్యాంగం సామాజిక న్యాయ సూత్ర ప్రాతిపాదికన రిజర్వేషన్లు అనే సౌకర్యం కల్పించింది .దళితులు ఆదివాసీలకు వారి జనాభా దామాషా ప్రతిపాదికన విద్యా ,ఉద్యోగాలు ,చట్టసభలలో రిజర్వేషన్లు 1950 నుంచే అమలు కాబడు తున్నవి.అలాగే బీసీలకు తెలంగాణ రాష్ట్రంలో 1973 నుంచి 25% విద్యా ,ఉద్యోగాలలో అమలు కాబడుతున్నవి. 2007లో నాలుగు శాతం సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన ముస్లిం లకు అదనముగా ఇవ్వడం జరిగింది. అలాగే కేంద్రంలో ఉద్యోగాలలో 1993 నుంచి విద్యలో 2008 నుంచి 27% రిజర్వేషన్లు అమలు కాబడుతున్నవి బీసీలకు నేటికి చట్టసభలలో రిజర్వేషన్లు లేకపోవడంతో అక్కడ వారి ప్రాతినిధ్యం నామమాత్రమే.స్థానిక సంస్థలలో మొక్కుబడిగా 61 శాతం జనాభా ఉన్న బీసీలకు కేవలం 22% రిజర్వేషన్లు అమలు కాబడుతున్నవి . అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్పొరేషన్లకు ,సంస్థలకు తమకున్న అధికారాలతో అధ్యక్షులు ,సభ్యులను నియమించే అవకాశములు ఉన్నవి. వీటిలో రిజర్వేషన్లు లేవు. సహకార రంగము లొ కూడా రిజర్వేషన్స్ లేవు.స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడిచిపోయినవి .రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు గడిచిపోయిన అన్ని రంగాలలో అణగ బడిన వర్గాలకు సమాన అవకాశాలు అనేవి కేవలం మిథ్య .ఇంకా అగ్ర ,ఆధిపత్య కుల మనువాద పాలన కొనసాగుతూనే ఉంది .సామాజిక న్యాయం కేవలం మాటలకే, ఓట్లు రాబట్టుకోవడానికి తప్ప చేతలలో శూన్యం.తెలంగాణ రాష్ట్రంలో బీసీలు ,దళితులు ,ఆదివాసీల జనాభా 90 శాతం ఉంటుంది .అందులో బీసీల జనాభా 61% .ఈమధ్య రాష్ట్ర ప్రభుత్వం జరిపిన కుల సర్వే ప్రకారం 56.36% .ఇంత పెద్ద మొత్తంలో వీరి జనాభా ఉన్న వీరి ప్రాతినిధ్యం ఎ రంగములో చూసిన కేవలం నామ మాత్రమే. వెనకబడిన మెజారిటీ ప్రజలకు పాలనలో భాగస్వామ్యం లేక ప్రజాస్వామ్యం అపహాస్యంగా మారింది .మెజారిటీ బీసీ ప్రజలు తమకు జరుగుతున్న అన్యాయాలను తెలుసుకొన లేని ,ప్రశ్నించలేని పరిస్థితులలో ఉన్నారు. అగ్రకులాల జెండా ,ఎజెండా మోయటంలో తలామునకలై ఉండి కట్టప్పలుగా మిగిలిపోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీల ప్రాతినిధ్యం ఏమిటి అనేది ఈ క్రింది నాలుగు పట్టికలలో గమనించండి. ఇందులో 21 సంస్థలలో బిసి, ఎస్సి, ఎస్టి ల ప్రాతినిధ్యం చూపడం జరిగింది ఏ రంగంలో కూడా బీసీలకు సరైన ప్రాతినిధ్యం లేదు. ప్రతిష్టాత్మక ముఖ్యమంత్రి కార్యాలయంలో ఒక్క బీసీ లేరు. రాహుల్ గాంధీ గారు కేంద్ర సెక్రటేరియట్ లొ 90 మంది అఖిల భారత సర్వీస్ ల లొ కేవలం ముగ్గురు మాత్రమే అని విమర్శిస్తూ ఉంటారు.కాని తమ పాలన లోనీ తెలంగాణ ను గమనించే పరిస్థితుల లొ లేరు.మంత్రివర్గంలో కానీ, లోక్ సభ, రాజ్యసభ, ఎమ్మెల్సీలలో కానీ, ప్రభుత్వ సలహాదారులలో గాని న్యాయ అధికారులలో గానీ విశ్వవిద్యాలయాల ఉప కులాపతులు మొదలైన వాటిలో వీరి ప్రాతినిధ్యం నామమాత్రమే .డిసిసి బ్యాంకు 9 మంది చైర్మన్ లలో ఎనిమిది మంది ఓసీలే, ఐదుగురు రెడ్డిలు ,ఇద్దరు వెలమలు, ఒకరు కమ్మ. ఇక మిగిలిన ఒకటి బిసి .అది ఒక రెడ్డి వర్గానికీ చెందిన హైదరాబాద్ చైర్మన్ 2023 లొ రాజీనామా చేయగా ఏర్పడిన ఖాళీలో వీరికి రావటం జరిగింది. గత సంవత్సర నాలుగు నెలల కాలంలో సుమారు లభించిన సమాచారం మేరకు 56 సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ చైర్మన్ లను నియమించగా అందులో 23మంది రెడ్లు, కమ్మలు 2, బ్రాహ్మణ 3, ఎస్సీలు 6, ఎస్టీలు 3, ముస్లింలు 5, క్రిస్టియన్లు 1 ఇకపోతే బీసీలు 11. కులం వివరాలు తెలియని వారు ఇద్దరు.బిసి ల కు ఇచ్చిన 11 సంస్థలలో రెండు మూడు సంస్థలు తప్ప మిగతా సంస్థలన్నీ బీసీల కుల వృా ఎత్తులకు సంబంధించిన కార్పొరేషన్లు. అలాగే ఎస్సీ మరియు ఎస్టీ,మైనారిటీ లకు కూడా.రాష్ట్రంలో 10% లేని అగ్రవర్ణ కులాలకు అత్యధిక 50% నికి పైగా కార్పొరేషన్లు కేటాయించి మిగతా వర్గాలకు తీవ్ర అన్యాయం చేసింది.అగ్ర కులాల వారికి ప్రాధాన్యత పదవులు ఇచ్చి బిసి,ఎస్సీ,ఎస్టీ,ముస్లిమ్స్ కు వారి కుల సంఘాలకు పరిమితం చేశారు .ఇది కాంగ్రెస్ మార్కు సామాజిక న్యాయం.ఇవియే గాక అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లు.కమిషన్ ల లొ మెంబర్స్ వీరందరి పేర్లతో ఒక పుస్తకం ప్రచురించవచ్చు. ఇకపోతే రిజర్వేషన్ లేకుంటే బీసీ ఎస్సీ ఎస్టీలకు ప్రాతినిధ్యం సున్న అనేదానికి డిసిసి బ్యాంకు ల అధ్యక్ష పదవులే ఒక మంచి ఉదాహరణ.

అలాగే పట్టిక మూడులో చూస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వివిధ రెవెన్యేతర శాఖల నుంచి ఐఎఎస్ లకు ఎనిమిది మందికి ప్రమోషన్లు ఇవ్వగా అందులో రెడ్లు 4, వెలమ 1, క్రిస్టియన్ 1, ఎస్సి 1, బీసీ 1 మాత్రమే. లో అసలే నామా మాత్రము గా బీసీలు ఉంటే వారిని కాదని పుష్కలము గా ఉన్న అగ్ర కులాలతొ నింపు తున్నారు.

అలాగే పట్టిక నాలుగులో పదవి విరమణ తర్వాత నియమించిన ఉద్యోగాలలో అందరూ ఒక సామాజిక వర్గానికి సంబంధించిన వారే ఇది ఇక్కడ అమలవుతున్న సామాజిక న్యాయం .కొన్ని ఉద్యోగాలలో రెడ్డి ఇతర అగ్రకులాలకు చెందిన వారిని పక్క రాష్ట్రం నుంచి తీసుకువచ్చి నియమిస్తున్నారు .ఇదేమి న్యాయమని తెలంగాణ అమరవీరుల ఆత్మలు ఘోషిస్తున్నాయి మేము ఎవరి కొరకు ఈ ఉద్యమం చేశామా అని!.రాజకీయంగా చూస్తే కొన్ని అగ్ర కులాలలో ఒకే ఇంటి నుంచి ఇద్దరు,ముగ్గురు ,నలుగురు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.తెలంగాణ లొ ప్రజా స్వామ్యం ఒక 25 నుంచి 30 కుటుంబాల చేతిలో బంది అయ్యింది బీసీ ల లోని134 కులాలలో 115 కులాలు నేటికి అసెంబ్లి గడప తొక్క లేదు. వీరు మాత్రం పుష్కలము గా పదవులు అనుభవిస్తున్నారు. ఇక పోస్టింగ్ ల విషయానికి వస్తే హైదరాబాద్ లో అన్ని ముఖ్యమైన పదవులన్నీ అగ్ర కులాల ల కే.మిగతా వర్గాలకు అప్రాధాన్యత పోస్ట్ లే. రాహుల్ గాంధీ మాట్లాడితే సామాజిక న్యాయం ,ఎవరి జనాభా దామాషా ప్రకారం వారికి ఉద్యోగాలు ,రాజ్యాధికారము లొ భాగస్వామ్యం అంటూ ప్రతి సభలో తెగ మాట్లాడుతుంటారు .మరి వారి పాలనలో ఉన్న తెలంగాణలో 90 శాతం ఉన్న బలహీన వర్గాలకు వారి ప్రభుత్వము లో ఏమాత్రం ప్రాతినిధ్యం ఉన్నదో సామాజిక న్యాయం అమలు ఎలా అమలు జరుగుతుందో పై పట్టిక ల ద్వారా గమనించగలరని కోరుతున్నాము.తక్షణం బిసి లు, బహుజనులు ఏకమై అన్ని నామినేటడు పదవులకు కూడా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమించాలి .రాష్ట్ర ప్రభుత్వం ఇంకా 20 నుంచి 25 సంస్థలకు నియామకాలు జరపాలి కనీసం వీటిలో నైనా 100 % బహుజనులకు ఇవ్వాలని కోరుతున్నాము.75 సంవత్సరాల రాజ్యాంగ పాలనలొ బీసీలకు న్యాయం జరగదనె విషయం స్పష్టమైనది .గత ప్రభుత్వంలో ఈ అగ్ర కులాలే అన్ని పదవులు అనుభవించరు.ఇప్పుడు వీరే మరి బిసి లకు విముక్తి లేదా?ఇప్పటికైనా బీసీలు కళ్ళు తెరిచి తాము ఓటు ఎవరికి వేస్తున్నాము ,ఎందుకు న్యాయం జరుగుతలేదని విషయాన్ని గమనించాలి .రాబోయే ఎన్నికల్లో బీసీలు ఏకమై తమ సత్తా చాటి రాజ్యాధికారం సాధించుకోవాలి. అప్పుడే వీరి సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. లేనట్లయితే వీరు బానిసలుగా బతకాల్సిందే.



## బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త వ్యాఖ్యలు వివాదాస్పదం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రేవంత్ రెడ్డి సర్కార్పై అన్ని వర్గాల వారు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని.. ఈ ప్రభుత్వాన్ని కూల్చివేస్తామంటూ దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండిపడుతున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త ప్రభాకర్ రెడ్డి స్పందించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూలుస్తామంటూ తాను ఎక్కడా చెప్పలేదని దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత కొత్త ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయా వర్గాల వారు తమ దృష్టికి తెచ్చిన అంశాలను తమ కార్యకర్తల సమావేశం లో మాట్లాడుకున్నామని ఆయన వివరించారు. మంగళవారం సిద్దిపేటలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి..ఏబీఆర్ ఆంధ్రజ్యోతి ఛానెల్తో మాట్లాడుతూ.. ఏడాదిన్నరగా అన్ని రంగాల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని.. దాని ఫలితమే ప్రభుత్వంపై ఈ అసంతృప్తి అని ఆయన అభివర్ణించారు. అయితే తాను బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆత్మనే.. తానే కాదు పార్టీలోని శ్రేణులంతా కేసీఆర్ ఆత్మేనని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇక ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐదేళ్లు ఉండాలని తమ పార్టీ అధినేత కేసీఆరే ఆకాంక్షించారన్నారు. ఎందుకంటే.. వారిపై వచ్చే వ్యతిరేకత మరో పదిహేను, ఇరవై ఏళ్ళు వరకు బీఆర్ఎస్ ఆధికారానికి ఉండడానికి ఎటువంటి ఢోకా ఉండదని తమ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పారని వివరించారు. తమ బాస్ కాంగ్రెస్ పార్టీ నేతలను ఐదేళ్లు పాలించాలని కోరుకుంటే తాము మాత్రం కూలుస్తామని ఎందుకంటామని ఆయన ఎదురు ప్రశ్నించారు. గజ్వేల్ ఇంచార్జ్గా తాను ఏడేళ్లు ఉన్నాను.. దీంతో ఆ సమయంలో సీఎం కేసీఆర్ సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు చేసుకున్నామని వివరించారు. రాష్ట్రంలో భూ అక్రమాలపై ఎలాంటి చర్యలకైనా తాను సిద్ధమని ఈ సందర్భంగా రేవంత్ ప్రభుత్వానికి ఆయన సవాల్ విసిరారు. అభివృద్ధి నిధులు బడ్జెట్ సమయంలోనే ప్రతి నియోజకవర్గానికి కేటాయించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఇదే అంశాన్ని అసెంబ్లీలో తమ లాంటి ఎమ్మెల్యేలమంతా నిలదీస్తామని స్పష్టం చేశారు. మరోవైపు రేవంత్ రెడ్డి సర్కార్ను కూల్చి వేస్తామంటూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఉదయం స్పందిస్తూ.. అధికార దాహంతో బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని విమర్శించారు. కొత్త ప్రభాకర్రెడ్డి అంటే కేసీఆర్ ఆత్మ అంటూ ఆరోపించారు. కేసీఆర్ మాటలనే కొత్త ప్రభాకర్రెడ్డి చెప్పారని పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి మిషన్ ఫ్యూచర్..

## నేటి నుండి మూడు రోజులు టోక్యో పర్యటన



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏప్రిల్ 16న జపాన్ పర్యటనకు బయల్దేరనున్నారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర అధికారుల ప్రతినిధి బృందం కూడా ఉంటారు. ఈ టూర్ ఏప్రిల్ 16 నుంచి 22 వరకు కొనసాగనుంది. తెలంగాణ ముఖ్యమంత్రి కే.రేవంత్ రెడ్డి, రాష్ట్ర అధికారుల బృందం జపాన్ పర్యటనకు సిద్ధమయ్యారు. ఈ పర్యటన 2025 ఏప్రిల్ 16 నుంచి 22 వరకు కొనసాగనుంది. జపాన్లో ముఖ్యంగా టోక్యో, మౌంట్ ఫుజి, ఓసాకా, హీరోషిమా నగరాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటన తెలంగాణకు పెట్టుబడులు, పారిశ్రామిక సాంకేతిక సహకారాన్ని పెంచేందుకు ఎంతో కీలకమైనవని చెప్పవచ్చు.

పర్యటన ప్రధాన లక్ష్యాలు

పెట్టుబడులు ఆకర్షించడం: జపాన్ ప్రముఖ పారిశ్రామిక వేత్తలతో సమావేశాలు నిర్వహించి, తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించడానికి చర్చలు జరపడం

సాంకేతిక సహకారం: జపాన్ ప్రఖ్యాత కంపెనీలతో, ముఖ్యంగా టయోటా, తోషిబా, ఐసిన్ వంటి సంస్థలతో సాంకేతిక పరిజ్ఞానం గురించి చర్చించడం

ఓసాకా వరల్డ్ ఎక్స్పో 2025: తెలంగాణ పెవిలియన్ ప్రారంభం. తెలంగాణ ఈ ఎక్స్పోలో ముఖ్యమైన భాగంగా నిలబడనున్నారు

పరిశ్రమల అభివృద్ధి: తెలంగాణలో పరిశ్రమల అభివృద్ధి కోసం జపాన్లోని పరిశ్రమలకు మద్దతు అందించడం.

పర్యటన షెడ్యూల్

16 ఏప్రిల్ (బుధవారం) టోక్యో

ప్రారంభం: ముఖ్యమంత్రి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర అధికారుల బృందం బెంగుళూరులోని ఎయిర్పోర్టు నుంచి జపాన్కు బయలుదేరతారు.

జపాన్ చేరుకోవడం: నారిటా ఎయిర్పోర్టు (టోక్యో)లో చేరుకున్న తర్వాత, భారత రాయబారితో సమావేశం జరుగుతుంది

17 ఏప్రిల్ (గురువారం) టోక్యో

పలువురు సంస్థలతో సమావేశాలు: ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు, సోనీ గ్రూప్, జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ, జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్ వంటి సంస్థలతో ముఖ్యమంత్రి బృందం సమావేశం ఉంటుంది.

తోషిబా ఫ్యాక్టరీ సందర్శన: సాయంత్రం, టోక్యోలోని తోషిబా ఫ్యాక్టరీని సందర్శించి, వాటి పరిశ్రమ విధానాలను తెలుసుకోనున్నారు.

18 ఏప్రిల్ (శుక్రవారం) టోక్యో

గాంధీ విగ్రహానికి పుష్పాంజలి: టోక్యోలోని గాంధీ విగ్రహం వద్ద పుష్పాంజలి సమర్పణ

టోక్యో గవర్నర్తో సమావేశం: జపాన్ రాష్ట్ర ప్రభుత్వ పెద్దతో మర్యాదపూర్వక సమావేశం

ప్రముఖ కంపెనీల సీఈఓ లతో సమావేశాలు: టయోటా, తోషిబా, ఐసిన్, ఎన్టీటీ కంపెనీల సీఈవోలతో వేర్వేరు సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో ఇన్నోవేటివ్ సాంకేతిక పరిజ్ఞానంపై చర్చలు జరుగుతాయి.

ఇండియన్ ఎంబసీ ఆర్గనైజ్డ్ ఇండస్ట్రీ సమావేశం: ఈ సమావేశంలో ఇండస్ట్రీ పట్ల జపాన్ నుంచి మద్దతు పొందేందుకు చర్చలు కొనసాగిస్తారు

సుమిదా రివర్ ఫ్రంట్ సందర్శన: టోక్యోలోని సుమిదా రివర్ ఫ్రంట్ను సందర్శించి, ప్రాజెక్టులు, వాటి శాస్త్రవేత్తలతో చర్చలు జరగతాయి.

19 ఏప్రిల్ (శనివారం) ఓసాకా

మౌంట్ ఫుజి ప్రాంత సందర్శన: ఓసాకా నుంచి మౌంట్ ఫుజి సందర్శనకు వెళ్లి, దీంతో పాటు ఆ ప్రాంతం సాంస్కృతిక వైవిధ్యాన్ని అధ్యయనం చేస్తారు

అరకురయామా పార్క్ సందర్శన: ఈ పర్యటనలో భాగంగా, అరకురయామా పార్క్ సందర్శించి, పరిసరాలపై అవగాహన పెంచుకుంటారు

20 ఏప్రిల్ (ఆదివారం) కిటాక్యూషు సిటీ ఓసాకా

మేయర్తో సమావేశం: ఈ రోజు కిటాక్యూషు సిటీలోని మేయర్తో సమావేశం నిర్వహించి, జపాన్ నగరాల నుంచి పరిశ్రమల అభివృద్ధికి సంబంధించిన చర్చలు కొనసాగిస్తారు.ఎకో టౌన్ ప్రాజెక్టు సందర్శన: ఎకో టౌన్ ప్రాజెక్ట్ పై చర్చలు జరువుతూ, పరిసరాల్లో వాతావరణ పరిరక్షణకు సంబంధించిన వాటిపై అవగాహన పెంచుతారు

21 ఏప్రిల్ (సోమవారం) ఓసాకా

టెక్నో వరల్డ్ ఎక్స్పో 2025లో తెలంగాణ పెవిలియన్ ప్రారంభం: ఈ రోజు ముఖ్యమైన సంఘటనగా, ఓసాకా లోని వరల్డ్ ఎక్స్పో 2025లో తెలంగాణ పెవిలియన్ ప్రారంభం బిజినెస్ రౌండ్టేబుల్: ఈ సమావేశంలో జపాన్ లోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, చీఫ్ ఎగ్జిక్యూటివ్స్ తో ఒక రౌండ్టేబుల్ సమావేశం జరిపి, తెలంగాణలో పెట్టుబడులపై చర్చలు జరువుతారు.

ఓసాకా రివర్ ఫ్రంట్ సందర్శన: ఓసాకా నగరంలోని ప్రఖ్యాత రివర్ ఫ్రంట్ ను సందర్శించి, ఆ ప్రాంతం అభివృద్ధిపై చర్చలు జరుగుతాయి.

22 ఏప్రిల్ (మంగళవారం) ఓసాకా హిరోషిమా

హిరోషిమా పీస్ మెమోరియల్ సందర్శన: ఈ రోజు హిరోషిమా పీస్ మెమోరియల్ను సందర్శించి, శాంతి, సమాజాన్ని ప్రోత్సహించడంపై చర్చలు జరిపే అవకాశం.

హిరోషిమా జపాన్–ఇండియా బిజినెస్ లంచ్: ఈ భేటీలో, జపాన్లోని భారతదేశంలోని వ్యాపార ప్రతినిధులతో కలిసి భవిష్యత్తులో బిజినెస్ ప్రాజెక్టులు గురించి చర్చ

మజ్దా మోటార్స్ ఫ్యాక్టరీ సందర్శన: హిరోషిమాలోని మజ్దా మోటార్స్ ఫ్యాక్టరీను సందర్శించి, ఆటోమొబైల్ పరిశ్రమ అభివృద్ధిపై చర్చలు

23 ఏప్రిల్ హైదరాబాద్ తిరుగు

ఈ జపాన్ పర్యటన పూర్తి అయిన అనంతరం, 23వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన బృందం ఓసాకా నుంచి తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు

పెట్టుబడులు, పరిశ్రమల అభివృద్ధి

ఈ పర్యటన ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి జపాన్ నుంచి భారీ పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామిక అభివృద్ధిని పెంచడం, సాంకేతిక సహకారం అందించడం లక్ష్యంగా సాగుతోంది. 2025లోని ఓసాకా వరల్డ్ ఎక్స్పో 2025లో తెలంగాణ పెవిలియన్ ప్రారంభించడం, రాష్ట్ర సంస్కృతి, సాంకేతికత, పరిశ్రమలను ప్రపంచానికి పరిచయం చేయడంలో కీలకం కానుంది.

## వారం రోజుల్లో బీసీ మేధావులతో సమావేశం

### బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని వారం రోజుల్లో బీసీ మేధావులతో సమావేశం ఏర్పాటు చేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం శంషాబాద్ నోవాటెల్ వద్ద మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల సర్వే జరిపిందనీ, ఇందుకోసం సబ్ కమిటీ ,డెడికేటెడ్ కమిటీ వేసుకొని కాబినెట్ తీర్మానం చేసుకొని స్థానిక సంస్థలు, విద్యా ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ రెండు వేరు వేరు బిల్లులు చట్టం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ బీసీ ల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. వారం రోజుల్లో బీసీ మేధావులు ,కుల సంఘాలతో సమావేశం ఏర్పాటీ చేసుకొని భవిషత్ కార్యాచరణ ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. శాసన సభలో బీజేపీ, బిఆర్ఎస్ ఏకగ్రీవం బీసీ రిజర్వేషన్లు పెంచే తీర్మానానికి మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు.ఇప్పుడు కూడా మద్దతు ఇవ్వాలి. దేశ వ్యాప్తంగా కుల సర్వే రోల్ మోడల్ అని, ఇది అమలు చేయడానికి ప్రక్రియ వేగవంతం చేస్తాం అని స్పష్టం చేశారు.శాసన సభలో మద్దతు ఇచ్చినట్టు ఇప్పుడు కూడా బీజేపీ, బిఆర్ఎస్ లు మద్దతు ఇవ్వాలి, సుప్రీం కోర్టు తీర్పు మాకు సానుకూలంగా ఉంది.. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని ఉందన్నారు. పారదర్శకంగా చేసిన సర్వే ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేవన్నారు. ఎస్సీ వర్గీకరణ దేశంలోనే చట్టం చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ..ఇది విప్లవాత్మక నిర్ణయం అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం మేరకు ఈ సమయాన్ని క్షేత్ర స్థాయిలో ముందుకు తీసుకుపోతాం అన్నారు. సన్న బియ్యం ఇస్తున్నాం. సన్న వడ్లు కి బోనస్ ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు ఇస్తున్నాం,చరిత్రలో ఇన్ని కార్యక్రమాలు కూడా ఏ ప్రభుత్వం చేయలేదు..కొత్త ప్రభాకర్ రెడ్డి రవాణా శాఖ బిజినెస్ మెన్ అనుకున్న..ప్రభాకర్ రెడ్డి జ్యోతిష్యం చదివినట్టు తెలియదు బిజినెస్ మెన్ అనుకున్న మాకు ప్రజల విశ్వాసం ఇచ్చారు. మా ప్రభుత్వం కూలిపోవాలని మీరు..మీ నాయకుడు కోరుకుంటున్నారో చెప్పండి16 నెలలుగా ప్రభుత్వం నడుస్తుంటే కాళ్లల కట్టెల అడ్డుపడుతున్నారు. మీరు పారిశ్రామిక వేత్తల దగ్గర పైసలు తెచ్చుకోవడం కొత్త కాదు, అక్కడ పైసలు తీసుకొని ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర చేస్తే ఎవరు చూస్తూ ఊరుకోరు అని స్పష్టం చేశారు.

## అద్భుత ప్రదర్శనలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: 39 ఏళ్ల ఎం.జె. పరంజ్యోతి అద్భుతమైన సంగీత ప్రదర్శనతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్లో స్థానం సంపాదించి అరుదైన ఘనత సాధించారు. గతేడాది డిసెంబర్ 1న విజయవాడలోని హల్లెల్ మ్యూజిక్ స్కూల్లో లీడ్ మేనేజర్ ఆగుస్టీన్ డాండింగి వేణుగోపాల్ నేతృత్వంలో ఏకంగా 1046 మంది కళాకారులు ఏకకాలంలో 'శంకరాభరణం' రాగాన్ని మొత్తం పూర్తి మూడు తాళాల్లో గంట పాటు ఆలపించి ఈ అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని స్వయంగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ న్యాయ నిర్ణేత రిచర్డ్ విలియమ్స్ స్టెన్నింగ్ పరిశీలించి ధృవీకరించారు. ఈ ఘనత సాధించినట్లు అధికారిక ధృవీకరణ డిసెంబర్ 9, 2024న ప్రకటించారు. దీనికి సంబంధించి మంగళవారం హైదరాబాద్లోని మణికొండలోని ది లైఫ్ చర్చ్లో బహుమతి పురస్కార కార్యక్రమం అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరంజ్యోతి ఆనందం వ్యక్తం చేస్తూ, ఈ రికార్డు తన నిజమైన విజయం అని, తన కృషి, పట్టుదల మరియు సంగీతం పట్ల అంకితభావానికి నిదర్శనమని అన్నారు. ఈ అద్భుతమైన కార్యక్రమం కోసం తాను గత రెండేళ్లుగా సన్నద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు.

# గ్రీన్ పవర్ ఉత్పత్తిలో మహిళలకు భాగస్వామ్యం

- అంబేద్కర్, రాజీవ్ ల మూలంగా మహిళలకు విశిష్ట అధికారాలు
- మహిళా సాధికారతే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం
- స్త్రీ సమ్మిట్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఈ దేశంలో మహిళలకు విశిష్ట అధికారాలు,హక్కులు, రాజకీయాల్లో వాటాకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ లే పునాదులు వేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం హైదరాబాద్ తాజ్ డెక్కన్ లో జరిగిన స్త్రీ సమ్మిట్ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మనదేశంలో బాల్య వివాహాలు, వరకట్నం నిషేధం, మహిళలకు ఓటు హక్కు, విడాకులు, మహిళలకు ఆస్తిలో వాటా వంటి చట్టాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హిందూ కోడ్ బిల్ ద్వారానే ఆచరణలోకి వచ్చాయని వివరించారు. స్థానిక సంస్థల్లో 33% మహిళలకు రిజర్వేషన్ను మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. ఈ చర్యల మూలంగా మహిళలు ఎన్నికలు, పరిపాలన రంగంలోకి ప్రవేశించారని తెలిపారు. రాష్ట్రంలోనీ ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి సంవత్సరం లక్ష్యానికి మించి 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు స్వయం సహాయక సంఘాల మహిళలకు అందజేశామని తెలిపారు. రాబోయే నాలుగు సంవత్సరాలు ప్రతి ఏటా 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు అందజేస్తామని తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన గ్రీన్ పవర్ పాలసీలో మహిళలకు భాగస్వామ్యం కల్పించినట్టు తెలిపారు. సోలార్ ఉత్పత్తి రంగాల్లోకి వారిని తీసుకు వస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యుత్ శాఖ, ప్రభుత్వంలోని ఇతర శాఖలు కలిసి స్వయం సహాయక సంఘాల మహిళలతో వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ప్రయోగం విజయవంతం అయితే పెద్ద ఎత్తున వారితో సోలార్ ఉత్పత్తి చేయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిపారు. బ్యాంకు లింకేజీ ద్వారా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయించి, ఖాళీ స్థలాలు ప్రభుత్వమే లీజుకు ఇచ్చి, మహిళా సంఘాలు ఉత్పత్తి చేసిన విద్యుత్తును ప్రభుత్వమే కొనుగోలు చేసేలా ఒప్పందం కూర్చున్నామని వివరించారు. మహిళలు ఆర్థికంగా ప్రయోజనం పొందేందుకు ఆర్టీసీ బస్సులో రాష్ట్రంలో ఎక్కడైనా ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించినట్టు వివరించారు. ఈ సౌకర్యం ద్వారా మహిళలు హాస్టల్లోనే పిల్లలను చూసేందుకు, మార్కెట్లు, దేవాలయాలను స్వేచ్ఛగా సందర్శించేందుకు అవకాశం ఏర్పడిందని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాష్ట్రంలో విజయవంతం అయిందని వివరించారు. బ్యాంకు రుణాల ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలతో బస్సులు కొనుగోలు చేయించి వాటిని ఆర్టీసీకి లీజుకు ఇచ్చి ఆర్థికంగా ప్రయోజనం పొందే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు.

వీటితోపాటు రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థలు అన్నిటిలో స్వయం సహాయక సంఘాల సభ్యులు ఇందిరాశక్తి క్యాంటీన్ ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఇచ్చాము దీని ద్వారా వారు ఆర్థికంగా బలోపేతం అయ్యే అవకాశం ఉందన్నారు. ఆధునిక యుగంలోనూ నేటికీ బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు కొనసాగుతున్నాయి ఈ అంశంపై సమాజం మొత్తం ఆలోచన చేయాలని డిప్యూటీ సీఎం కోరారు. స్త్రీ సమ్మిట్ వంటి కార్యక్రమాలు ప్రజలను సన్మార్గంలో నడపడానికి ప్రభుత్వాలు సరైన చట్టాలు తెచ్చేందుకు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు.

## దక్షిణ మధ్య రైల్వేలో

# ఘనంగా అంబేద్కర్ జయంతి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయం, సికింద్రాబాద్లోని రైల్ నిలయం ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ ర్వాల్ దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సిద్ధార్థ్ కటి గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన ప్రధాన అధిపతులు, ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది, ఎస్.సి.ఎస్.టి; ఓ.బీ.సీ సంఘాల నుండి, గుర్తింపు పొందిన కార్మిక సంఘాల నుండి సీనియర్ నాయకులు కూడా పాల్గొని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే రైల్వే జనరల్ అరుణ్ కుమార్ జైన్ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, భారతీయులను విద్య, సామాజిక సంస్కరణల ద్వారా వారిలోని పూర్తి సామర్థ్యాన్ని వెలికితీయడం, ప్రేరేపించడం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గొప్పతనమని పేర్కొన్నారు. భారతీయులందరూ కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా డాక్టర్ అంబేద్కర్ గొప్ప వారసత్వానికి లబ్ధిదారులని ఆయన పేర్కొన్నారు. డా.అంబేద్కర్ తన వ్యక్తిగత కుటుంబం సమస్యలు, తన యొక్క ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా తుది శ్వాస వరకు అణగారిన వారి అభ్యున్నతి, సమాజంలో సమానత్వం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని ఆయన అన్నారు. జనరల్ మేనేజర్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ డా.అంబేద్కర్ కేవలం విద్యావేత్త మాత్రమే కాకుండా, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, సంఘ సంస్కర్త ,మహిళలు మరియు కార్మిక హక్కుల కోసం పోరాడేవారని తెలియజేశారు . సామాజిక–ఆర్థిక స్థితిగతులు, ఇతర అంశాలతో సంబంధం లేకుండా ప్రతి పౌరుడిని స్వశక్తుడిని, శక్తివంతుడిగా నిలిపేందుకు దీర్ఘకాల దృష్టితో రాజ్యాంగాన్ని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మనకు అందించారని ఆయన పేర్కొన్నారు. ఈ రోజు మనం ఆ గొప్ప నాయకుని జన్మ దినాన్ని జరుపుకుంటున్న సంధర్భముగా మన నిబద్ధతను పునర్ సమీక్షించుకోవాలని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నిజమైన స్ఫూర్తిని అలవర్చుకోవాలని అన్నారు. తోటి భారతీయుడిని సమానత్వం మరియు గౌరవ భావంతో చూడాలనే విషయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యొక్క బోధనలను ప్రతి ఒక్కరూ సమాజంలోని పిల్లలందరికి బోధించాలని, మన కార్యాలయంలోనే కాకుండా మన ఇళ్లలో కూడా ప్రతి ఒక్కరినీ సమానత్వంతో గౌరవించాలని ఆయన అన్నారు. ఆ మహానుభావుడిని గౌరవిద్దాం, ఆయన ఆశయాలకు అనుగుణంగా జీవిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే పర్సనల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో భారతదేశంలో సామాజిక న్యాయం అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలో విజేతలకు జనరల్ మేనేజర్ అవార్డులను అందజేశారు. అంతకుముందు, దక్షిణ మధ్య రైల్వేకి చెందిన ఎస్.సి.ఎస్.టి; ఓ.బీ.సీ, గుర్తింపు రైల్వే ట్రేడ్ యూనియన్ నాయకులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పట్ల, తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# బీసీ ఉద్యమానికి మరో సంస్థ

- అట్టహాసంగా ప్రారంభమైన మాస్ సంస్థ
- ప్రెసిడెంట్ ఆఫ్ ది ఫారిన్ కరస్పాండెంట్ క్లబ్ అప్ సౌత్ ఏషియా ఎస్. వెంకట నారాయణ హాజరు
- డాక్టర్లు, ఇంజనీర్లు, విశ్రాంత ఉద్యోగులు
- కవులు కళాకారులు, మేధావులు హాజరు
- బీసీలను జాగృతం చేసేందుకు గ్రామ పట్టణ స్థాయి వరకు చైతన్యం
- గల్లీ నుంచి ఢిల్లీ స్థాయి వరకు బీసీ పోరాటం
- మన ఆలోచన సాధన సమితి అధ్యక్షులు కటకం నర్సింగరావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీలను జాగృతం చేస్తూ బీసీ ఉద్యమాన్ని గ్రామ గ్రామానికి విస్తరించి ఉద్యమాన్ని బలోపేతం చేయడం కోసమే మన ఆలోచన సాధన సమితి (మాస్) ముఖ్య దేశమని మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు కటకం నర్సింగరావు అన్నారు. మంగళవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో అట్టహాసంగా మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభ జరిగింది. ఈ సందర్భంగా కటకం నర్సింగరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరులకు ప్రసాదించిన సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం వ్యక్తి గౌరవం అంతస్తులోనూ అవకాశాల్లోనూ సమానార్థం అందించేందుకు 70 సంవత్సరాల తర్వాత నేటికీ మన ప్రభుత్వాలు పురిటి నొప్పులు గానే పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

భారత రాజ్యాంగం వెనుకబడిన తరగతులను మాత్రం నిర్వచించలేదని సామాజిక శాస్త్రవేత్తల ప్రకారం కులం పునాదిగా సంఘం లోని సామాజిక ఆర్థిక విద్య రాజకీయంగా వెనుకబడిన కులాల సమూహంగా నిర్వహించడం జరిగిందన్నారు. రాజ్యాంగంలోని 340 ఆర్టికల్ ద్వారా 19503లో జనవరిలో భారత రాష్ట్రపతి మొదట వెనుకబడిన తరగతుల కమిషన్ నియమించారు. కాక కాలేర్కల్ అధ్యక్షతన సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన రెండు 349 కులాలను గుర్తించిందని తెలిపారు. ఈ కులాల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించిందని 1961 లో జనాభా లెక్కలు సేకరించినప్పుడు కులప్రాతి పదికన జనాభా లెక్కలు తయారు చేసి వాటి ఆధారంగా విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని సూచించింది 1980 లో వెలువడిన మండల కమిషన్ నివేదిక భారత ప్రభుత్వానికి 40 సిఫార్సులు చేసిందని గుర్తు చేశారు. బీసీల చైతన్యానికి తాను మన ఆలోచన సాధన సమితిని స్థాపించినట్లు తెలిపారు. ఈ సంస్థ బీసీల ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తుందని రాజకీయాల కతీతంగా పనిచేసే మన ఆలోచన సాధన సమితిలో బీసీలు అన్ని వర్గాల వారు పాల్గొని బీసీ జాగృతానికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమానికి డిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నరసింహ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ ఆఫ్ ది ఫారిన్ కరస్పాండెంట్ క్లబ్ అప్ సౌత్ ఏషియా ఎస్ వెంకట్ నారాయణ, బీసీ కమిషన్ మాజీ సభ్యులు బిఎస్ రాములు, జూలూరి గౌరీ శంకర్, ఆర్టీసీ జేఏసీ మాజీ చైర్మన్ దొంత ఆనందం, జేఎన్టీయూ మాజీ వైస్ ఛాన్సలర్ తులసి రాందాస్ ప్రొఫెసర్ తడక యాదగిరి తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు అనుముల జగన్ ప్రముఖ రచయిత దాసోజు లలిత తెలంగాణ బార్ అసోసియేషన్ మెంబర్ భూరం శంకర్ లు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో రచయిత నాంపల్లి సుజాత, హైదరాబాద్ ఫిషరీస్ చైర్మన్ కొప్పు పద్మ గంగపుత్ర రంగారెడ్డి జిల్లా సతీష్ సగర, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యనమల సత్యనారాయణ, సీనియర్ అడ్వకేట్ వెంకన్న యాదవ్, గంగపుత్ర సంఘం నాయకులు మంగళపల్లి శంకర్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ దిగుళ్ల పార్థసారథి డీటెయిల్స్ ఆమంచి అంజయ్య రజక, రిటైర్డ్ జిహెచ్ఎంసి అధికారి చుక్కల సత్యనారాయణ గంగపుత్ర తెలంగాణ మానవ హక్కుల వేదిక ఉపాధ్యక్షులు ఉప్పల బాలరాజు, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, అశోక అకాడమీ డైరెక్టర్ పాలకూరి అశోక్ గౌడ్, జిహెచ్ఎంసి అధికారి యాదగిరిరావు, తెలంగాణ గంగపుత్ర సంఘం అధ్యక్షులు గడప శ్రీహరి, తెలంగాణ గంగపుత్ర యువజన సంఘం అధ్యక్షులు అంబటి సుధాకర్, యువ చైతన్య సమితి అధ్యక్షులు గౌరిగి నరసింహ కురుమ, జనాధికార సమితి కార్యదర్శి పాయకరావు, కృష్ణమూర్తి, ప్రముఖ రచయిత సంగిశెట్టి శ్రీనివాస్ నేత సీనియర్ అడ్వకేట్ శ్రీరామోజు శ్రీకాంతాచారి, ప్రభుత్వ జూనియర్ కళాశాల అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వెంకటేశ్వర్, సద్దుల మధుసూదన్ రావు, రాస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, మన ఆలోచన సాధన సమితి నాయకులు అర్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- ఇల్లు లేని పేదలకు 100 గజాల స్థలం పట్టాలుఇవ్వాలలి
- 26న భారీ ధర్నా
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి ప్రభుత్వం ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నివసించే ఇల్లులేని పేదలకు 100 గజాల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద భారీ ధర్నా జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు .మంగళవారం బీసీ భవన్ లో జరిగిన ఇల్లు లేని గుడిసె వాసుల సంఘం సమావేశంలో నీలం వెంకటేష్ బాకీ రవి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కృష్ణయ్య ప్రసంగించారు. హైదరాబాదులో గతంలో కాదువన్ సింగారంలో తట్టి అన్నారం, ఆర్కే నగర్ ఇళ్ల పట్టాలు ఇచ్చిన ప్రభుత్వం స్థలాలు కేటాయించకుండా పొజిషన్ ఇవ్వకుండా 4 వేల మందికి మొండి చెయ్యి చూపారు. వీరికి వెంటనే స్థలాలు చూపించి పట్టాలు ఇవ్వాలని కోరారు. అలాగే కుంట్లూరులో కూడా పేదలు గుడిసెలు వేసుకున్న వారికి ఇల్లు పట్టాలు ఇవ్వడం ఇవ్వాలి పరిధిలో రోజురోజుకు విస్తరిస్తుంది. గ్రేటర్ పరిధిలో ఇల్లులేని పేదలు 6లక్షల వరకు యున్నారు. అలాగే రాజీవ్ స్వగృహ మరియు డబల్ బెడ్ రూమ్ నిర్మించినప్పటికీ వారికి వాటిని పూర్తిస్థాయిలో కేటాయించడం లేదు. కేటాయింపులో అనేక అవకతవకలు జరిగాయి. నిజమైన పేదవారికి ఇల్లు దక్కలేదు. ఈ స్కీం పూర్తి విజయవంతం కాలేదు. ఇంకా చాలామందికి ఇల్లు లేవు. ఇళ్ల స్థలాలు లేవు. ప్రభుత్వం వెంటనే స్పందించి ముఖ్యమంత్రి చొరవ తీసుకొని గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన మాదిరిగా గ్రేటర్ హైదరాబాద్ లో ఇల్లు లేని పేదలకు స్థలాలు కేటాయించాలని కోరారు. ఈరోజు జరిగిన వాల్ పోస్టర్ కార్యక్రమంలో నీలం వెంకటేష్, బి. రవి, జిల్లాపల్లి అంజి, బి.ఎన్. రమేశ్ మాదిగా, నూరేళ్ళ కోశాల్ మాదిగా, మణికంఠ, పగిళ్ళ సతీశ్, మోదీ రాందేవ్, ములుగు నవీన్, నాగరాజు, చిరంజీవి, ఉపేందర్, సోమయ్య, వెంకన్న, అయ్యన్న, బాబు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ)
టెండరు ప్రకటన (Tender Notification-01/25-26)
Lr, No: CE/MP Zone/Gr.Hyd/DE(T)/ADE(T)/F.No. /D.No. 97 /25 Dt: 15-04-2025
CE/MP జోన్ యొక్క T&D Imp & DC పనుల కింద ఇ-ప్రొక్యూర్మెంట్ కింద బిడ్లు ఆహ్వానించబడ్డాయి: 1) Sp.No.01 /25-26 (T&D పని): 33kV HMT హిల్స్ ఫీడర్ & 2 కోసం EHT బౌరంపేట్ SS నుండి విద్యుత్ తరలింపు సౌకర్యాలు) Sp.No.02 /25-26 (DC పని): మాదాపూర్లోని లెమన్ ట్రీ నుండి శిల్పారామం మరియు ట్రిడెంట్కు ఎదురుగా ఉన్న మెడి కవర్ హాస్పిటల్కు 33kV & 11kV OH లైన్లను మార్చడం [బిడ్ ప్రారంభం తేదీ: 17.04.2025 15:00 గంటలకు, బిడ్ అప్లోడ్ చేయడానికి చివరి తేదీ తేదీ: 02.05.2025 15:00 గంటలకు & హార్డ్ కాపీలు సమర్పణ తేదీ: 03.05.2025 12.00 గంటలకు. గమనిక: దీనికి సంబంధించి ఏదైనా ఇతర సమాచారాన్ని వెబ్సైట్ https://tgsouthernpower.org/generaltendersలో పొందవచ్చు. సం/- చీఫ్ ఇంజనీర్, మాస్టర్ ప్లాన్ జోన్, TGSPDCL, మింట్ కాంపౌండ్, హైదరాబాద్
DIPR.RO.No.389-PP/CL/Advt/1/2025-26 , Dt: 15-04-2025

# ముద్ర వేస్తున్న ముద్ర!

భారతదేశంలో చిన్న, మధ్యతరగతి వ్యాపారాల అభివృద్ధి కోసం 2015లో ప్రారంభించిన ప్రధాన మంత్రి ముద్ర యోజన (పి ఎం ఎం వై ) మహిళల ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించేందుకు కీలకమైన పాత్ర పోషిస్తోంది. ఈ పథకం ద్వారా మహిళలకు రుణాలు అందించడం, వారి వ్యాపారాలను అభివృద్ధి చేయడం, మరియు సామాజిక-ఆర్థిక స్థితిని మెరుగుపరచడం సాధ్యమైంది.ఈ పథకం ప్రారంభమై పదేళ్ళు నిండాయి.

ఈ పథకం ద్వారా ₹10 లక్షల వరకు రుణాలను మహిళా వ్యాపారులకు, గ్రామీణ మరియు పట్టణ యువతలకు, మరియు స్వయం సహాయ సమూహాలకు అందించడం జరుగుతుంది. ఈ రుణాలు ఉత్పత్తి, వాణిజ్యం, సేవల రంగాలలో మరియు వ్యవసాయానికి అనుబంధ కార్యకలాపాలలో ఉపయోగించబడతాయి.

స్వయం సహాయ సమూహాలు (ఎస్ హెచ్ సి జి ) మహిళల ఆర్థిక స్వావ లంబనకు మరియు సామాజిక అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రధాన మంత్రి ముద్ర యోజన ద్వారా ఈ సమూహాలకు రుణాలు అందించడం, వారి సామర్థ్యాలను పెంచడం మరియు సామూహికంగా ఆర్థిక కార్యకలాపాలను నిర్వహించేందుకు సహాయపడింది.

ఈ పథకం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన సాధించడానికి అవకాశాలు కల్పించబడ్డాయి. వారు తమ స్వంత వ్యాపారాలను ప్రారం భించి కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చే స్థాయికి ఎదగగలిగారు. ఇదే సమయంలో మహిళలకు సామాజిక గుర్తింపు, ఆత్మవిశ్వాసం కూడా పెరిగింది. ప్రధాన మంత్రి ముద్ర యోజన కింద ఇప్పటివరకు 44.46 కోట్ల రుణాలు మంజూరయ్యాయి, అందులో 69% రుణాలు మహిళలకు మంజూరయ్యాయి. ఇది మహిళల ఆర్థిక స్వావలంబనకు మరియు సామాజిక స్థితిగతుల మెరుగుదలకు ప్రధానమైన మార్గంగా మారింది. ఈ పథకం ద్వారా మహిళలు తమ స్వంత వ్యాపారాలను ప్రారంభించి, ఆర్థిక స్వావలంబనను సాధించారు, కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచారు, మరియు సామాజిక గుర్తింపును పొందారు.

మహిళలు ప్రధానంగా వ్యవసాయం, పశుసంవర్ధన, వాణిజ్యం, సేవల రంగం వంటి విభాగాలలో వ్యాపారాలను ప్రారంభించారు. ఈ పథకం ద్వారా వారు తమ నైపుణ్యాలను ఉపయోగించి, స్వయం ఉపాధిని సృష్టించారు, మరియు ఇతరులకు ఉద్యోగ అవకాశాలను కల్పించారు. ఇది గ్రామీణ ప్రాంతాలలో మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం లో సహాయపడింది.

ప్రధాన మంత్రి ముద్ర యోజన కింద మహిళలకు మంజూరైన రుణాలు వారి ఆర్థిక స్వావలంబనను సాధించడంలో కీలక పాత్ర పోషించాయి. ఈ రుణాలు మహిళలకు స్వంత వ్యాపారాలను ప్రారంభించేందుకు, నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు, మరియు కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచేందుకు సహాయపడాయి. ఇది మహిళల ఆర్థిక స్వావలం బనను ప్రోత్సహించడంలో ప్రధానమైన మార్గంగా మారింది.

మొత్తంగా, ప్రధాన మంత్రి ముద్ర యోజన మహిళల ఆర్థిక స్వావలం బనకు, సామాజిక స్థితిగతుల మెరుగుదలకు, మరియు సామాజిక గుర్తింపును పొందడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ పథకం ద్వారా మహిళలు తమ స్వంత వ్యాపారాలను ప్రారంభించి, ఆర్థిక స్వావలంబనను సాధించారు, కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచారు, మరియు సామాజిక గుర్తింపును పొందారు. ఇది భారతదేశంలో మహిళల ఆర్థిక స్వావలంబనకు మరియు సామాజిక అభివృద్ధికి ప్రధానమైన మార్గంగా మారింది.

ఈ పథకం అమలులో ఒక పెద్ద సమస్యగా నిలుస్తున్నది అధిక నిరాకరణ రేటు. చాలా మంది లబ్ధిదారులు రుణాలను తీసుకున్న తరువాత వాటిని తిరిగి చెల్లించడంలో విఫలమవుతున్నారు. 2019లో సార్వత్రిక రంగ బ్యాంకుల కింద ముద్ర రుణాల్లో ₹17,250 కోట్ల వరకూ రుణాలు నిరాకరణకు గురయ్యాయి. ఇది దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థపై అధిక ఒత్తిడిని కలిగిస్తోంది. దీనికితోడు, సగటు ముద్ర రుణ మొత్తం ₹52,739గా ఉండడం వల్ల వ్యాపార ప్రారంభానికి మరియు అభివృద్ధికి అది సరిపోదు.

ఈ పథకానికి సంబంధించి మరో ప్రధాన సమస్య అవగాహన లోపం. గ్రామీణ ప్రాంతాలలో చాలామంది మహిళలు ఈ పథకం గురించి తగిన సమాచారం లేకపోవడం వల్ల దాని లబ్ధిని పొందలేకపోతున్నారు. ఇది ప్రధానంగా భాషా అడ్డంకులు, ఆర్థిక అవగాహన లేకపోవడం, మరియు తక్కువ విద్యా స్థాయిల కారణంగా జరుగుతోంది. చాలా మంది మహిళలు లేదా యువత ఈ రుణాలను తమ అవసరాలకు కాకుండా ఇతర వ్యక్తిగత అవసరాలకు వినియోగిస్తున్నారు. ఇది పథకం అసలు ఉద్దేశానికి విరుద్ధంగా మారుతోంది. ఇక ప్రాంతీయ అసమానతలు కూడా ఈ పథకంలో స్పష్టంగా కనిపిస్తు న్నాయి. దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాలు, ముఖ్యంగా తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో ఈ పథకం ద్వారా ఎక్కువ రుణాలు మంజూర వుతున్నాయి. కానీ ఉత్తర భారతదేశంలోని రాష్ట్రాలు మరియు ఉత్తర%-%పూర్వ ప్రాంతాల ప్రజలు ఈ పథకం ప్రయోజనాలను తక్కువగా పొందుతున్నారు. దీనివల్ల దేశవ్యాప్తంగా సమాన అభివృద్ధి సాధించడంలో ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఈ సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు కొన్ని సూచనలు ఉన్నాయి. మొదటిగా, బ్యాంకులు రుణాల తిరిగి చెల్లింపులను పర్యవేక్షించేందుకు ప్రత్యేకమైన కమిటీలు నియమించాలి. ఈ కమిటీలు లబ్ధిదారులతో నేరుగా భేటీ అయి వారి రుణ వినియోగం పై సమీక్షలు జరపాలి. అలాగే సగటు రుణ మొత్తాన్ని పెంచడం ద్వారా వ్యాపారాలు మరింత స్థిరంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది.

అవగాహన కార్యక్రమాలను పల్లెల్లో, పట్టణాల్లో విస్తృతంగా నిర్వహించాలి. స్థానిక భాషల్లో ప్రచారం చేయడం, రేడియో, టీవీ, సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారం అందించడం అవసరం. మహిళలకు మరియు యువతకు శిక్షణా కార్యక్రమాలను అందించడం ద్వారా వారు వ్యాపార నిర్వహణలో నైపుణ్యాలు సాధించవచ్చు.

రుణాల వినియోగంపై నిరంతర పర్యవేక్షణ అవసరం. దీని కోసం డిజిటల్ పథకాలు, మొబైల్ యాప్లు ఉపయోగించడం వల్ల రుణాల గమ్యం సరిగా నడుస్తున్నదా అనేది తెలుసుకోవచ్చు. అలాగే, అత్యల్ప వృద్ధి గల ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. వారి కోసం ప్రత్యేక ప్రోత్సాహక పథకాలు, శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రాంతీయ అసమానతలు తగ్గించవచ్చు. మొత్తం మీద చూస్తే,లక్షల మంది స్త్రీలకు ఈ పథకం గొప్ప మేలు చేసింది ,ఇంకా చేస్తూనే ఉందన్నది కాదనలేని సత్యం. ప్రతి విషయానికి కొన్ని లోపాలు ఉండటం సహజం,అలాగే ఈ పథకానికి కొన్ని ఉన్నప్పటికీ , వీటిని అధిగమించే సామర్థ్యం కూడా ప్రభుత్వానికి ఉంది,దీని లబ్దిని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనుకునే మహిళలందరూ వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది.

# ఆర్థిక నేరాలకు చెక్ పెట్టలేమా ?

■ అదుపులో పరారీలో ఉన్న నేరగాడు మోహుల్ చొక్సి ■ బెల్జియంలో అరెస్టు చేసిన పోలీసులు
■ గతంలోనే రెడ్ నోటీస్ జారి చేసిన ఇంటర్ పోల్ ■ ఇప్పటికే పలువురు ఆర్థిక నేరస్తులు విదేశాలకు పరారీ
■ భారతదేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీసిన నేరస్తులు






**తేజస్వి**
**హైదరాబాద్**

2018 నుండి పరారిలో ఉన్న భారత ఆర్థిక నేరగాడు మోహుల్ చొక్సిని బెల్జియంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 65 సంవత్సరాల వయసున్న చొక్సి మొదట ఆంటిగ్వా దీవికి పారిపోయాడు. అక్కడి పౌరసత్వం ఎలాగో సంపాదించాడు.భారత పౌరసత్వం మాత్రం రద్దు కాలేదు. అనారోగ్య సమస్యల రీత్యా 2023 నవంబర్ లో బెల్జియం వచ్చాడు,అప్పటి నుండి అక్కడే ఉన్నాడు. అక్కడి రెసిడెన్సి కార్డు కూడా సాధించాడు. భారత దర్యాప్తు వ్యవస్థ తన కోసం వెదుకుతుందని తెలుసుకుని,స్విట్జర్లాండ్ పారిపోయే ప్రయత్నం చేస్తుంటే బెల్జియం పోలీసులు పట్టుకున్నారు. అతనిపై ఇంటర్ పోల్ గతంలోనే రెడ్ నోటీస్ జారి చేసింది. అతడు ఎక్కడున్నా పట్టుకోవాలని ఆదేశాలు జారి చేసింది. తర్వాత వాటిని రద్దు చేసింది కూడా. ఇప్పుడు చొక్సిని అప్పగించమని భారత అధికారులు అడగటం ,దానికి సానుకూల వాతావరణం ఉండటం కనిపిస్తూ ఉంది. అసలు ఈ నేపథ్యంలో ఒక్క మోహుల్ చొక్సి నేనా ? ఇంకా విజయ్ మాల్యా ,నీరవ్ మోడి ,జతిన్ మెహతా లాంటి వారు కూడా ఇదే స్థాయి ఆర్థిక నేరాలకు పాల్పడి ,ఇదే మార్గాన్ని అనుసరించారు. ఇలా వేల కోట్ల అప్పులు ఎగ్గొట్టి విదేశాలు పారిపోయి,అక్కడ విలాసవంతమైన జీవితం గడుపుతూ, తర్వాత ఎప్పుడో దొరకడం,దాని కోసం దర్యాప్తు వ్యవస్థలు రంగంలోకి దిగడం ,ఇదంతా భారత ప్రతిష్టను అంతర్జాతీయంగా దెబ్బ తీయడమే కాకుండా,ఆర్థిక నష్టాలను కలగజేస్తుంది.మరి దీనికి ఎదో ఒక పరిష్కారం లేదా ?అంటే ఉంది. దాని కన్నా ముందు ఈ నలుగురి నేపథ్యాలు చూద్దాం.

%-%భారతదేశంలో ఆర్థిక నేరాలకు పాల్పడిన ప్రముఖ వ్యాపారవేత్తలు విజయ్ మాల్యా, నీరవ్ మోదీ, జతిన్ మెహతా మరియు మెహుల్ చోక్సీ దేశం విడిచి పారిపోయి, తమపై ఉన్న కేసులను తప్పించుకోవడానికి విదేశాల్లో ఆశ్రయం పొందారు. ఈ పరిస్థితి భారతదేశం యొక్క ఆర్థిక వ్యవస్థకు, ప్రజల విశ్వాసానికి, మరియు అంతర్జాతీయ స్థాయిలో దేశ ప్రతిష్టకు గట్టి దెబ్బతీసింది.విజయ్ మాల్యా, కింగ్ఫిషర్ ఎయిర్లైన్స్ యొక్క మాజీ యజమాని, 2016లో భారతదేశం విడిచి వెళ్లారు. ఆయనపై 9,000 కోట్ల రూపాయల రుణాలపై మోసం, మనీ లాండరింగ్ వంటి ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం ఆయన యునైటెడ్ కింగ్డమ్లో నివసిస్తున్నారు, మరియు భారతదేశానికి అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

నీరవ్ మోదీ, ప్రముఖ వజ్రాల వ్యాపారి , 2018లో భారత్ను విడిచి వెళ్లారు. ఆయనపై పంజాబ్ నేషనల్ బ్యాంక్కు 13,500 కోట్ల రూపాయల మోసం ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం ఆయన యునైటెడ్ కింగ్డమ్లో జైలులో ఉన్నారు, మరియు ఆయనను భారతదేశానికి అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

జతిన్ మెహతా భారతదేశంలో ప్రముఖ వజ్రాల వ్యాపారిగా పేరుపొందిన వ్యక్తి. ఆయనకు చెందిన 'విన్సమ్ డైమండ్స్ అండ్ జ్యువెలరీ' సంస్థ 2013లో భారీ ఆర్థిక మోసానికి పాల్పడింది. ఈ మోసంలో, బ్యాంకులకు రూ. 6,500 కోట్ల మేర రుణాలు తీసుకుని, వాటిని తిరిగి చెల్లించకుండా విదేశాలకు పారిపోయారు.జతిన్ మెహతా, ఆయన భార్య సోనియా మెహతా మరియు కుమారులు విశాల్, సూరజ్ లతో కలిసి ఈ మోసాన్ని చేపట్టారు. వారు విదేశీ బులియన్ బ్యాంకుల నుండి బంగారం కొనుగోలు చేసి, వాటిని యుఎఈలోని 13 సంస్థలకు విక్రయించారు. ఈ సంస్థలు కూడా ఫేక్గా ఉండి, బ్యాంకులకు చెల్లింపులు చేయకుండా మోసం చేశారు.

సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ ) ఈ కేసులో 21 మందిపై చార్జిషీట్ దాఖలు చేసింది. వీరిలో కెనరా బ్యాంక్ మాజీ చైర్మన్లు అవినాష్ చంద్ర మహాజన్, సుందర్ రాజన్ రామన్, మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్చనా భార్గవ వంటి వారు ఉన్నారు. ఈ కేసులో, సిబిఐ జతిన్ మెహతా, ఆయన భార్య సోనియా మెహతా, మరియు 15 మంది ప్రభుత్వ ఉద్యోగులను నిందితులుగా పేర్కొంది.

జతిన్ మెహతా ప్రస్తుతం సెయింట్ కిట్స్ మరియు నేవిస్ దేశానికి చెందిన పౌరుడిగా ఉన్నారు. భారతదేశంతో ఈ దేశానికి ఎక్స్ట్రాడిషన్ ఒప్పందం లేకపోవడంతో, ఆయనను భారత్కు అప్పగించేందుకు కష్టాలు ఎదురవుతున్నాయి.ఈ మోసంతో బ్యాంకులకు భారీ నష్టాలు వాటిల్లాయి. ప్రస్తుతం, బ్యాంకులు ఈ నష్టాలను తిరిగి పొందేందుకు ప్రయత్నిస్తున్నాయి, కానీ జతిన్ మెహతా విదేశాలలో ఉన్నందున, పట్టుకోవడం కష్టమవుతూ ఉంది.

మెహుల్ చోక్సీ, నీరవ్ మోదీ యొక్క మేనమామ, 2018లో భారతదేశం విడిచి ఆంటిగ్వా , బార్బుడా దేశానికి వెళ్లారు. ఆయనపై కూడా పంజాబ్ నేషనల్ బ్యాంక్కు 13,500 కోట్ల రూపాయల మోసం ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం ఆయన బెల్జియంలో అరెస్టయ్యారు, మరియు ఆయనను భారతదేశానికి అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ నలుగురు వ్యాపారవేత్తలపై ఉన్న కేసులు భారతదేశం యొక్క ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసాయి. ఈ కేసులు దేశంలో బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని తగ్గించాయి. అంతర్జాతీయ స్థాయిలో కూడా భారతదేశం యొక్క ప్రతిష్టకు నష్టం కలిగింది.

ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ఒక సారి పరిష్కార ఒప్పందం (వన్ టైం సెటిల్మెంట్ ) ద్వారా ఈ కేసులను పరిష్కరించడం సమర్థవంతమైన మార్గం కావచ్చు. ఈ ఒప్పందం ద్వారా, ఈ వ్యాపారవేత్తలు తమపై ఉన్న రుణాలను ఒకసారి చెల్లించి, కేసులను ముగించుకోవచ్చు. ఇది ప్రభుత్వానికి కూడా లాభదాయకం, ఎందుకంటే దీని ద్వారా ప్రభుత్వానికి తక్షణ ఆర్థిక లాభం పొందవచ్చు.

ఈ పరిష్కారం ద్వారా, ఈ వ్యాపారవేత్తలు తమపై ఉన్న కేసులను ముగించుకోవచ్చు, మరియు వారు దేశానికి తిరిగి వచ్చి, తమ వ్యాపారాలను ప్రారంభించవచ్చు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా లాభదాయకం, ఎందుకంటే ఇది ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తుంది.అంతర్జాతీయ స్థాయిలో కూడా, ఈ పరిష్కారం భారతదేశం యొక్క ప్రతిష్టను పునరుద్ధరించడంలో సహాయపడుతుంది. ఇది భారతదేశం యొక్క ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని కలిగిస్తుంది.

వీరిని పట్టుకోవడానికి పడే ప్రయాస ,కాలం అంతా దేశానికి వాటిల్లే నష్టమే.అలా కాకుండా ఇలా వన్ టైం సెటిల్మెంట్ చేసి,వారికి కౌన్సిలింగ్ ఇచ్చి,వారిని మరలా వ్యాపార రంగంలో కొనసాగేలా ప్రయత్నాలు చేయగలిగితే అప్పుడు తప్పక ఇలాంటి ఆర్థిక నేరాలు కొలిక్కి వస్తాయి.

# సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం

■ ప్రభుత్వాలు పంపే బిల్లులకు గవర్నర్ల కాలయాపన ■ గవర్నర్ గరిష్టంగా నెల రోజులకు మించి పెండింగ్ ఉంచడమేంటి ■ తను సందిగ్ధావత అవస్థలో ఉంటే రాష్ట్రపతికి పంపాలి కదా? ■ మూడు నెలల్లోగా వాటిపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాలన్న ధర్మాసనం ■ ఈ విషయంపై పూర్తి స్థాయి సంజాయిషీ ఇవ్వాలంటూ ఆదేశాలు
■ దేశ ప్రథమపౌరునికే నిబంధన విధించడం న్యాయ చరిత్రలో ఇదే తొలిసారి



**- జె.జె.సి.పి. బాబూరావు**
**94933 19690**

రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులను కొందరు గవర్నర్లు కావాలి అని ఏళ్ళ తరబడి వాటిని ఆమోదించకుండా పెండింగ్లో పెడుతూ కాల యాపన చేస్తుండడం ఇటీవలి కాలంలో హెచ్చు మీరుతూనే ఉంది. ముఖ్యంగా 'తమిళనాడు రాష్ట్ర శాసనసభ ఆమోదించి పంపించిన బిల్లులపై గవర్నర్ ఆర్.ఎన్.రవి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఏవిధమైన నిర్ణయాలు తీసుకోకుండా తొక్కిపెడుతున్నాడు' అని తమిళనాడు ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. తన విశేషాధికారాలను ఉపయోగించి ఆ పది బిల్లులు ఆమోదం పొందినట్లుగా ఈ ఏప్రిల్ 8 నాడు స్పష్టమైన తీర్పుని వెల్లడించిన సుప్రీం కోర్టు ఇటీవల 'రాష్ట్రపతికి సైతం నిర్దిష్ట గడువును విధించడం సంచలనం సృష్టించింది' అని చెప్పవచ్చు. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్ రవిపై ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ పిటిషన్ను విచారించిన జస్టిస్ జె.బి. పార్దివాలా మరియు జస్టిస్ ఆర్.మహదేవన్ లతో కూడిన ధర్మాసనం ఈ చారిత్రాత్మక తీర్పుని వెలువరించడం విశిష్ట ప్రాధాన్యతను సంతరించుకుంది.

'రాష్ట్రపతి పరిశీలన నిమిత్తం గవర్నర్ బిల్లులను నివేదించిన రోజు నుండి మూడు నెలల్లోగా వాటిపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాలి అని, ఒకవేళ మూడు నెలలకు మించి ఆలస్యం అయితే ఆ జాప్యానికి గల సహేతుక కారణాలను రాష్ట్రపతి నమోదు చేసి సంబంధిత రాష్ట్రాలకు ఆ విషయాన్ని నివేదించాలి' అని సుప్రీం కోర్టు తీర్పుని వెలువరించడం శుభపరిణామం. రాష్ట్రపతికి ఇలా మూడు నెలల గడువు విధించడం న్యాయ చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం.

'ప్రభుత్వం ఆమోదించి పంపించిన బిల్లులపై గవర్నర్ ఆర్. ఎన్.రవి ఏ నిర్ణయం తీసుకోకుండా మూడేళ్లుగా తొక్కిపెట్టడం రాజ్యాంగ విరుద్ధం. శాసనసభ తీర్మానించి పంపించిన బిల్లులను గవర్నర్ గరిష్టంగా నెల రోజులకు మించి పెండింగ్లో ఉంచరాదు. మంత్రివర్గ సిఫారసు మేరకు రాష్ట్రపతి పరిశీలనకు పంపాలని భావిస్తే నెల రోజుల్లోనే పంపాలి. ఒకవేళ మంత్రివర్గ సలహాలు, సూచనలకు విరుద్ధంగా సమ్మతిని నిలుపుదల చేయాలి అని గవర్నర్ భావిస్తే ఆ విషయాన్ని తెలుపుతూ గరి ష్టంగా మూడు నెలల లోపు బిల్లులను తిప్పి పంపాలి. గవర్నర్ మూడు నెలల కాలపరిమితిని మించిపోతే రాష్ట్ర ప్రభుత్వం మాండమస్ రిట్తో సమర్థ కోర్టును ఆశ్రయించవచ్చు. గవర్నర్ తన జాప్యానికి తగిన వివరణ ఇవ్వలేకపోతే రాష్ట్రం కోర్టుల ద్వారా బిల్లుపై త్వరిత నిర్ణయం కోరవచ్చు. పది బిల్లుల విషయంలో గవర్నర్ ఏ రకంగానూ సదుద్దేశ్యంతో వ్యవహరించలేదు. ఆ రకంగా ఆ పది బిల్లులను గవర్నర్ పెండింగ్లో పెట్టడం ఏకపక్షం. ఈ తరుణంలో 2023 నవంబర్ 18 నాటి నుండి ఆ పది బిల్లులను గవర్నర్ ఆమోదించినట్లుగా పరిగణించాలి' అని ధర్మాసనం స్పష్టమైన తీర్పుని వెలువరించడం మూలంగా న్యాయం గెలిచి నిలిచింది అని చెప్పవచ్చు.

తీర్పు కాపీని సుప్రీం కోర్టు వెబ్సైట్ లోను పొందుపరచగానే తమిళనాడు ప్రభుత్వం గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం లేకుండానే పది చట్టాలను గెజిట్లో నోటిఫై చేయడం చకచకా జరిగిపోయాయి. ఇలా గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన చట్టాల్లో చాలా చట్టాలు ప్రభుత్వ ఆధ్వర్యంలోని విశ్వవిద్యాలయాలలో వైస్ ఛాన్సలర్ల నియామకాలకు సంబంధించినవి ఉన్నాయి. గతంలో గవర్నర్ - ఛాన్సలర్కు ఉన్న అధికారాలను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేశాయి. ఈ గెజిట్ మూలంగా ఇకపై రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు ముఖ్యమంత్రి ఛాన్సలర్ గాను వ్యవహరించను న్నారు. ఇలా గవర్నర్, రాష్ట్రపతి సంతకం లేకుండా సుప్రీంకోర్టు తీర్పుతో అమలులోకి వచ్చిన మొదటి చట్టాలుగా ఈ చట్టాలు దేశంలో సరికొత్త చరిత్రని సృష్టించడం విశిష్ట ప్రాధాన్యతని సంతరించుకున్నాయి. 'డి.ఎం.కె అంటే చరిత్ర సృష్టించడం అని, ఇది దేశంలోని అన్ని రాష్ట్రాల విజయం' అని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ వ్యాఖ్యానించడాన్ని 'డి.ఎం.కె ప్రభుత్వం సాధించిన అతి పెద్ద విజయం'గా అభివర్ణించవచ్చు.

'ఏ బిల్లు విషయంలోనూ గవర్నర్లకు వీటో అధికారాలు లేవు. అదే ప్రమాణాన్ని రాష్ట్రపతికి వర్తింపజేయడానికి మాకు ఏవిధమైన కారణాలు కనిపించడం లేవు. రాజ్యాంగం అంతటా కన్పించే ఈ ప్రామాణిక సూత్రానికి రాష్ట్రపతి ఏమాత్రం మినహాయింపు కానేకాదు. అటువంటి అదుపులేని అధికారాలు ఈ రెండు రాజ్యాంగ పదవుల్లో ఏ ఒక్క దానికి ఉండరాదు' అని ధర్మాసనం తన తీర్పులో స్పష్టంగా పేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. ఈ రకంగా 'ధర్మాసనం వ్యాఖ్యలు సమతా భావనకు ప్రతీకగా నిలిచాయి' అని నిస్సందేహంగా చెప్పవచ్చు.

'ఒకవేళ ఏదైనా ఒక బిల్లు రాజ్యాంగ విరుద్ధంగా ఉంది అని రాష్ట్రపతి భావిస్తే ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా సుప్రీం కోర్టు సలహా తీసుకోవచ్చు. అలాగే గవర్నర్లు పంపే బిల్లులపై నిర్దేశిత గడువులోగా రాష్ట్రపతి ఏవిధమైన చర్య తీసుకోకపోతే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కోర్టులను ఆశ్రయించి రాష్ట్రపతికి వ్యతిరేక రిట్ ఆఫ్ మాండమస్ జారీ చేయాల్సిందిగా కోరుతూ రిట్ పిటిషన్లు దాఖలు చేయవచ్చు. బిల్లులను ఎక్కువకాలం ఆమోదించకుండా పెండింగ్ లో పెడితే న్యాయ సమీక్షలో భాగంగా కోర్టులు ఆ బిల్లుల నిలుపుదలకు గల కారణాలను పరిశీలించవచ్చు' అని ధర్మాసనం చాలా స్పష్టంగా పేర్కొనడం గమనించవచ్చు. 'రాజ్యాంగపరమైన అంశాలు ఇమిడి ఉన్న బిల్లులు, రాష్ట్రపతి ఆమోదం అవసరం ఉన్న బిల్లుల విషయంలో వాటిని శాసనసభలో ప్రవేశపెట్టడానికి ముందే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు చేయాలి. తద్వారా కేంద్ర - రాష్ట్రాల మధ్య ఘర్షణ వాతావరణం తగ్గి రాబోవు అడ్డంకులను కూడా ముందుగానే నిరోధించవచ్చు' అని ధర్మాసనం దూరదృష్టితో వ్యవహరించడం నిజంగా ప్రశంసనీయం.

గవర్నర్లు బిల్లులను రాష్ట్రపతికి పంపించే విషయంలో రాష్ట్రాలకు ఉన్న శాసన అధికారాలకు ఏమాత్రం విఘాతం కలగకుండా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం తప్పకుండా ఉంది. గవర్నర్లు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరించాలే తప్ప అధికారంలో ఉన్న ఏ పార్టీకి ఏవిధంగాను విధేయులుగా వ్యవహరించకూడదు. రాష్ట్ర శాసనసభల ఆమోదం పొందిన బిల్లులను ఎటూ తేల్చకుండా వాటి విషయంలో గవర్నర్లు నాన్చివేత ధోరణిని అవలంబించడం ఏమాత్రం సహేతుకం కాదు. నిజానికి ఆయా గవర్నర్లు కావాలని సమస్యలు సృష్టించకుండా ప్రజాస్వామికంగా వ్యవహరిస్తే ఏవిధమైన సమస్యలు ఉత్పన్న కానేకావు. పైగా ప్రభుత్వాలు కోర్టులకు రావలసిన అవసరం ఎంతమాత్రం ఉండదు అని నిస్సందేహంగా చెప్పవచ్చు. అందువలన ఇకనైనను ఆయా గవర్నర్లు తమ తమ రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామిక దృక్పథంతో రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాల్సిన తక్షణ కర్తవ్యం ఎంతైనా ఉంది. అంతిమంగా బిల్లుల ఆమోదానికి నిర్దిష్ట గడువుని విధించిన ఈ సుప్రీం కోర్టు తీర్పు 'అన్యాయ రాజకీయాలకు సమాధి కడుతూ న్యాయానికి సజీవ మలుపుగా నిలుస్తుంది' అని చెప్పవచ్చు.

# అధికారిక హింసకు చట్టబద్ధతనిచ్చే వ్యవస్థ

భారతదేశంలో పోలీసుల అఘాయిత్యాలు, కస్టడీ హత్యలు, ఎన్కౌంటర్లు వంటి ఘటనలు తరచూ వార్తలలో కనిపిస్తున్న ఈ సమయంలో,"పోలీసింగ్ అండ్ వాయిలెన్స్ ఇన్ ఇండియా" అనే పుస్తకం సకాలంలో వచ్చిన బహుళ వివరణాత్మక గ్రంథంగా నిలుస్తుంది. దీన్ని డీనా హీత్, జినీ లోకనీతా కలిసి సంపాదకత్వాన్ని వహించారు. ఈ గ్రంథం పోలీసు వ్యవస్థ ఎలా అణచివేతకు మారు పేరుగా మారిందో, ప్రజల రక్షణకోసం కాదు, శాసనానికి మార్గం కల్పించేందుకు ఎలా తయారైందో అనే విషయాలను చారిత్రకంగా, న్యాయపరంగా, రాజకీయ దృష్టి కోణంలో విశ్లేషిస్తుంది.బ్రిటిష్ పాలనలో 1861లో ఏర్పడిన ఇండియన్ పోలీస్ యాక్ట్ ఇప్పటికీ మార్చకుండా కొనసాగుతున్న వాస్తవం భారతదేశంలో పోలీసు వ్యవస్థలోని వలస పునాదుల ప్రభావాన్ని చూపుతుంది. ప్రజాస్వామ్య దేశంగా మారిన భారత్లోనూ పోలీసులు ప్రజల రక్షకులుగా కాకుండా, ప్రజలపై నిఘా పెట్టే, వారిని నియంత్రించే శక్తిగా పనిచేస్తున్నారు. ఈ చట్టం ఆధారంగా ఏర్పడిన వ్యవస్థలో, పోలీసులకు శిక్షణా విధానం, నిర్భందం, శారీరక హింస సహజంగా మారాయి.

2019లో నేషనల్ క్యాంపెయిన్ అగెయినస్ట్ టార్చర్ ఇచ్చిన నివేదిక ప్రకారం, ఆ సంవత్సరం దేశవ్యాప్తంగా 1,731 కస్టడీ మరణాలు చోటుచేసుకున్నాయి. అంటే ప్రతి రోజూ ఐదు మందికి పైగా పోలీసులు కస్టడీలో చనిపోతున్నారు. 2020లో జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలిపిన ప్రకారం, ఈ మరణాల్లో 80 శాతం పైగా శారీరక హింసకు గురైనవే. అయినప్పటికీ బాధ్యులపై గట్టిగా చర్యలు తీసుకునే సందర్భాలు అరుదే. చాలా సందర్భాల్లో పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని, చట్టాన్ని ఉల్లంఘించి నందుకు పురస్కారాలు అందుకున్నారు . అంతేకాక వారికి చట్టపరంగా, డిపార్ట్మెంట్ పరంగా శిక్షలు ఉండవు.పైగా అవార్డులు, రివార్డులు దక్కుతాయి. ఈ మధ్య అన్ని భాషల్లో విడుదల అవుతున్న సినిమాల్లో చట్టాన్ని ధిక్కారించిన పోలీస్ హీరోలకు ప్రజలు నీరాజనాలు పడుతున్నారు. ప్రజలు కూడా పోలీసులు చట్టాలు, కోర్టులు అంటూ కాలయాపన కంటే ఇనిస్టింట్ న్యాయం (సత్వర న్యాయం)కావాలని కోరుకొనేలా సినిమాలు వస్తున్నాయి. ఇప్పుడు సినిమా హీరోలు కూడా స్మగ్లర్ల వేషాలతో ప్రజలు మన్నన పొందుతున్నారు.

అయితే ఈ పుస్తకంలో కాశ్మీర్, ఛత్తీస్గఢ్, ఉత్తరప్రదేశ్ వంటి ఘర్షణాత్మక ప్రాంతాల నుంచే కాకుండా, ఢిల్లీ, ముంబయి వంటి నగరాల్లో కూడా పోలీసుల హింస ఏలా సాధారణంగా మారిందో వివరణాత్మకంగా ఉంది. పేదలు, దళితులు, ఆదివాసీలు, ముస్లింలు పోలీసుల ఆగ్రహానికి ముఖ్యమైన లక్ష్యంగా మారుతున్న వాస్తవాన్ని పరిశీలిస్తారు. ఇది వ్యక్తిగత విద్వేషం వల్ల కాదు, కానీ వ్యవస్థాపిత రీతిలో క్రిమినలైజ్ చేయబడిన సమాజ నిర్మాణమే ఇందుకు కారణమని రచయితలు విశ్లేషిస్తారు.

ఒక ప్రముఖ అంశం ఏమిటంటే, పోలీసుల హింసను చట్టాలు ఏ విధంగా సమర్థిస్తున్నాయన్నదే. ఉదాహరణకు యుఏపీఏ (అన్ లా ఫుల్ ఆక్టివిటీస్ ప్రివెన్షన్ ఆక్ట్), పబ్లిక్ సేఫ్టీ యాక్ట్, ఆర్మ్డ్ ఫోర్సెస్ స్పెషల్ పవర్స్ యాక్ట్ వంటి చట్టాలు ప్రజల రక్షణకే కాదు, దమనకాండకి మార్గం కల్పించడానికే ఎక్కువగా ఉపయోగపడుతున్నాయని రచయితలు వివరించగా, బాధితుల అనుభవాలు దీనిని నిరూపిస్తాయి. 2006 ముంబయి రైలు బాంబు కేసులో అర్థంలేని ఆరోపణలతో అరెస్ట్ చేయబడిన అబ్దుల్ వహీద్ షేక్ తన అనుభవాలను ఈ పుస్తకంలో పంచుకున్నారు. పోలీసులు చేసిన హింస, న్యాయవ్యవస్థ నిర్లక్ష్యం గురించి ఆయన చెప్పిన విషయం వినడం తట్టుకోలేనిది.

ఈ సంకలన గ్రంథం పోలీసు సంస్కరణలను కేవలం పరిపాలనా సమస్యగా చూడదు. ఇది రాజకీయ వ్యవస్థలోని లోపాలను ఎదుర్కొంటుంది. ప్రజాస్వామ్య వ్యవస్థ ఉన్నప్పటికీ, భారత రాష్ట్రం అధికారాన్ని భద్రపరచుకునే పేరుతో పోలీసు వ్యవస్థను నియంత్రణ సాధనంగా ఉపయోగిస్తోంది. 2006లో సుప్రీంకోర్టు ఇచ్చిన ప్రకాశ్ సింగ్ తీర్పు ప్రకారం, పోలీసుల పనులను విభజించడం, స్వతంత్ర పోలీస్ పర్యవేక్షణ మండళ్లు ఏర్పాటుచేయాలని ఆదేశించినప్పటికీ, చాలా రాష్ట్రాలు వాటిని అమలు చేయడంలో విఫలమయ్యాయి.

ఇంకా, పోలీసుల వృత్తి పరమైన సమస్యలను కూడా ఈ గ్రంథం చూపుతుంది. 2019లో పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ బ్యూరో వెల్లడించిన సమాచారం ప్రకారం దేశవ్యాప్తంగా 24 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 75 శాతం పోలీసులు రోజుకు 12 గంటలకు పైగా పని చేస్తున్నారు. అలాంటి స్థితిలో శిక్షణా లోపాలు, ఒత్తిడి, రాజకీయ వత్తిళ్లు, కుటుంబ సమస్యలు, సెలవులు దొరక్కపోవడంతో చికాకు, అసహనం, మానసిక ఒత్తిళ్ళు ఈ వ్యవస్థను మరింత భయానకంగా మారుస్తున్నాయి.పోలీసులలో రాక్షసత్వం పెరగటానికి పని పరిస్థితులు కూడా కారణమే.

ఇప్పుడు సమాధానం శిక్షణలతోనో సాంకేతిక పరికరాలతోనో సాధ్యపడదని రచయితలు అంటారు. ఇది ప్రజల హక్కులను గౌరవించేలా, బాధ్యత కలిగిన ప్రజాస్వామ్య పోలీసు వ్యవస్థగా మారాలంటే, వలస హింసా సంస్కృతిని పూర్తిగా తొలగించాల్సిందే. స్వతంత్ర పర్యవేక్షణ, హింసపై గట్టి శిక్షలు, సామాజిక న్యాయంపై దృష్టి ఉండే విధంగా పోలీస్ వ్యవస్థను పునర్నిర్మించాల్సిన అవసరం ఉంది."పోలీసింగ్ అండ్ వాయిలెన్స్ ఇన్ ఇండియా" పుస్తకం ఒక విద్యావంతమైన అధ్యయనంగా మాత్రమే కాకుండా, భారతదేశపు ప్రభుత్వ యంత్రాంగానికి చూపించే అద్దంలా పనిచేస్తుంది. ప్రజాస్వామ్యం అనే మాటను గౌరవించాలంటే, 'శాంతి కాపాడటానికి హింస అవసరం' అనే న్యాయీకరణను వ్యతిరేకిస్తూ, సత్యం, న్యాయం, సమానత్వం అనే విలువలను సమర్థించాల్సిన అవసరం ఉన్నదని ఇది స్పష్టం చేస్తుంది.

**డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్. 9849328496.**

# బిజినెస్

## సాహిబంధు రీబ్రాండ్‌గా మణిపాల్ ఫిన్టెక్

Manipal Fintech

గురుగ్రామ్ : భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన బంగారు రుణ సాధికారత వేదిక అయిన సాహిబంధు, మణిపాల్ ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తన రీబ్రాండింగ్‌ను ప్రకటించింది. ఈ వ్యూహాత్మక పరిణామం కంపెనీ యొక్క వేగవంతమైన వృద్ధి, అభివృద్ధి చెందుతున్న వ్యాపార దృష్టి మరియు సాంకేతికత ఆధారిత ఆర్థిక పరిష్కారాలను అందించడానికి భవిష్యత్తు-కేంద్రీకృత విధానాన్ని ప్రతిబింబిస్తుంది. రీబ్రాండింగ్‌ను ప్రకటిస్తూ, మణిపాల్ ఫిన్‌టెక్ సిఇఓ పూజా సింగ్ మాట్లాడుతూ, "మణిపాల్ ఫిన్‌టెక్‌కు పరివర్తన అనేది రీబ్రాండింగ్ కంటే ఎక్కువ, ఇది ఒక కంపెనీగా మేము ఎదుర్కొన్న పరిణామానికి మరియు మేము నిర్మించడానికి కట్టుబడి ఉన్న భవిష్యత్తుకు ప్రతిబింబం. సంవత్సరాలుగా, పారదర్శకమైన, సురక్షితమైన మరియు సజావుగా బంగారం రుణ సేవలను అందించడం ద్వారా మేము కస్టమర్లు మరియు బ్యాంకింగ్ భాగస్వా ముల విశ్వాసాన్ని సంపాదిం చాము. ఈ పరివర్తనతో, ప్రతి భారతీయుడికి ఫైనాన్స్‌ను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి, సజావుగా మరియు సురక్షితంగా చేయడానికి మేము మా ప్రయత్నాలను పెంచుతున్నాము. మణిపాల్ గ్రూప్ యొక్క నమ్మక వారసత్వం మద్దతుతో, కస్టమర్లు మరియు భాగస్వాము లకు దీర్ఘకాలిక విలువను అందించే తదుపరి దశ ఆర్థిక ఆవిష్కరణకు నాయకత్వం వహించే స్థితిలో మేము ఉన్నాము" అని అన్నారు.

## విజన్ 9, 7 టీవీలను ఆవిష్కరించిన లూమియో




బెంగళూరు : కొత్తగా ప్రారంభించ బడిన కన్స్యూమర్ టెక్ బ్రాండ్ లూమియో వెనుక ఉన్న వినూత్న శక్తి, 2024లో ఆవిర్భవించిన సర్క్యూట్ హౌస్ టెక్నాలజీస్ తాజాగా $5 బిలియన్ల విలువైన భారతీయ స్మార్ట్ టీవీ మార్కెట్‌లో స్లో టీవీ సమస్యను పరిష్కరించడానికి సాహసోపేతమైన మిషన్ను చేపట్టింది. ఈరోజు, లూమియో రెండు ప్రీమియం స్మార్ట్ టీవీ లైనప్లను ప్రవేశపెట్టింది - లూమియో విజన్ 9, క్యూడి -మినీ ఎలడ్ మాస్టర్ పీస్, మరియు లూమియో విజన్ 7 సిరీస్, క్యూఎల్ఈడి పవర్హౌస్. వేగవంతమైన పనితీరు, అత్యంత రంగురంగుల మరియు ఖచ్చితమైన డిస్ప్లే, పూర్తి లీనమయ్యే గృహ వినోద అనుభవాన్ని అందించడానికి వీలుగా ఇవి రూపొందించబడ్డాయి. గత ఎనిమిది సంవత్సరాలలో భారతదేశ స్మార్ట్ టీవీ మార్కెట్ సుమారు 60 మిలియన్ యూనిట్లను మార్కెట్లోకి పంపించింది. అయినప్పటికీ, ఒక పెద్ద సమస్య కొనసాగుతోంది: స్లో మరియు లాగీ ఇంటర్ ఫేస్. లూమియో నిర్వహించిన అధ్యయనం భారతదేశంలో స్మార్ట్ టీవీ వినియోగదారులకు చ1 సమస్యగా మందగమనాన్ని గుర్తించింది. లాగీ ఇంటర్ ఫేస్ మొదలుకొని స్పందించని రిమోట్ బటన్ క్లిక్ల వరకు, లక్షలాది గృహాలు ఆధునిక డిమాండ్లను అందుకోలేని టీవీలతో చిక్కుకుపోయాయి. దాన్ని మార్చడానికే లూమియో ఇక్కడ ఉంది. "స్లో టీవీ సమస్యను శాశ్వతంగా అంతం చేయడానికి మేము భారతదేశంలోనే అత్యంత వేగవంతమైన టీవీలను నిర్మించాం1" అని సర్క్యూట్ హౌస్ టెక్నాలజీస్ సీఈఎ రఘు రెడ్డి అన్నారు. "మా దృష్టి అంతా ఒక్కటే: సాంకేతికత ఆనందాన్ని రేకెత్తించాలి. లూమియో విజన్ 9 మరియు విజన్ 7 సిరీస్‌లతో, భారతీయ వినియోగదారులకు ఆనందకరమైన వినోద అనుభవాన్ని అందించడానికి మేం అద్భుతమైన వేగం, అత్యుత్తమ చిత్రం మరియు ధ్వనిని అందిస్తున్నాం" అని అన్నారు.

## దేశీయ సూచీలకు బంపర్ బూస్ట్

### సెన్సెక్స్ 1500+, 23,300 ఎగువకు నిఫ్టీ జంప్




వివిధ దేశలపై టారిఫ్‌లకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విరామం ప్రకటించడంతో అమెరికా మార్కెట్లు లాభాలతో ముగిశాయి. అంతర్జాయతీ మార్కెట్లలో సానుకూలాంశాలతో పాటు చాలా స్టాక్స్ ఆకర్షణీయంగా ఉండడంతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో పయనించాయి.

ఇటీవల వరుస నష్టాలతో కునారిల్లిన దేశీయ సూచీలు రికవరీ బాట పట్టాయి. భారీ లాభాలను ఆర్జించాయి. ఆకర్షణీయంగా ఉన్న హెవీ వెయిట్ షేర్లతో పాటు మిడ్, స్మాల్ క్యాప్ విభాగాల్లో కొనుగోళ్లు మార్కెట్లను పరుగులు తీయించాయి. వివిధ దేశలపై టారిఫ్‌లకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విరామం ప్రకటించడంతో అమెరికా మార్కెట్లు లాభాలతో ముగిశాయి. అంతర్జాయతీ మార్కెట్లలో సానుకూలాంశాలతో పాటు చాలా స్టాక్స్ ఆకర్షణీయంగా ఉండడంతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో పయనించాయి.

గత శుక్రవారం ముగింపు (75,157)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం 1600 పాయింట్లకుపైగా లాభంతో ప్రారంభమైన సెన్సెక్స్ ఆ తర్వాత రోజంతా అదే ధోరణిలో కొనసాగింది. సెన్సెక్స్, నిఫ్టీలోని దాదాపు అన్ని రంగాలూ లాభపడ్డాయి. దీంతో సెన్సెక్స్ చాలా రోజుల తర్వాత 77 వేల సమీపానికి వచ్చింది. చివరకు సెన్సెక్స్ 1577 పాయింట్ల లాభంతో 76, 734 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. ఏకంగా 500 పాయింట్ల లాభంతో 23, 328 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో హెచ్ఎఫ్‌సీఎల్, ఇండియన్ రెన్యుబుల్, మార్కోటెక్ డెవలపర్స్, మదర్సన్ షేర్లు లాభాలను ఆర్జించాయి. మ్యాక్స్ హెల్త్‌కేర్, పీఎన్‌బీ హౌసింగ్, హిందుస్తాన్ పెట్రో, బెర్గర్ పెయింట్స్ షేర్లు స్వల్ప నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ ఏకంగా 1472 పాయింట్లు ఎగబాకింది. బ్యాంక్ నిఫ్టీ 1377 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలర్తో పోల్చు కుంటే రూపాయి మారకం విలువ 85.77గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో హిందుస్థాన్ యూనిలీవర్, ఐటీసీ మినహా మిగిలిన అన్ని స్టాక్స్ లాభపడ్డాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, టాటా మోటార్స్, ఎల్ అండ్ టీ, యాక్సిస్ బ్యాంక్, అదానీ పోర్ట్స్ షేర్లు ప్రధానంగా లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,242 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**కారణాలు ఇవీ..**

స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను ప్రతీకార సుంకాల నుంచి మినహాయిస్తూ అమెరికా తీసుకున్న నిర్ణయం మార్కెట్లో కొనుగోళ్ల మద్దతుకు కారణమైంది.

హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నేడు 3 శాతం మేర రాణించాయి. సెన్సెక్స్ 1577 పాయింట్లు రాణించడంలో ఈ రెండు బ్యాంకులే దాదాపు 638 పాయింట్ల మేర దోహదపడ్డాయి.

ఆటో సెక్టార్‌కు కూడా టారిఫ్‌ల నుంచి మినహాయింపు లభిస్తుందన్న అంచనాలతో నిఫ్టీ ఆటో ఇండెక్స్ నేడు 3 శాతం మేర లాభపడింది. సంవర్ధనా మదర్ సన్స్, భారత్ ఫోర్జ్, టాటా మోటార్స్ షేర్లు రాణించాయి.

నిన్నటి అమెరికా మార్కెట్లతోపాటు నేడు ఆసియా మార్కెట్లు రాణించడమూ మన మార్కెట్లపై సాను కూల ప్రభావం చూపింది. జపాన్, హాంకాంగ్, షాంఘై మార్కెట్లు లాభాల్లో ముగిశాయి.

అమెరికా డాలర్ ఇండెక్స్ బలహీనపడడం మన లాంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లకు కలిసొస్తోందని నిపుణులు చెబుతున్నారు. విదేశీ పెట్టుబడులు తరలిరావడం వల్ల రూపాయి మీద కూడా ఒత్తిడి తగ్గుతుంది.

## మే 12న బెంగళూరులో నెర్‌టెక్ హ్యాకథాన్ 2.0




హైదరాబాద్, 15 ఏప్రిల్, 2025: గౌహతిలో జరిగిన నెర్‌టెక్ హ్యాకథాన్ ఘనవిజయం సాధించిన తర్వాత, నార్త్ ఈస్టర్న్ రీజినల్ కమ్యూనిటీ రిసోర్స్ మేనేజ్‌మెంట్ సొసైటీ మరియు అమంత్య టెక్నాలజీస్ నెర్‌టెక్ హ్యాకథాన్ 2.0ని మే 12, 2025న బెంగళూరులోని కోర్ట్‌యార్డ్‌లో నిర్వహించబోతున్నట్లు ప్రకటించాయి. భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి మరియు సంచలనాత్మక ఆలోచనలను గుర్తించడానికి, నార్త్ ఈస్టర్న్ రీజినల్ కమ్యూనిటీ రిసోర్స్ మేనేజ్ మెంట్ సొసైటీ మరియు అమంత్య టెక్నాలజీస్ విజేత జట్టుకు రూ 10 లక్షల గ్రాండ్ ప్రైజ్‌తో పాటు రూ 2లక్షల చొప్పున మూడు కన్సోలేషన్ బహుమతు లను ప్రకటించింది. సమర్పణ గడువు ఏప్రిల్ 28, 2025.రింత సమాచారం కోసం మరియు దరఖాస్తు కోసం, www.nec5g.orgని సందర్శించండి.

## భారతీయ తత్వశాస్త్రంతో ఆరోహ వ్యాపార నాయకత్వం



హైదరాబాద్ : భారతీయ తత్వ శాస్త్రంపై ఆధారపడిన ఫ్రేమ్‌వర్క్ లతో సంస్థల నాయకత్వం, సామర్థ్యాలను బలోపేతం చేయ డమే లక్ష్యంగా ఆరోహ, ఒక మానవ కేంద్రీకృత నాయకత్వ సంస్థ, ఇవాళ హైదరాబాద్లో అధికారికంగా ప్రారంభమైంది. మైక్రోసాఫ్ట్ మాజీ డైరెక్టర్ ఆఫ్ పీపుల్ అండ్ ఆర్గనైజేషన్ కెపాబిలిటీ, యాక్సెంచర్లోని వైఎస్సీ కన్సల్టింగ్‌లో డైరెక్టర్‌గా పని చేసిన కల్పనా సిన్హా, 22 ఏళ్ల అనుభవంతో ప్రఖ్యాత ఎగ్జిక్యూటివ్ కోచ్, మైక్రోసాఫ్ట్ గ్లోబల్ డెలివరీలో దశాబ్ద కాలం సేవలందించిన హరిత కందళ్ల, అట్రాడ్లో మాజీ ఇన్ సైట్స్ ఇండియా హెడ్, కస్టమర్ సక్సెస్ డైరెక్టర్, ది లీడర్షిప్ ప్రాజెక్ట్ సహ-వ్యవస్థాపకురాలు కేతకి కడేకర్లు ఈ సంస్థను స్థాపించారు. ఇవాళ్టివరకు వీరిద్దరూ కలిసి కోచింగ్, సామర్థ్య అభివృద్ధి, సంస్థాగతంగా 70 ఏళ్లకు పైగా అనుభవం గడించారు.

## ఫ్లిప్‌కార్ట్‌లో ఆసుస్ ఏఐ పవర్డ్ ఎక్స్‌పర్ట్ బుక్ సేల్




ఢిల్లీ : భారతదేశంలో తన ఏఐ ఆధారితఎక్స్ పర్ట్ బుక్ పిPసిరీస్ ల్యాప్టాప్లను విడుదల చేస్తున్నట్లు ఆసుస్ ప్రకటించింది, ఇవి అధిక పనితీరు, అధిక మన్నిక, గొప్ప బ్యాటరీ బ్యాకప్, సజావుగా విస్తరించదగిన సామర్థ్యం, ఎంటర్ప్రైజ్-గ్రేడ్ భద్రత మరియు ఎంటర్ప్రైజ్-గ్రేడ్ సర్వీస్ మద్దతుతో నడిచే, ఆందోళన లేని వ్యాపార అనుభవం అవసరమయ్యే వ్యాపారాలు మరియు నిపుణుల కోసం రూపొందించబడ్డాయి. ఈ అద్భుతమైన ఆసుస్ ఏఐ పవర్డ్ ఎక్స్ పర్ట్ బుక్ పి సిరీస్ భారతదేశపు స్వదేశీ ఇ-కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్కార్ట్ మరియు దాని శీఘ్ర వాణిజ్య విభాగం ఫ్లిప్కార్ట్ మినిట్స్లో అందుబాటులో ఉంటుంది. ఈ భాగస్వామ్యం గురించి ఆపుపస్, కమర్షియల్ పిసి బిజినెస్ అధిపతి, వైస్ ప్రెసిడెంట్, మిస్టర్ రెక్స్‌లీ మాట్లాడుతూ, "ASUS లో, డిజైన్ థింకింగ్ ఉపయోగించి, మేము మా వినియోగదారుల యొక్క తీరని అవసరాలను కనుగొంటాము మరియు వారి జీవితాల్లో నిజమైన మార్పు ను కలిగించే ఉత్పత్తులు, సేవలు మరియు పరిష్కారాలను సృష్టిస్తాము. చిన్న వ్యాపారాలు మరియు నిపుణుల కోసం వారి ఉత్పాదకతను పెంచగల సరైన ఉత్పత్తి, సేవ మరియు ఎంటర్ప్రైజ్ సొల్యూషన్ లేకపోవడం మరియు వారిలో ఎక్కువ మంది ఇప్పటికీ వ్యాపారం లేదా వృత్తిపరమైన ఉపయోగం కోసం రూపొందించబడని ల్యాప్టాప్లను కొనుగోలు చేస్తున్నారని మేము కనుగొన్నాము. చింత లేని వ్యాపారం కోసం నిర్మించబడిన ఎక్స్పర్ట్బుక్ పి సిరీస్ను పరిచయం చేయడానికి మేము గర్విస్తున్నాము. ఇది రాజీలేని పనితీరు, సాటిలేని మన్నిక, ఎంటర్ప్రైజ్ గ్రేడ్ భద్రత, సజావుగా విస్తరించగల సామర్థ్యం, ఎలివేటెడ్ వీక్షణ అనుభవం మరియు సాటిలేని అమ్మకాల తర్వాత సేవను చిన్న వ్యాపారాలు మరియు పని చేసే నిపుణులకు కూడా అందిస్తుంది, అన్నారు.

## 'పైసోం కా కదర్' పేరిట భీమ్ కొత్త క్యాంపెయిన్




ముంబై: నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) అనుబంధ సంస్థ ఎన్‌పీసీఐ భీమ్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎన్‌బీఎస్‌ఎల్)కి చెందిన భారతీయ పేమెంట్ యాప్ భీమ్, 'భారత్ కా అప్నా పేమెంట్స్ యాప్'గా తన స్థానాన్ని పటిష్టం చేసుకునేలా కొత్త బ్రాండ్ ప్రచార కార్యక్రమాన్ని ఆవిష్కరించింది. చెల్లింపు విధానాల్లో మార్పులు వచ్చే కొద్దీ నగదు విషయాల్లో విశ్వసనీయతకు భారతీయులిచ్చే ప్రాధాన్యతకు నిదర్శనంగా 'పైసోం కా కదర్' పేరిట ఈ ప్రచార కార్యక్రమం ఉంటుంది. దేశవ్యాప్తంగా ప్రజల రోజువారీ చెల్లింపు అవసరాలను తీర్చే విధంగా రూపొందించిన ఆధునిక పేమెంట్స్ యాప్గా భీమ్ స్థానాన్ని ఇది మరింత పటిష్టం చేసే విధంగా ఉంటుంది.

టిల్ట్ బ్రాండ్ సొల్యూషన్స్ రూపకల్పన చేసిన ఈ క్యాంపెయిన్‌లో అయిదు బ్రాండ్ ఫిలింలు ఉంటాయి. ఇవి యాప్ వినియోగ సౌలభ్యాన్ని తెలియజేసేలా భీమ్ యొక్క విశ్వసనీయత, భద్రత, కస్టమర్-ఫస్ట్ విధానాలు, సిసలైన సమ్మిళితత్వానికి సంబంధించిన కీలక విలువలను హైలైట్ చేసేవిగా ఉంటాయి. అందరికీ చేరువయ్యేలా 9 భారతీయ భాషల్లో ఈ ఫిలింలు విడుదలవుతాయి.

"కొత్త టెక్నాలజీకి భారత ప్రజలు అలవాటుపడటంలో నమ్మకం కీలకపాత్రపోషిస్తుంది. ముఖ్యంగా డబ్బు విషయంలో ఇదిఇంకాఎక్కువగా ఉంటుంది. గ్రామీణ భారత స్థాయిలోకి వెళ్లే కొద్దీ డిజిటల్ చెల్లింపులనేవి కేవలం సౌలభ్యంగానే కాకుండా నమ్మకంతో కూడా ముడిపడి ఉంటాయి. భీమ్ 3.0తో మేము సరళమైన, సురక్షితమైన, చిరపరిచితమైన అనుభవాన్ని మరింత మెరుగుపర్చదల్చుకున్నాం. నగదు లావాదేవీల స్వరూపం మారినప్పటికీ, విలువలు మాత్రం మారలేదని 'పైసోం కీ కదర్' క్యాంపెయిన్ ప్రజలకు గుర్తు చేస్తుంది. 'భారత్ కా అప్నా పేమెంట్స్'గా భీమ్ స్థానాన్ని పటిష్టం చేస్తుంది" అని ఎన్ బీఎస్ ఎల్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రాహుల్ హాండా తెలిపారు.

## 300కి పైగా గిరిజన గ్రామాలలో సిగ్నిఫై వెలుగులు



ప్రతి గ్రామంలో వెలుగు (హర్ గావ్ రోషన్) కార్పొరేట్ సామాజిక బాధ్యత ప్రాజెక్ట్ కాంతి శక్తిని ఉపయోగించి మానవ-వన్యప్రాణుల సంఘర్షణ ప్రభావిత అటవీ ప్రాంతాలలో భద్రతను పెంచడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఆరోగ్యం, విద్య, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై దృష్టి సారించి, భారతదేశంలోని ఆకాంక్షాత్మక జిల్లాల్లో ఒకటిగా బహ్రైచ్ గుర్తింపు దక్కించుకుంది. శక్తి-సమర్థవంతమైన లైట్లను ఏర్పాటు చేయడంతో మానవ-వన్యప్రాణుల సంఘర్షణను తగ్గించింది.

స్థానిక గ్రామస్తులు చీకటి పడిన తర్వాత స్వేచ్ఛగా, సురక్షితంగా తిరిగేందుకు వీలు కల్పించింది. జీవనోపాధి కార్యకలాపాలకు అవకాశాలను, ముఖ్యంగా సాయంత్రం వేళల్లో చదువుకునే పిల్లలకు విద్యకు మెరుగైన అందుబాటును కూడా విస్తరించింది. స్థిరమైన లైటింగ్ పరిష్కారాలతో సముదాయాలను శక్తివంతం చేయడం ద్వారా, ఈ ప్రయత్నం ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమం చేసింది.

ఇక్కడ గ్రామీణ ఉత్తరప్రదేశ్ నడిబొడ్డున భద్రత, అవకాశం మరియు పురోగతి ఉజ్వలంగా ప్రకాశిస్తోంది. సిగ్నిఫై మార్కెటింగ్, స్ట్రాటజీ విభాగాధిపతి నిఖిల్ గుప్తా ఈ ప్రాజెక్ట్ గురించి తన ఆలోచనలను పంచుకుంటూ, "సిగ్నిఫైలో, జీవితాలను ఉద్ధరించేందుకు కాంతి పరివర్తన శక్తిని మేము విశ్వసిస్తాము. ఈ ప్రయత్నం ద్వారా, మేము కొన్ని మారుమూల గ్రామాలలో సురక్షితమైన, మరింత రక్షణాత్మక వాతావరణాల్ని సృష్టిస్తున్నాము. సామాజిక ప్రభావం కోసం లైటింగ్ టెక్నాలజీని ఉపయోగించుకోవడంలో మా అంకితభావాన్ని ఈ ప్రయత్నం ప్రతిబింబిస్తుంది. ఈ స్థితిస్థాపక సమాజాల పునరుద్ధరణకు మద్దతు ఇవ్వడంలో అటవీ శాఖ, FINISH సొసైటీతో సహకరించడం మాకు గౌరవంగా ఉంది" అని వివరించారు.

## సామ్‌సంగ్ ఏఐ- ఆధారిత కస్టమర్ సేవలు



గురుగ్రామ్ : భారతదేశపు అతిపెద్ద వినియోగ దారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ తన హోమ్ అప్లియెన్సెస్ రిమోట్ మేనేజ్‌మెంట్ (హెచ్ఆర్ఎం) సాధనాన్ని ప్రారంభించింది, ఇది సేవా నిరీక్షణ సమయాలను గణనీయంగా తగ్గించి, కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరిచే తదుపరి తరం రిమోట్ డయాగ్నసిస్, ట్రబుల్ షూటింగ్ పరిష్కారం.ఏఐ - ఆధారిత రిమోట్ డయాగ్నస్టిక్స్, ట్రబుల్ షూటింగ్ శక్తిని ఉపయోగించుకోవడం ద్వారా, సామ్‌సంగ్ సాంకేతిక నిపుణులు ఇప్పుడు సమస్యలను వేగంగా పరిష్కరించగలరు, ఇంటి సందర్శనల అవసరాన్ని తగ్గించ గలరు. ఈ వినూత్న సాంకేతికత వేగవంతమైన పరిష్కారాలు, తగ్గిన డౌన్ టైమ్ తో కస్టమర్ అనుభవాన్ని మెరు గుపరచడమే కాకుండా పరిశ్రమకు కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుంది. కస్టమర్ కేర్ భవిష్యత్తును పునర్నిర్వచిస్తుం ది. వినియోగదారులు, వారి స్మార్ట్ గృహోపకరణాల మధ్య సంబంధాన్ని తిరిగి కొత్తగా రూపొందిస్తుంది.

"గృహ ఉపకరణాల సమస్యల నిర్ధారణలో సామ్‌సంగ్ సర్వీస్ ముందంజలో ఉంది. కచ్చితత్వంతో సమస్యలను గుర్తించడానికి అధునాతన సాధనాలను ఉపయోగించుకుంటుంది. తన స్మార్ట్ డయాగ్నస్టిక్స్ సేవ ద్వారా, వినియోగదారులు రిమోట్‌గా సమస్యలను పరిష్కరించుకోవడం ద్వారా చురుకైన పరిష్కారాలను పొందవచ్చు. ఇది సాంకేతిక నిపుణులు వినియోగదారుల ఇంటిని సందర్శించాల్సిన అవసరాన్ని తగ్గిస్తుంది. అంతేగాకుండా వేచి ఉండే సమయాన్నికూడా ఈ పురోగతి గణనీయంగా తగ్గిస్తుంది. వేగవంతమైన పరిష్కారాలను నిర్ధారిస్తుంది. ఉత్పత్తి నిర్వహణపై సకాలంలో నవీకరణలను అందిస్తుంది. అంతిమంగా కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరుస్తుంది, "అని సామ్‌సంగ్ ఇండియా కస్టమర్ సాటిస్ ఫ్యాక్షన్ వీపీ సునీల్ కుటిన్హా అన్నారు.

## అమర రాజా బ్యాటరీతో అతుల్ గ్రీన్‌టెక్ భాగస్వామ్య ఒప్పందం




హైదరాబాద్ : అతుల్ గ్రీన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్, అతుల్ ఆటో లిమిటెడ్ మరియు అమర రాజా గ్రూప్ యొక్క అనుబంధ సంస్థ, వివిధ పరిశ్రమ లలో ఉనికిని కలిగి ఉన్న యుఎస్ $ 2 బిలియన్ల గ్లోబల్ సమ్మేళనం, ఐఈఫ్‌పి ఎలక్ట్రిక్ వాహనాలు) అభివృద్ధి మరియు సరఫరాలో సహకారం కోసం వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందాన్ని ప్రకటించింది. భారతదేశం యొక్క "ఆత్మ నిర్భర్ భారత్" దృష్టికి అనుగుణంగా అతుల్ గ్రీన్ టెక్ యొక్క రాబోయే సమర్పణల కోసం అధునాతన కెమిస్ట్రీ సెల్ లతో సహ కణాల అభివృద్ధికి ఈ సహకారం విస్తరిస్తుంది. భారతదేశంలోని ప్రముఖ బ్యాటరీ తయారీదారులలో ఒకటైన అతుల్ గ్రీన్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్, అహ్మదాబాద్లోని అమర రాజా పవర్ సిస్టమ్స్ లిమిటెడ్, అమర రాజా ఎనర్జీ & మొబిలిటీ పూర్తి అనుబంధ సంస్థ అయిన అమర రాజా అడ్వాన్స్డ్ సెల్ టెక్నాలజీస్ మధ్య త్రైపాక్షిక అవగాహన ఒప్పందం కుదిరింది. అతుల్ ఆటో లిమిటెడ్ డైరెక్టర్, విజయ్ కేడియా మ్లాడుతూ "అమర రాజా మరియు అతుల్ గ్రీన్టెక్ దీర్ఘకాల పరస్పర ప్రయోజనకరమైన భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నారు మరియు మేము ఈ రోజు సంతకం చేసిన ఎంఓయూతో దాన్ని మరింత బలోపేతం చేయడం నాకు సంతోషంగా ఉంది. అతుల్ గ్రీన్ టెక్ మా వినియోగదారులకు ప్రయోజనాలను మరియు శక్తినిచ్చే ఆవిష్కరణలలో ఎల్లప్పుడూ ముందంజలో ఉంది. అమర రాజాతో కలిసి భారతదేశాన్ని విజయవంతంగా ఎలక్ట్రిక్ ప్రయాణంలో ముందుకు తీసుకువెళతామన్నారు.

## బకాయిలు చెల్లించండి

### తెలంగాణ సర్కారుకు లిక్కర్ కంపెనీ వినతి



హైదరాబాద్, ఏప్రిల్ 14:లిక్కర్ కంపెనీలకు తీవ్ర ద్రవ్య కొరత, వర్కింగ్ క్యాపిటల్ సవాళ్లను ఎదుర్కొంటున్న రూ.3,100 కోట్ల బకాయిలను చెల్లించాలని భారత మద్యం పరిశ్రమ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరింది. విపరీతమైన ఉత్పత్తి వ్యయాన్ని తట్టుకునేందుకు సరఫరా కంపెనీలకు ధరల పెంపునకు అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.గత ఏడాది కాలంగా రాష్ట్రానికి సరిపడా సరఫరాను కొనసాగించడంలో పరిశ్రమ సామర్థ్యాన్ని దెబ్బతీస్తున్న బకాయిలను చెల్లించాలని కోరుతూ పరిశ్రమల సంఘాలు, కంపెనీలు తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జె.కృష్ణారావు, సీనియర్ ప్రభుత్వ, ఎక్సైజ్ అధికారులకు లేఖలు రాశాయి. ఆర్సీఏ (రేట్ కాంట్రాక్ట్ అగ్రిమెంట్)లో పేర్కొన్న 45 రోజుల క్రెడిట్ పీరియడ్కు మించి 2023 చివరి నుంచి తెలంగాణ ప్రభుత్వం, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ నుంచి చెల్లింపులు నిరంతరం ఆలస్యమవుతున్నాయి. ఈ దీర్ఘకాలిక జాప్యం మద్యపాన పరిశ్రమపై గణనీయమైన ఆర్థిక భారాన్ని ఉంచింది, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను మరియు తద్వారా వడ్డీ ఖర్చులను గణనీయంగా పెంచింది. భారత మద్యం పరిశ్రమపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతున్న చెల్లింపుల్లో జాప్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఆల్కహాలిక్ బేవరేజ్ కంపెనీస్ (సీఐఏబీసీ) డైరెక్టర్ జనరల్ అనంత్ ఎస్ అయ్యర్ పలుమార్లు విజ్ఞప్తులు, హామీలు ఇచ్చినప్పటికీ సమస్య అపరిష్కృతంగానే ఉందన్నారు. ప్రస్తుతం 45 రోజులకు పైగా బకాయి పడిన మొత్తం రూ.3100 కోట్లు కాగా, ఈ బకాయి మొత్తంపై వడ్డీ భారం రూ.325 కోట్లకు చేరువలో ఉంది. అయినప్పటికీ మా సభ్యులు రాష్ట్రానికి నిరంతరాయంగా స్టాక్ సరఫరా అయ్యేలా చూసుకున్నారు. సిఐఎబిసి భారతీయ ఆల్కహాలిక్ పానీయ తయారీదారుల అత్యున్నత సంస్థ. ఆలస్య చెల్లింపులతో పాటు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి లైసెన్స్ ఫీజు, లేబుల్ రిజిస్ట్రేషన్ ఫీజులను ముందుగానే చెల్లించాల్సి ఉండటంతో తమ సభ్య కంపెనీల ఆర్థిక ఒత్తిడి పెరిగిందన్నారు. చెల్లింపుల్లో అనిశ్చితి రాష్ట్రంలో బలమైన వ్యాపారాన్ని దెబ్బతీస్తోంది. ఇటువంటి పరిస్థితి కొత్త పెట్టుబడులను నిరుత్సాహపరచడమే కాకుండా రాష్ట్రంలో ఉన్న పెట్టుబడులను వాణిజ్యపరంగా అస్థిరంగా మారుస్తోంది" అని అయ్యర్ పేర్కొన్నారు.

## కాగ్నిజెంట్‌తో సిటిజన్స్ ఫైనాన్షియల్ గ్రూప్




హైదరాబాద్ : యుఎస్ కేంద్రంగా కలిగిన ప్రముఖ ఆర్థిక సంస్థ అయిన సిటిజన్స్ ఫైనాన్షియల్ గ్రూప్ ఇంక్ తమ ఆవిష్కరణలను వేగవంతం చేయడానికి మరియు బ్యాంక్ యొక్క ఎంటర్ ప్రైజ్ టెక్నాలజీ వ్యూహాన్ని అమలు చేయడానికి అనువుగా భారతదేశంలోని హైదరాబాద్లో తమ గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ ప్రారంభించడానికి ప్రముఖ గ్లోబల్ టెక్నాలజీ మరియు ప్రొఫెషనల్ సర్వీసెస్ కంపెనీ కాగ్నిజెంట్‌తో సంయుక్త కార్యక్రమంను ప్రకటించింది.

తెలంగాణ ప్రభుత్వ సమాచార సాంకేతిక పరిజ్ఞానం, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్లు, పరిశ్రమలు, వాణిజ్యం మరియు శాసనసభ వ్యవహారాల గౌరవనీయ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, "అత్యంత వేగంగా ప్రపంచ వ్యాపార కేంద్రంగా హైదరాబాద్ మారుతోంది. 2024లో, మేము వారానికి దాదాపు ఒక జిసిసిని పొందాము, దీనితో మా మొత్తం జిసిసిల సంఖ్య 355కు చేరుకుంది. ఈ పెరుగుదల వాణిజ్య మరియు రిటైల్ ప్రాంగణాలకు పెరుగుతున్న డిమాండ్‌తో పాటుగా విమాన ట్రాఫిక్లో పెరుగుదలలో కూడా ప్రతిబింబిస్తుంది.

2030 నాటికి, మేము 200 మిలియన్ చదరపు అడుగుల గ్రేడ్ ఏ కార్యాలయ స్థలాన్ని జోడించాలని ప్రణాళిక చేస్తున్నాము. కాగ్నిజెంట్‌తో సిటిజన్స్ బ్యాంక్ యొక్క జిసిసిని ప్రారంభించడం మా స్థానాన్ని మరింత బలపరుస్తుంది, ఇది మా పర్యావరణ వ్యవస్థపై పెరుగుతున్న విశ్వాసాన్ని ప్రదర్శిస్తుంది. ఐపి, ఆవిష్కరణ, ఆర్ &డి మరియు ఉత్పత్తి అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తూ హైదరాబాద్ను జిసిసి హబ్ నుండి గ్లోబల్ వాల్యూ సెంటర్గా మార్చడం మా లక్ష్యం. ఈ దార్శనికత మా పెద్ద లక్ష్యం : రాబోయే 10 సంవత్సరాలలో భారతదేశ జిడిపి కి $1 ట్రిలియన్ తోడ్పాటును అందించే మొదటి రాష్ట్రం కావడం, ఇది వృద్ధిని మరియు ఉద్యోగ సృష్టిని పెంచడంకు తోడ్పడుతుంది" అని అన్నారు.

## సరికొత్త ఎఫ్ 29 సిరీస్‌ను విడుదల చేసిన ఒప్పో




ప్రజాదరణ పొందిన తన ప్రసిద్ధ ఎఫ్ సిరీస్ పరిణామ క్రమంతో అధిక-నాణ్యత, దీర్ఘకాలిక మన్నికను అందించేస్మార్ట్ఫోన్లను అందించడంలో ఒప్పో తన నిబద్ధతను బలోపేతం చేసుకుంటూనే ఉంది. దాని మన్నిక, ఫీచర్-రిచ్ పనితీరుకు గుర్తింపు దక్కించుకున్న ఎఫ్ సిరీస్ భారతదేశంలో గణనీయంగా అభివృద్ధి చెందడంతో పాటు దేశవ్యాప్తంగా వినియోగదారుల నుంచి దృఢమైన దరణను సంపాదించుకుంది కొనసాగుతున్న ఆవిష్కరణలలో భాగంగా ఒప్పో మన్నికతో F సిరీస్ డిజైన్ ఫిలాసఫీకి ఒక మూలస్తంభంగా మారింది. బ్రాండ్ నిరంతరం రోజువారీ జీవితంలోని కఠినతలను తట్టుకునే స్మార్ట్‌ఫోన్‌లను తయారు చేయడంపై దృష్టి సారించింది- నిర్మాణ సమగ్రతను మెరుగుపరచేందుకు ప్రీమియం పదార్థాలను ఉపయోగించడం, దుమ్ము మరియు నీటి నిరోధకత కోసం అత్యధిక ఐపిరేటింగ్లను చేర్చడం ఇందులో ఉన్నాయి. ఈ డ్యూరబిలిటీ-ఫస్ట్ విధానం మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ మరియు మహారాష్ట్ర వంటి కీలక ప్రాంతీయ మార్కెట్లలో డిమాండ్ను పెంచింది. కౌంటర్ పాయింట్ రీసెర్చ్ ప్రకారం, ఒప్పో ఇప్పుడు నీరు మరియు ధూళి నిరోధకతకు అత్యంత ప్రాధాన్యత కలిగిన బ్రాండ్ - బ్రాండ్ మన్నిక ప్రమాణాలకు ఆమోదం లభించింది.

## గేమింగ్ కలలకు కెఎల్‌హెచ్ జిబిఎస్ విద్యార్థుల జీవం




కెఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ (కెఎల్‌హెచ్ జిబిఎస్) తమ కొండాపూర్ క్యాంపస్‌లో యానిమేషన్ & గేమింగ్ విభాగం ఆధ్వర్యంలో శక్తివంతమైన మరియు లీనమయ్యే టెక్నో ఆర్ట్ ఫెస్ట్ అయిన సృజన 2025ను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం కేవలం ఒక ప్రదర్శన మాత్రమే కాదు, విద్యార్థులకు వాస్తవ ప్రపంచ అనుభవాలను పొందటానికి మరియు పరిశ్రమ ప్రమాణాలతో విద్యా కార్యకలాపాలను సమలేఖనం చేయడానికి రూపొందించబడిన శక్తివంతమైన వేదిక. ఆవిష్కరణ సంస్కృతి, అనుభవపూర్వక అభ్యాసం మరియు ఇంటర్ డిసిప్లినరీ సృజనాత్మకతను పెంపొందించడం దీని లక్ష్యం. సాంప్రదాయ భారతీయ కథనాలను ఆధునిక గేమ్ ప్లే మెకానిక్‌లతో కలిపిన పురాణాల ఆధారిత యాక్షన్-అడ్వెంచర్ గేమ్, భవిష్యత్ సైన్స్ ఫిక్షన్ సిమ్యులేషన్ గేమ్ వంటి అనేక ప్రాజెక్టులు ప్రత్యేకంగా నిలిచాయి. అధిక-నాణ్యత కలిగిన గ్రాఫిక్స్, సహజమైన వినియోగదారు ఇంటర్ఫేస్ మరియు ఆకర్షణీయమైన కథనం కోసం భవిష్యత్ సైన్స్ ఫిక్షన్ సిమ్యులేషన్ గేమ్ ప్రశంసించబడినది. ఈ ప్రాజెక్టులు సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యం మరియు వినియోగదారు-కేంద్రీకృత డిజైన్ యొక్క సౌకర్యవంతమైన మిశ్రమాన్ని ప్రదర్శించాయి, ఇది కెఎల్ హెచ్ జిబిఎస్ విద్యార్థుల పరిశ్రమ సంసిద్ధతను హైలైట్ చేసింది. గ్రీన్ గోల్డ్ యానిమేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లో హెచ్ఆర్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ వై , గ్రీన్ గోల్డ్ యానిమేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లో క్రియేటివ్ డైరెక్టర్ శ్రీ కృష్ణ మోహన్ మరియు ఇండస్ట్రియల్ ఫోటోగ్రఫీ-ప్రీమియర్ స్టూడియోలలో 55 సంవత్సరాల అనుభవం ఉన్న ప్రఖ్యాత ఫోటోగ్రాఫర్ శ్రీ లెన్నీ ఇమాన్యుయేల్ వంటి ప్రముఖ పరిశ్రమ నిపుణుల అనుభవాలతో ఈ కార్యక్రమం సుసంపన్నమైంది. ప్రస్తుత పరిశ్రమ పోకడలపై వారి పరిజ్ఞానం విద్యాసంస్థలు మరియు వృత్తిపరమైన ప్రపంచం మధ్య అంతరాన్ని తగ్గించడంలో సహాయపడ్డాయి.

# ఈ ఏడాది సాధారణం కంటే అధిక వర్షపాతం: ఐఎండీ

దిల్లీ: దేశానికి ఈ ఏడాది రుతుపవన కాలం ఆశాజనకంగా కనిపిస్తోంది. భారత్‌లో సాధారణం కన్నా అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది. దేశ స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయం రంగం వాటా 18 శాతం ఉన్నందున.. ఇది రైతులకు శుభవార్త అని నిపుణులు అంటున్నారు.

"జూన్ నుంచి సెప్టెంబరు వరకు దేశంలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. దీర్ఘకాలిక సగటు 87 సెంటీ మీటర్లుగా ఉండగా.. ఈసారి 105 శాతం అధిక వర్షపాతం నమోదవుతుంది" అని ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మెహపాత్ర వెల్లడించారు. ఈ సారి ఎల్‌నినో లాంటి పరిస్థితి ఏర్పడే అవకాశం లేదని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు.. ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ కూడా ఇటీవల తన నివేదికను విడుదల చేసింది.

రాబోయే 'నైరుతి' సీజన్‌లో సాధారణ వర్షపాతం నమోదవుతుందని వెల్లడించింది. మార్చి వరకు వాతావరణ పరిస్థితులు, పలు అంశాలను విశ్లేషించిన తర్వాత ఈ విషయాన్ని వెల్లడించింది. జూన్ నుంచి సెప్టెంబరు మధ్యకాలంలో దేశంలో సగటున 868.6 మి.మీ వర్షం కురుస్తుందని అంచనా వేస్తోంది. నైరుతి సీజన్ నెమ్మదిగా ప్రారంభమైనా మధ్యలో వర్షాలు వేగం పుంజుకోనున్నాయని పేర్కొంది. పశ్చిమ, దక్షిణ భారతదేశంలో సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.



అమెరికా చైనా వస్తువులపై 145 శాతం సుంకం విధించగా.. డ్రాగన్ కూడా అంతే వేగంగా దూకుడు ప్రదర్శించింది. అగ్రరాజ్యం వస్తువులపై 125 శాతం సుంకాలు విధించింది. దీంతో రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య జరుగుతోన్న ట్రేడ్ వార్ ఎక్కడివరకు వెళ్తుందోనన్న ఆందోళన నెలకొంది. ట్రంప్ టారిఫ్‌లపై చైనా ప్రతిఘటించడంతో అమెరికాలో ఇతర దేశాల వస్తువులతో పోలిస్తే.. చైనా దిగుమతి వస్తువుల రేట్లు చాలా ఎక్కువగా ఉండనున్నాయి. ప్రతిఘటించని దేశాలకు 90 రోజుల విరామం ఇచ్చిన సంగతి తెలిసిందే.

# మే 2న అమరావతికి ప్రధాని రాక

- రూ. 41 వేల కోట్లతో నిర్మాణ పనులకు శ్రీకారం
- ఇప్పటికే ఈ నిర్మాణ పనులకు టెండర్లఉ ఖరారు
- గ్లోబల్ స్థాయిలో అమరావతికి గుర్తింపుకు అవకాశం
- సిఎం చంద్రబాబు ఆలోచన, వ్యూహం ప్రకారమే ప్రోగ్రాం
- మరిన్ని కొత్త ప్రోజక్టులు ప్రధాని ప్రకటించే ఆస్కారం
- అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేలా పర్యటనపై దృష్టి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రధాని మోది ఏపీ పర్యటన ఖరారు అయింది. ఆయన మే రెండో తేదీన అమరావతికి రానున్నారు.. ఈ సందర్భంగా అమరావతి పునర్ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించను న్నారు. ఈ మేరకు ఆయన పర్యటన వివరాలను ప్రధాన మంత్రి కార్యాలయం నేడు విడుదల చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని మోదిని అమరావతికి తీసుకురావడానికి గత రెండు నెలల నుంచి ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ఆయన పర్యటన ద్వారా అమరావతికి మరోసారి గ్లోబల్ స్థాయిలో ప్రచారం తీసుకురావాలనే భావనలో ఉన్నారు.

గత వైసీపీ పాలనలో అమరావతిని పూర్తిగా పట్టించుకోకపోవడం, మూడు రాజధానుల విధానాన్ని అమలు చేస్తామని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించారు. ఆ మేరకు అప్పటి ప్రభుత్వం పూర్తిగా అమరావతిని నిర్లక్షం చేసింది. దీనికితోడు రాజధాని రైతులపై అనేక వేదింపులకు పాల్పడింది.

కేసులు నమోదు చేసింది కూడా. రాజధాని రైతులు అమరావతిని వేదికగా చేసుకుని నిరాహార దీక్షలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంతోపాటు ఢిల్లీ స్థాయిలో ఆందోళనలు చేపట్టి సమస్యను దేశ వ్యాప్తంగా వివరించారు. మొత్తం మీద మొన్నటి ఎన్నికలో ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నిలదొక్కుకోడానికి ఏపీ ప్రభుత్వం ప్రధాన కారణమైంది.

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్‌లు ప్రధాని మోదితో సత్సంబంధాలు కొనసాగిస్తుండటంతో ఏపీలోని సమస్యల పరిష్కారానికి, నిధులు కేటాయింపు, కొత్త ప్రాజెక్టుల మంజూరు వంటి విషయాల్లో ప్రధాని ఏపీకి ప్రాధాన్యత ఇవ్వడం ప్రారంభించారు.

ఇందులో భాగంగానే పోలవరం ప్రాజెక్టు పనులు తిరిగి ప్రారంభం కావడానికి, పునరావాస కార్యక్రమాలు చేపట్టడానికి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేసింది.

గత ప్రభుత్వ బకాయిలకు నిధులు విడుదల చేసింది. అదే విధంగా అమరావతికి ప్రత్యేక నిధులు కేటాయింపు, బ్యాంకుల రుణాల మంజూరుకు కేంద్రం సహకరిస్తుంది. వచ్చిన నిధులతో అమరావతిలోని పనులు ప్రారంభానికి అవసరమైన చర్యలను ఏపీ ప్రభుత్వం చేపట్టింది. అమరావతిలో



41 వేల కోట్ల రూపాయిలతో చేపట్టనున్న నిర్మాణ పనులను మోదితో లాంచనంగా ఆరంభించేందుకు సీఎం చంద్రబాబు చర్యలు తీసుకున్నారు. .. ఇప్పటికే ఈ నిర్మాణ పనులకు టెండర్లను కూడా ఎపి ప్రభుత్వ ఖరారు చేసింది. అలాగే ఈ పునర్ నిర్మాణ పనులకు కేంద్రం 15 వేల కోట్ల రూపాయిలు ప్రపంచ బ్యాంక్ నుంచి రుణం ఇచ్చింది. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా తన వాటాగా మరో 3వ వేల కోట్ల రూపాయిలను రిలీజ్ కూడా చేసింది. దీంతో దశలో వారీగా నిర్మాణాలను ఎపి ప్రభుత్వం చేపట్టంనుంది.

బ్రాండ్ నేమ్ తీసుకురావాలనే ఆలోచనతో మోది పర్యటన : అమరావతికి బ్రాండ్ నేమ్ తీసుకురావాలని, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలనే భావనలో ఈ పర్యటన ఏర్పాటు చేశారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ పర్యటనతో అమరావతికి ప్రపంచ స్థాయిలో గుర్తంపు లభిచడం ద్వారా అంతర్జాతీయ సంస్థలు కూడా అమరావతికి వచ్చేలా చంద్రబాబు చేస్తున్నారు.

### బోయింగ్ విమానాల డెలివరీలు తీసుకోవద్దు: చైనా ఆదేశాలు



చైనా: అమెరికా – చైనా వాణిజ్య యుద్ధం రోజురోజుకు తీవ్రమవుతోంది. ఇప్పటికే బీజింగ్ అరుదైన ఖనిజాలు, మాగ్నెట్‌ల ఎగుమతులను నిలిపివేసి వాషింగ్టన్‌ను దెబ్బ కొట్టగా.. తాజాగా మరో షాక్ ఇచ్చింది. అమెరికా వైమానిక రంగ దిగ్గజమైన బోయింగ్ నుంచి ఎటువంటి డెలివరీలు స్వీకరించవద్దని స్వదేశీ విమానయాన సంస్థలను ఆదేశించింది. ఈ విషయా న్ని బ్లూమ్‌బెర్గ్ కథనంలో వెల్లడించింది. అదే సమయంలో వైమానిక రంగంలో వినియోగించే విడిభాగాలను అమెరికా నుంచి కొనుగోళ్లు చేయవద్దని సూచిం చింది. అమెరికా వస్తువులపై 125 సుంకాలను విధిస్తూ ఇటీవల ఓ ప్రకటన చేసింది. ఈ నేపథ్యంలో ఆ దేశం నుంచి విమానాల విడిభాగాలను దిగుమతి చేసుకోవద్దని పలు సంస్థలకు సూచించింది. ఈ నిర్ణయంతో బోయింగ్ విమానాల నిర్వహణ కూడా చైనా సంస్థలకు భారంగా మారనుంది. అదే సమయంలో ఇప్పటికే బోయింగ్ నుంచి విమానాలను లీజుకు తీసుకొని నిర్వహిస్తున్న సంస్థలను ఆదుకొనేదిశగా చైనాప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. చైనా–అమెరికా వాణిజ్య యుద్ధం దెబ్బకు బోయింగ్ పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఇప్పటికే ఆ సంస్థ గత కొన్నేళ్లుగా తీవ్ర నష్టాల్లో కొనసా గుతోంది. ఆ సంస్థకు చైనా అతిపెద్ద మార్కెట్‌గా నిలిచింది. రానున్న 20 ఏళ్లలో ప్రపంచ విమానాల మార్కెట్‌లో 20శాతం వాటా చైనాదే అన్న అంచ నాలున్నాయి. ఒక్క 2018లోనే 25శాతం బోయింగ్ విమానాలను బీజింగ్ సంస్థలు కొనుగోలు చేశాయి. కానీ, వాణిజ్య ఉద్రిక్తతల కారణంగా గత కొన్నేళ్లుగా చైనా నుంచి ఎటువంటి కొత్త ఆర్డర్లు బోయింగ్‌కు లభించలేదు.

# విదేశాల భారతీయ మిషన్లలో అంబేద్కర్ జయంతి



న్యూఢిల్లీ : విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు విదేశాలలో ఉన్న భారతీయ మిషన్లు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని డా. బి.ఆర్. అంబేద్కర్ – భారత రాజ్యాంగం యొక్క ప్రధాన రూపశిల్పులలో ఒకరు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ భారతీయ మిషన్లు ఆయన వారసత్వాన్ని పురస్కరించుకుని, న్యాయం, సమానత్వం మరియు సామాజిక సంస్కరణలకు ఆయన చేసిన కృషిని హైలైట్ చేయడానికి సమావేశాలు మరియు సెమినార్లను నిర్వహించాయి.

న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితిలోని భారత మిషన్ డాక్టర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని యుఎన్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. "యునైటెడ్ నేషన్స్ అండ్ బియాండ్లో డా. బి.ఆర్. అంబేద్కర్ యొక్క విజన్ ఆఫ్ టైమ్ లెస్ అప్పీల్" పేరుతో జరిగిన కార్యక్రమంలో సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ సహాయ మంత్రి డాక్టర్ రాందాస్ అథవాలే కీలకోపన్యాసం చేశారు.

డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను పరివర్తనాత్మక చర్యల్లోకి తీసుకురావడానికి భారతదేశం చేపట్టిన అనేక కార్యక్రమాలను మంత్రి తన ప్రసంగంలో నొక్కిచెప్పారు.

టోక్యోలో, భారత రాయబార కార్యాలయం ఒక స్మారక కార్యక్రమాన్ని నిర్వహించింది, ఇక్కడ రాయబారి సిబి జార్జ్, రాయబార కార్యాలయ సిబ్బంది మరియు భారతీయ ప్రవాసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు మరియు డాక్టర్ అంబేద్కర్ యొక్క సమానత్వం మరియు న్యాయం యొక్క శాశ్వత వారసత్వంపై మాట్లాడారు.

అదేవిధంగా, న్యూజిలాండ్‌లోని హై కమిషన్ ఆఫ్ ఇండియా ఒక నివాళు లర్పించే కార్యక్రమాన్ని నిర్వహించింది, ఇక్కడ హైకమిషనర్ నీతా భూషణ్ మరియు ఆమె బృందం డాక్టర్ అంబేద్కర్ స్మృతిని గౌరవించింది. భారత రాజ్యాంగ రూపశిల్పి, మార్గదర్శక విద్యావేత్త మరియు సాంఘిక సంస్కరణల ఛాంపియన్గా ఆయన పాత్రను ప్రతిబింబించడానికి భారతీయ సమాజంలోని సభ్యులు కూడా కలిసి వచ్చారు.

మంగోలియాలోని భారత రాయబార కార్యాలయం మంగోలియాలోని రాజ్యాంగ న్యాయస్థానం, మంగోలియాలోని నేషనల్ యూనివర్సిటీలోని ఇన్ స్టిట్యూట్ ఆఫ్ కాన్స్టిట్యూషనల్‌లా మరియు మంగోలియాలోని సెంటర్ ఆఫ్ ఇండియన్ స్టడీస్‌తో కలిసి "దేశ నిర్మాణంలో భారతదేశం మరియు మంగోలియా యొక్క కాంట్రిబ్యూషన్స్ ఆఫ్ కాన్స్టిట్యూషన్స్" అనే పేరుతో ఒక సమావేశాన్ని నిర్వహించడం ద్వారా నివాళులర్పించింది. ఈ కార్యక్రమం భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన 75వ వార్షికోత్సవం మరియు భారతదేశం–మంగోలియా దౌత్య సంబంధాల 70వ వార్షికోత్సవాన్ని కూడా సూచిస్తుంది.

ఈ ప్రపంచ సంస్మరణలు డా. బి.ఆర్. అంబేద్కర్ దార్శనికత మరియు ఆదర్శాలు భారతదేశానికే కాదు, అంతర్జాతీయ సమాజానికి కూడా స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి.

న్యాయం, సమానత్వం మరియు మానవ గౌరవం పట్ల అతని అచంచలమైన నిబద్ధత ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజాస్వామ్య సమాజాలకు మార్గదర్శక కాంతిగా మిగిలిపోయింది. ఈ నివాళుల ద్వారా, భారతదేశం డా. అంబేద్కర్ సమర్థించిన విలువలను నిలబెట్టడానికి తన అంకితభావాన్ని పునరుద్ఘాటిస్తుంది మరియు ప్రపంచంతో అతని శాశ్వతమైన వారసత్వాన్ని పంచుకుంటుంది.

# చైనాలో కార్చిచ్చు బీభత్సం

### మంటలార్పేందుకు రంగంలోకి 3వేల మంది!



బీజింగ్: చైనాలో కార్చిచ్చు బీభత్సం సృష్టిస్తోంది. ఉత్తర చైనాలోని షాంగ్జీ ప్రావిన్స్ లింగ్‌చౌన్ కౌంటీలో మంగళ వారం కార్చిచ్చు చెలరేగింది. దీంతో మంటలను అదుపు చేసేందుకు 3వేల మందికి పైగా సిబ్బందిని రంగంలోకి దించినట్లు అధికారులు వెల్లడించారు. గత శనివారం పొరుగున ఉన్న హుగువాన్ కౌంటీలో చెలరేగిన ఈ కార్చిచ్చు.. ఆదివారం బలమైన గాలుల కారణంగా లింగ్చువాన్ లియుక్వాన్ టౌన్‌షిప్ వరకు వ్యాపించిందని స్థానిక అధికారులు వెల్లడించినట్లు అక్కడి మీడియా పేర్కొంది. పెద్ద ఎత్తున ఎగసిపడుతోన్న మంటల్ని అదుపు చేసేందుకు ఐదు హెలికాప్టర్లను రంగంలోకి దించారు. మరోవైపు, ఇప్పటివరకు లింగ్‌చౌన్ నుంచి 266 మందిని ఖాళీ చేయించారు. ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. కార్చిచ్చును అదుపు చేసేందుకు పెద్ద ఎత్తున సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ.. బలమైన గాలులు వీయడం, సంక్లిష్టమైన భూభాగం, దట్టమైన, మండే స్వభావం కలిగిన వృక్ష సంపద వంటివి సవాల్‌గా మారుతున్నాయని అధికారులు తెలిపారు.

# దిల్లీలో మూడ్రోజులుంటే జబ్బు చేయడం ఖాయం: నితిన్ గడ్కరీ

దిల్లీ: దేశ రాజధానిలో కాలుష్యం తీవ్రస్థాయిలో ఉండటంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తంచేశారు. దిల్లీలో మూడ్రోజులుంటే జబ్బు చేయడం ఖాయమని అన్నారు. కాలుష్యం విషయంలో దిల్లీ, ముంబయి రెడ్‌జోన్‌లో ఉన్నాయని తెలిపారు. దిల్లీలో పరిస్థితి ఇలాగే కొనసాగితే అక్కడి ప్రజల ఆయుర్దాయం 10 ఏళ్లు తగ్గుతుందని.. వైద్య పరిశోధనను ఉటంకిస్తూ పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజలు మేల్కొని శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని సూచించారు.

రాష్ట్రాలలో మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక వ్యవస్థకు ఏవిధంగా ప్రాధాన్యం ఇస్తామో అలాగే పర్యావరణాన్ని కూడా ముఖ్యమైన విషయాల్లో ఒకటిగా పరిగణించాలన్నారు. కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి రహదారుల మౌలిక సదుపాయాల కల్పన కూడా ఓ పరిష్కారంగా పని చేస్తుందని గడ్కరీ పేర్కొన్నారు.

పెట్రోల్, డీజిల్ కాలుష్యానికి ప్రధాన కారణాలు కాబట్టి వాహనాల్లో ఉపయోగించే ఇంధనంలో మార్పు అవసరమన్నారు. మనం దాదాపు రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దిగుమతి చేసుకుంటున్నామని.. వాటికి ప్రత్యామ్నాయ ఇంధనాలు వినియోగించాల్సిన సమయం వచ్చిందన్నారు. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను చేరుకోవాలనే లక్ష్యంతో ముందుకువెళ్తున్న భారత్ రవాణా, విద్యుత్, నీరు, కమ్యూనికేషన్ రంగాలలో ప్రపంచస్థాయి సదుపాయాలను కల్పించడంపై దృష్టిపెడుతోందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల లాజిస్టిక్ ఖర్చులు 12 శాతం లోపు ఉంటే మన ఖర్చులు 16శాతం వరకు ఉన్నాయని.. 2026 చివరి నాటికి వాటిని సింగిల్ డిజిట్‌కు తగ్గించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కాగా స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ కంపెనీ ఐక్యూ ఎయిర్ కాలుష్యంపై రూపొందించిన 'ద వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్ 2024' నివేదిక ఇటీవల విడుదలైంది. దీని ప్రకారం.. ప్రపంచంలో అత్యధికంగా కాలుష్యం వెలువడే 20 నగరాల్లో 13 భారత్‌లోనే ఉన్నాయి. అస్సాంలోని బైర్నీహాట్ నగరం తొలిస్థానంలో నిలవగా.. తరువాతి స్థానాల్లో దిల్లీ, ఇతర నగరాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యపూరిత రాజధానిగా దిల్లీ తొలి స్థానంలో కొనసాగుతున్నట్లు ఈ నివేదిక తెలిపింది.

ఈ కాలుష్యం వల్ల అక్కడి ప్రజల ఆయుర్దాయం దాదాపు 5.2 సంవత్సరాలు



తగ్గినట్లు అంచనా వేసింది. 2009 నుంచి 2019 వరకు భారత్‌లో ప్రతి ఏడాది కాలుష్య సంబంధిత వ్యాధుల వల్ల దాదాపు 1.5 మిలియన్ల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నట్లు గతేడాది విడుదలైన లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ అధ్యయనం పేర్కొంది.

# దక్షిణ కాలిఫోర్నియాలో భూకంపం



న్యూఢిల్లీ : దక్షిణ కాలిఫోర్నియాలో ప్రకంపనలు భయాందోళనలు కలిగించాయి. శాన్‌డియాగోలో 5.2 తీవ్రతతో భూకంపం నమోదయింది. లాస్ ఏంజిల్స్‌తో సహా దక్షిణ కాలిఫోర్నియాలో ప్రకంపనలు కలకలం రేపాయి. ఒక్కసారిగా సంభవించిన భూకంపంతో..జనం భయాందోళనకు గురయ్యారు. ఆఫీసుల్లో ఉండేవారు భయంతో బయటకు పరుగులు తీశారు. శాన్ డియాగోకు సమీపంలో 5.2 తీవ్రతతో భూకంపం సంభవించిందని యుఎస్ జియోలాజికల్ సర్వే నివేదించింది. దక్షిణ కాలిఫోర్నియాలో ప్రకంపనలు జరుగుతూనే ఉంటాయని ప్రజల ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని అంటున్నారు. ఈ ప్రాంతం రెండు టెక్టోనిక్ ప్లేట్ల మధ్య సరిహద్దుకు సమీపంలో ఉండటం వల్ల తరచూ భూకంపాలు వస్తాయని వెల్లడిస్తున్నారు. లాస్ ఏంజిల్స్‌తో సహా దక్షిణ కాలిఫోర్నియాలోని అనేక ప్రాంతాల్లో ప్రకంపనలు సంభవించాయి. యుఎస్‌జిఎస్ ప్రకారం, జూలియన్‌కు దక్షిణంగా 2.5 మైళ్లు దూరంలో ఉన్న శాన్ డియాగో కౌంటీలో నిస్సార భూకంపం సంభవించింది.

**1994 నార్త్ రిడ్జ్‌భూకంపం:** 1994 జనవరి 17న, 6.7తీవ్రతతో భూకంపం దక్షిణ కాలిఫోర్నియాను తాకింది, ఇది చాలా విధ్వంసకరమైనది. ఇది వేల మంది మరణం మరియుగాయాలకు దారితీసింది. దక్షిణకాలిఫోర్నియా జనాభా గల ప్రాంతం. ఇక్కడ భూకంపం రావడం వల్ల తీవ్ర నష్టం జరుగుతుంది.

**ప్రజలకు హెచ్చరిక:** రాబోయే కొన్ని గంటల్లో భూ ప్రకంపనలు సంభవించవచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. 48 గంటల హెచ్చరిక జారీ చేశారు. అవసరమైతనే తప్ప..ప్రజలెవరూ బయటకు రావొద్దని ఇంట్లోనే ఉండాలని చెప్తున్నారు. వీలైనంత వరకు చిన్న పిల్లలను, వృద్దులను బయటకు పంపించకూడదు, అలాగే మీరు అప్రమత్తంగా ఉండాలని అంటున్నారు. 48 గంటల వరకు ఎవరు బయటికి రాకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులు వెల్లడించారు.

# ప్రైవేట్ స్కూళ్లకు సీఎం స్ట్రాంగ్ వార్నింగ్

- స్కూల్ ఫీజుల పెంపుపై సీఎం రేఖా గుప్తా ఆగ్రహం
- అవసరమైతే స్కూళ్లు రద్దు చేస్తామని వార్నింగ్



ఢిల్లీ : స్కూల్ ఫీజుల పెంపును ఏ మాత్రం సహించబోమని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా హెచ్చరించారు. ఫీజుల పెంపును నిరసిస్తూ తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. దీంతో మోడల్ టౌన్‌లోని క్వీన్ మేరీ స్కూ యాజమాన్యం పిల్లల్ని వేధించడం ప్రారంభించింది. అంతేకాకుండా స్కూల్ నుంచి బహిష్కరించారు.

ఈ విషయాన్ని తల్లిదండ్రులు ఎక్స్ ద్వారా ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేఖా గుప్తా మండిపడ్డారు. ఫీజుల పెంపును సహించబోమన్నారు. పాఠశాల రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఏ యాజమాన్యం అక్రమంగా ఫీజులు వసూలు చేసినా ఇదే గతి పడుతుందని వార్నింగ్ ఇచ్చారు.

ఫీజుల పెంపునకు కొన్ని నియమాలు, నిబంధనలు ఉన్నాయని చెప్పారు. నిబంధనలు పాటించకుండా ఫీజులు పెంచితే తర్వాత బాధపడాల్సి ఉంటుందని తెలిపారు. ఫిర్యాదులు అందగానే పాఠశాలలకు నోటీసులు పంపిస్తామని రేఖా గుప్తా మీడియాతో అన్నారు.

పిల్లల హక్కులను కాపాడటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఏ విధమైన దోపిడీ, అన్యాయాలను జీరో టాలరెన్స్ విధానంతో పరిష్కరిస్తామని చెప్పారు. ప్రతి బిడ్డకు న్యాయం, గౌరవం, నాణ్యమైన విద్య లభించాలని కోరారు.

ఫీజుల పెంపుపై ప్రతిపక్ష పార్టీ ఆప్ ఆరోపించింది. అన్‌ఎయిడెడ్ ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షుడు భరత్ అరోరాకు బీజేపీతో సంబంధాలు ఉన్నాయని.. ఎన్నికల ప్రచారంలో కూడా పాల్గొన్నారని ఆరోపించారు. అందుకే ప్రైవేటు స్కూళ్లు ఫీజులు పంచేశాయని ధ్వజమెత్తింది. బీజేపీ ప్రభుత్వం రాగానే ఫీజులు పెంచేశారని మాజీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ ఆరోపించారు.

ఆప్ ఆరోపణలను ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా ఖండించారు. అరవింద్ కేజ్రీవాల్, మాజీ మంత్రి సౌరభ్ భరద్వాజ్, మాజీ ముఖ్యమంత్రి అతిషి సోషల్ మీడియాలో అబద్ధాలు, గందరగోళాన్ని వ్యాప్తి చేస్తున్నారని వీరేంద్ర సచ్‌దేవా ఆరోపించారు.

ఢిల్లీలో బీజేపీకి వ్యతిరేకంగా తప్పుడు కథనాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు.

మహిళా శ్రేయస్సు పథకం, ఆయుష్మాన్ భారత్, విద్యుత్ కోతలు వంటి అంశాలపై వారి ప్రచారం విఫలమైంది.. తాజాగా రాజకీయ మైలేజ్ కోసం పాఠశాల ఫీజుల పెంపు అంశాన్ని చేపట్టారని.. కానీ వారు విజయం సాధించలేరు." అని సచ్‌దేవా పేర్కొన్నారు.

# ఈడీ ఛార్జ్‌షీట్లో సోనియా, రాహుల్ పేర్లు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: నేషనల్ హెరాల్డ్ కేసులో మంగళవారం కీలక పరిణా మం చోటు చేసుకుంది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తన ఛార్జ్‌షీట్‌లో కాంగ్రెస్ ఎంపీలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పేర్లతోపాటు ఆ పార్టీ విదేశీ విభాగం చీఫ్ శ్యామ్ ప్రిట్రోడా పేరును చేర్చింది. అయితే ఈ ఛార్జ్‌షీట్‌లో సోనియా, రాహుల్ పేర్లు చేర్చడం ఇదే తొలిసారి. హర్యానాలో జరిగిన రియల్ ఎస్టేట్ ఒప్పందంతో సంబంధమున్న మనీల్యాండరింగ్ ఆరోపణలనేపథ్యంలో వ్యాపార వేత్త, ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రాను ఈడీ సోమవారం ప్రశ్నించింది. ఈ కేసు తదుపరి విచారణను ఏప్రిల్ 25వ తేదీన జరపాలని ఈడీ ప్రత్యేక కోర్టు నిర్ణయించింది. 2012లో నేషనల్ హెరాల్డ్‌పై బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి దాఖలు చేసిన ఫిర్యాదుతో ఈ కేసు విచారణ ప్రారంభ మైంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతోపాటు ఇతరులు యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ద్వారా అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌ను స్వాధీనం చేసుకున్నారరని.. తద్వారా దీని నుంచి రూ. 2,000 కోట్ల విలువైన ఆస్తులను అక్రమంగా పొందారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో సోనియా, రాహుల్, శ్యామ్ ప్రిటాడో, సుమన్ దూబె తదితరులపై ఈడీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అంతేకాదు.. యంగ్ ఇండియన్ సంస్థ ద్వారా AJL ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని ఈ ఛార్జ్‌షీట్‌లో ఈడీ పేర్కొంది. ఈ విచారణలో ఈ ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకునే విషయంలో కోర్టు తన అభిప్రాయం వ్యక్తం చేయనుంది.

# శిశువుల అక్రమ రవాణా జరిగితే ఆస్పత్రి లైసెన్స్ రద్దు: సుప్రీం

దిల్లీ: నవజాత శిశువుల అక్రమ రవాణా కేసులపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏ ఆస్పత్రిలోనైనా చిన్నారుల అక్రమ రవాణా జరిగినట్లు తేలితే లైసెన్స్ రద్దు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

ఈ నేరాలను నిరోధించేందుకు ప్రభుత్వానికి కఠిన మార్గదర్శకాలు ఇచ్చింది. యూపీలో ఇటీవల ఒక ఆస్పత్రిలో నవజాత శిశువు చోరీకి గురయ్యాడు. దీన్ని గమనించిన ఆ చిన్నారి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటికే ఆ శిశువును దుండగుడు విక్రయించాడు. నిందితుడిపై ఎఫ్ఐఆర్ నమోదైంది. అనంతరం అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించిన దంపతులకు నిరాశే మిగిలింది. కేసును విచారించిన న్యాయస్థానం నిందితుడికి బెయిల్ మంజూరు చేసింది. దీంతో తమకు న్యాయం జరగలేదని ఆరోపిస్తూ.. బాధితులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తాజాగా ఈ కేసును అత్యున్నత న్యాయస్థానం విచారించింది.

చిన్నారుల అక్రమరవాణా కేసులపై యూపీ ప్రభుత్వ తీరు, నిందితుడికి బెయిల్ మంజూరుచేసిన అలహాబాద్ హైకోర్టుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. అక్రమ రవాణా పెండింగ్ కేసులకు సంబంధించి విచారణ ఎలా కొనసాగుతోందో తెలియజేయాలని దేశవ్యాప్తంగా హైకోర్టులను జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. నిందితుడి బెయిల్ రద్దు చేసింది. "ఇలాంటి కేసులకు సంబంధించిన విచారణను 6 నెలల లోపు పూర్తిచేయాలి. రోజూవారీ విచారణను కూడా నిర్వహించాలి" అని ఆదేశాలు జారీ చేసింది.

ఏ ఆస్పత్రిలోనైనా అక్రమ రవాణా జరిగినట్లు తేలితే లైసెన్స్ రద్దు చేయాలని సంబంధిత అధికారులకు సుప్రీంకోర్టు ఆదేశించింది. "కుమారుడిని పొందేందుకు ఆశపడిన నిందితుడు.. రూ.4 లక్షలకు చిన్నారిని పొందాడు. ఒకవేళ బిడ్డ కావాలని అనుకుంటే అక్రమ రవాణా చేసేవారిని సంప్రదిం చాల్సింది కాదు.

ఆ చిన్నారిని దొంగతనం చేసి తనకు అందించారనే విషయం నిందితుడికి బాగా తెలుసు. ఇలాంటివారు సమాజానికి ముప్పు. నిందితులు ప్రతి వారం



పోలీస్ స్టేషన్‌లో తప్పకుండా హాజరుకావాలి. కానీ, దీనిపై దృష్టిసారించకుండా హైకోర్టు బెయిల్ ఇచ్చింది. నిందితులను పట్టుకోవడంలో పోలీసులు విఫలమయ్యారు" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.



## వివిధ సమస్యలపై టీడీపీ కార్యాలయానికి తరలివచ్చిన అర్జీదారులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : హైకోర్టు అడ్వకేట్ జి. మాధవ రాజు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన కుమారుడి కారును మరో వ్యక్తి వెనుక నుండి గుద్దితే.. ఆ ప్రమాదంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. గుద్దిన వారిపై చర్యలు తీసుకోక పోగా.. తిరిగి తన కొడుకును పోలీసులు వేధిస్తున్నారని.. తన కొడుకును వేధిస్తున్న తాడేపల్లి పోలీసులపై చర్యలు తీసుకోవాలని నేతలు కొప్పుల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పీవీజీ కుమార్, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మన్నె సుబ్బారెడ్డి, గవర కార్పొరేషన్ ఛైర్మన్ మాల సురేంద్రలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు. కర్నూలు జిల్లా ఆస్పరి మండలం కైరుప్పల గ్రామానికి చెందిన యాంపల్లి ఈశ్వరయ్యస్వామి గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ భూమిని వేరే వారు ఆక్రమించారని.. దాన్ని కబ్జా దారుల నుండి విడిపించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నాడు. పల్నాడు జిల్లా క్రోసూరుకు చెందిన మల్లెల నాగేశ్వరరావు గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తాము పంట నూర్పిడికి పట్టలు అద్దెకు ఇచ్చుకుంటూ బ్రతికేవాళ్లమని.. అయితే కృష్ణా జిల్లా కోడూరు మండలం విశ్వనాథపురంలో కొంత మంది రైతులు తమ పట్టలు తీసుకొని తిరిగి ఇవ్వకుండా పట్టలు చినిగిపోయేలా చేశారని.. వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్తే పట్టించుకోవడం లేదని.. దయ చేసి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం ఎలవ ర్తిపాడు గ్రామానికి చెందిన షేక్ జాని బేగం విజ్ఞప్తి చేస్తూ.. గత టీడీపీ ప్రభుత్వంలో తమ గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిధుల కింద సిమెంట్ రోడ్డు పనులు చేశామని వాటికి సంబంధించిన బిల్లు రూ. 3 లక్షలకు పైగా ఇంకా తమకు రాలేదని.. దయ చేసి వాటిని ఇప్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన వెలగా జ్యోతి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. రిజిస్ట్రేషన్ అయిన తమ భూమిని ఆన్ లైన్ లో ఎక్కించి పాస్ పుస్తకాలు ఇవ్వాలని అనే సార్లు అర్జీలు పెట్టుకున్నా పట్టించుకోవడంలేదని.. తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# సీఆర్డీఏ పరిధిలోని టెండర్లకు ఆమోదం

- పరిశ్రమల ప్రోత్సాహానికి ప్రత్యేక ప్యాకేజి
- సీనరేజ్ ఫీజు వసూలు కాంట్రాక్ట్ వ్యవధిని పొడగించుటకు ఆమోదం
- విశాఖ ఐటి కార్యాలయ స్థలం కొత్త ఐటి క్యాంపస్ ప్రతిపాదనలకు ఆమోదం
- మంత్రి వర్గ సమావేశం వివరాలను వెల్లడించిన మంత్రులు



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి :** మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఇ-క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర జల వనరులు,సాంఘిక సంక్షేమం,హోం,పర్యాటక శాఖల మంత్రులు డా.నిమ్మల రామానాయుడు,డా.డోల శ్రీబాల వీరాంజనేయ స్వామి, వంగలపూడి అనిత,కందుల దుర్గేశ్ లు మీడియాకు వివరించారు..

**1.సాంఘిక సంక్షేమం:**
సమాజంలో వివిధ ఉప కులాల మధ్య ఏకీకృఎత మరియు సమానమైన పురోగతి కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల మధ్య ఉప-వర్గీకరణను అమలు చేయటానికి సాంఘిక సంక్షేమ శాఖ చేసిన ముసాయిదా ఆర్డినెన్స్ ప్రతిపాదనకు రాష్ట్ర మండలి ఆమోదించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణను అమలు చేయడానికి చేసిన ప్రతిపాదనకు మంత్రివర్గ సమావేశంలో ఆర్డినెన్స్‌కు ఆమోదం లభించింది. సమాజంలో అన్ని షెడ్యూల్డ్ కులాల వర్గాల ఏకీకృఎత మరియు సమాన ప్రగతిని నిర్ధారించడమే ఈఆర్డినెన్స్ ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 59 షెడ్యూల్డ్ కులాలను జనాభా, వెనుకబాటుతనం మరియు సామాజిక సమైక్యతల ఆధారంగా మూడు కేటగిరీలుగా విభజించడం జరిగింది. ఈ మూడు కేటగిరీలకు రిజర్వేషన్ల శాతం క్రింది విధంగా నిర్ణయించబడింది:

**గ్రూప్- (29 కులాలు): 7.5% రిజర్వేషన్**
ఆది ద్రావిడ, అనముక్, అరయ మాల, అర్వ మాల, బారికి, బ్యాగర, చలవాది, ఎల్లమలవార్, హోలేయ, హోలేయ దాసరి, మదాసి కురువ, మహర్, మాల, మాల దాసరి, మాల దాసు, మాల హన్నాయి, మాలజంగం, మాల మస్తి, మాల సాలె, మాల సన్యాసి, మన్నే, ముండల, సంబన్, యాతల, వల్లువన్, ఆది ఆంధ్ర, మస్తి, మిట్టా అయ్యలవార్, పంచమ ఈ ఉపవర్గీకరణ కోసం 200 పాయింట్ల రోస్టర్ వ్యవస్థను అనుసరించడం జరుగుతుంది.ఇది రెండు సైకిల్స్ లో(ఒక్కొక్కటి 1-100 వరకు) పనిచేస్తుంది.ఈ ఆర్డినెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని షెడ్యూల్డ్ కులాల వర్గాలకు విద్య మరియు ఉద్యోగ అవకాశాల్లో సమాన మరియు న్యాయమైన ప్రవేశం లభిస్తుందని దీని ద్వారా రాజ్యాంగ లక్ష్యాలను సాధించి సామూహిక అభివృఎద్ధిని నిర్ధారించగలమని ప్రభుత్వం భావిస్తోంది.

**2.పరిశ్రమలు వాణిజ్యం:**
వివిధ పరిశ్రమలు మరియు ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమల పెట్టుబడి ప్రతిపాదనలకు అనుగుణంగా 10.04.2025న జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదం కోసం ప్రతిపాదన, వాటికి అవసరమైన భూముల కేటాయింపు, సక్రమంగా ఆమోదించడం,మౌలిక వసతులను కల్పించడం మరియు సంబంధిత విధి విధానాల ప్రకారం ప్రోత్సాహకాల ప్రత్యేక ప్యాకేజీని విస్తరించడం వంటి అంశాలపై పరిశ్రమలు, వాణిజ్య శాఖ చేసిన ప్రతిపాదనలకు మంత్రి మండలి ఆమోదించింది. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ () జులై 2024 నుండి ఐదుసార్లు సమావేశమై రాష్ట్రంలో వ్యాపారనుగుణ వాతావరణ వేగాన్ని పెంచడానికి రాష్ట్రం యొక్క నిబద్ధతను ప్రదర్శిస్తోంది.ఇప్పటివరకు, ద్వారా 4.23 లక్షలకు పైగా ఉద్యోగాల కల్పన లక్ష్యంతో రూ. 4.62 లక్షల కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను ఆమోదించింది.

**3.పరిశ్రమలు వాణిజ్యం (గనులు):**
ఒప్పందం సమయంలో పనిచేయని కాలానికి పరిహారం చెల్లించడానికి ఎటువంటి అదనపు చెల్లింపు అవసరం లేకుండా ఏడు పూర్వ జిల్లాల (శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు గోదావరి, గుంటూరు,చిత్తూరు,కడప,అనంతపురం) సీనరేజ్ ఫీజు వసూలు కాంట్రాక్టుల కాంట్రాక్ట్ వ్యవధిని పొడిగించడానికి ఆమోదం కోసం చేసిన ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ చిన్న ఖనిజాల విధానం 2025 ను మంత్రివర్గ సమావేశంలో ఆమోదించారు.ఈ విధానం ద్వారా రాష్ట్రంలో ఖనిజ ఉత్పత్తులు పెరగడం ,పెట్టుబడి దారులను ఆకర్షించడం, కార్యకలాపాలను పెంచడం,సుస్థిర గణన పద్ధతులను ప్రోత్సహించడం,అనుసరణను సరళీకరించడం, పాత సమస్యలను పరిష్కరించడం, పారదర్శక సాంకేతిక నియంత్రణను అమలు చేయడం మరియు రాష్ట్ర ఖజానాకు నిశ్చితమైన ఖనిజ ఆదాయాన్ని నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది.

**4. పరిశ్రమలు వాణిజ్యం:**
49, 50 51ల ద్వారా పరిశ్రమలు,వాణిజ్య శాఖ 09.04.2025 లో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను ధృవీకరించుటకు ఆమోదం కోసం ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.ఈ నిర్ణయం వల్ల పరిశ్రమలు మరియు వాణిజ్యం (ఎం-) శాఖ్యా యొక్క ఆర్థిక బలం మరియు క్రెడిట్ ను మెరుగుపర్చుతుంది.అలాగే రూ.9,000 కోట్ల బాండ్లను జారీ చేయడానికి అనుమతించే ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించింది. ఈ ప్రతిపాదన ప్రకారం ్యా ను పబ్లిక్ కంపెనీగా మార్చడం,ప్రస్తుత వాటాదారులకు అదనంగా నలుగురు అధికారులను వాటాదారులుగా నియమించడం మరియు కంపెనీ యొక్క మెమొరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్‌లో అవసరమైన మార్పులు చేయడం వంటి చర్యలు చేపట్టబడతాయి.ఈ చర్యల వలన్యా ఆర్థిక స్థితి బలోపేతమై, మెరుగైన సేవలు అందించగలదు.

**5.ఐటిఇ అండ్ సి :** విశాఖపట్నంలోని ఐటి హిల్ నం.3లో రూ.1,370 కోట్ల పెట్టుబడితో ఐటి క్యాంపస్ ఏర్పాటు కోసం మరియు 12,000 మందికి ఉపాధి అవకాశాలు కల్పించడానికి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లిమిటెడ్‌కి మొత్తం 21.16 ఎకరాల భూమి కేటాయింపునకు ఆమోదం కోసం చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అదే విధంగా విజయనగరంలో మహామాయ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ద్వారా సమగ్ర ఉక్కు ప్లాంట్ విస్తరణ మరియు శ్రీసిటీ తిరుపతిలో ప్రొటేరియల్ లిమిటెడ్ ద్వారా అమోర్ఫస్ మెటల్ తయారీ సదుపాయం ఏర్పాటు, విశాఖపట్నంలో అర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా డేటా సెంటర్ మరియు ఐటి కార్యాలయ స్థలం మరియు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) ద్వారా కొత్త ఐటి క్యాంపస్ కోసం చేసిన ప్రతిపాదనలకు మంత్రివర్గ ఆమోదం లభించింది.

**6.ఐటిఇ అండ్ సి :** విశాఖపట్నంలోని హిల్ నం.3 ()లోని పార్క్‌లో 3.5 ఎకరాల భూమిని / క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి ప్రస్తుతం అమలులో ఉన్న నియమాల ప్రకారం కేటాయింపు కోసం ప్రతిపాదన మరియు కాపులుప్పాడలో 56.36 ఎకరాల భూమిని / క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి ప్రస్తుతం అమలులో ఉన్న నియమ నిబంధనల ప్రకారం కేటాయించెందుకు చేసిన ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది.

**7. పురపాలక మరియు పట్టణాభివృఎద్ధి శాఖ :** సీఆర్డీఏ పరిధికి సంబంధించిన రెండు (2) పనులకు 1 బిడ్లను ఆమోదించడానికి కమిషనర్‌కు అధికారం ఇచ్చే ప్రతిపాదన,అంటే శాసనసభ భవనం (రూ.617.33 కోట్లు); మరియు హైకోర్టు భవనం (రూ.786.05 కోట్లు),ఈ పనులను 1 బిడ్డర్లకు అప్పగించడానికి జారీ చేయడం మరియు అథారిటీ వారి తీర్మానం నెం.527/2025 528/2025 ద్వారా ఆమోదించిన నిర్ణయాలను అమలు చేయడానికి చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

**8. పురపాలక మరియు పట్టణాభివృఎద్ధి శాఖ :** రాష్ట్రంలో డేటా-ఆధారిత ప్రణాళిక సామర్థ్య నిర్మాణం ద్వారా వాతావరణ గవర్నెన్స్ మెకానిజమ్‌లను బలోపేతం చేయడానికి మరియు వాతావరణ కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయడానికి సిటీ ఇన్వెస్ట్‌మెంట్స్ టు ఇన్నోవేట్, ఇంటిగ్రేట్ అండ్ సస్టైన్ 2.0 కార్యక్రమం కింద నగరాల కోసం రాష్ట్ర వాతావరణ కేంద్రం (-3) ఏర్పాటుకు ఆమోదం కోసం ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

**9.ఇంధన శాఖ :** పరిధిలోని మూడు పాత జిల్లాల్లో మిగిలిన 199 కు సంబంధించిన 11 కేవీ మిశ్రమ వ్యవసాయ ఫీడర్ల విభజన పనులను చేపట్టడానికి మంజూరు చేసిన సవివర ప్రాజెక్ట్ నివేదికలు ఆమోదించడానికి మరియు ఆర్డీఎస్ఎస్ కింద పనులు చేపట్టడానికి చేసిన ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

**10.ఇంధన శాఖ :** ఒరిస్సా పవర్ కన్సార్టియం లిమిటెడ్‌కి రెండు ప్రాజెక్టులు అనగా బలిమేల (చిత్రకొండ) ఆనకట్ట పవర్ హౌస్ (230 ) మరియు జాలాపుట్ డ్యామ్ పవర్ హౌస్ (36) కేటాయింపునకు చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది.

**11.ఇంధన శాఖ :** ఏకీకృఎత స్వచ్ఛ ఇంధన విధానం 2024 కింద కర్నూలు జిల్లాలోని అస్పారిలో 88 పవన విద్యుత్ ప్రాజెక్టును స్థాపించడానికి నియో ఎనర్జీ లిమిటెడ్ అభ్యర్థనపై చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించింది.

**12. ఇంధన శాఖ :** అనంతపురము జిల్లాలోని గుత్తి మరియు పామిడి మండలాల్లోని గ్రామాల్లో 540 753.30 ్యా సౌర విద్యుత్ ప్రాజెక్టులను స్థాపించడానికి రిన్యూ విక్రమ్ శక్తి ప్రైవేట్ లిమిటెడ్ అభ్యర్థనపై చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది.

**13. ఇంధన శాఖ :** శ్రీ సత్య సాయి జిల్లాలోని మడకశిర మండలంలోని హరేసముద్రం, బుల్లసముద్రం, ఉప్పర్లపల్లి, ఎర్రబొమ్మనహళ్లి,కల్లుమర్రి మరియు మనూరు మరియు సమీప గ్రామాలలో 2000 /2500 సౌర విద్యుత్ ప్రాజెక్టును తో పాటు స్థాపించడానికి చింత గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ అభ్యర్థనపై చేసిన ప్రతిపాదనను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది.

**14.ఇంధన శాఖ :** ఏకీకృఎత స్వచ్ఛ ఇంధన విధానం 2024 కింద తిరుపతి జిల్లాలోని చిల్లకూరు మండలంలోని తమ్మినపట్నం,తూర్పు కనుపూరు మరియు వెల్లపాలెం గ్రామాలలో మరియు కోట మండలంలోని కర్లపూడి మరియు సిద్ధవరం గ్రామాలలో 700 / 875 ్యా సౌర విద్యుత్ ప్రాజెక్టును తో పాటు స్థాపించడానికి /.చింత గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ అభ్యర్థనపై చేసిన ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

**15. రెవెన్యూ :** గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలంలోని నడింపాలెం గ్రామంలో గల సర్వే నంబర్ 110-02 లోని 6.35ఎకరాల భూమిని ఉచితంగా(లేదా) నామమాత్రపు లీజు ప్రాతిపదికన ప్రజా ప్రయోజనాల కోసం ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ () కి 100 పడకల ఆసుపత్రి మరియు సిబ్బంది నివాసాల నిర్మాణం కోసం కేటాయించేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

**16. రెవెన్యూ :** ఏలూరు జిల్లా ద్వారక తిరుమల మండలంలోని .. రాఘవపురం శివారు .. జగన్నాధపురంలో గల సర్వే నంబరు 425/193 లో 30.00 ఎకరాల ప్రభుత్వ భూమిని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయం' అభివృఎద్ధి కోసం దేవాదాయ శాఖకు ఉచితంగా కేటాయించడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈకేటాయింపు -24 మరియు ....571, రెవెన్యూ (అసెన్-) డిపార్ట్మెంట్, తేదీ 14.09.2012 ప్రకారం సాధారణ నిబంధనలకు లోబడి, స్థానిక అధికారుల నుండ్యా / కు లోబడి ఉంటుంది.

**17. రెవెన్యూ:**
చిత్తూరు జిల్లా, కుప్పం మండలం, బైరుగనిపల్లె () గ్రామంలోని సర్వే నెంబర్లు 19/17, 19/16, 19/10, 19/18, 19/3, 19/15, 19/11,19/12, 19/14, 19/19, 19/8 19/9లలో మొత్తం 1.99 ఎకరాల ప్రభుత్వ భూమిని, అదే గ్రామంలోని సర్వే నెంబర్లు 19/1, 19/11, 19/121 19/12లో మొత్తం 1.31 ఎకరాల పట్టా భూమితో మార్పిడి చేయడానికి మంత్రివర్గం ఆమోదించింది.ఈ మార్పిడి కేంద్రీయ విద్యాలయ స్థాపన కోసం ఉచితంగా ....571, రెవెన్యూ (అసెన్-) డిపార్ట్మెంట్, తేదీ 14.09.2012 కి అనుగుణంగా -26తో సహా ఇతర షరతులకు లోబడి ఉంటుంది.

**18. రెవెన్యూ:** నెల్లూరు జిల్లా,ముత్తుకూరు మండలంలోని కృఎష్ణపట్నం గ్రామంలో ఏర్పాటు చేయనున్న ఇండస్ట్రియల్ పార్క్ కు 87.56 ఎకరాల ప్రభుత్వ భూమిని ఏపీఐఐసీకి ఉచితంగా కేటాయిస్తూ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.

**19. రెవెన్యూ:** నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం నేలటూరు గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ కు 220.81 ఎకరాల ప్రభుత్వ భూమిని కి ఉచితంగా కేటాయించేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.ఈ భూ కేటాయింపు -24 మరియు ....571, రెవెన్యూ (అసెన్-) డిపార్ట్మెంట్, తేదీ 14.09.2012 ప్రకారం సాధారణ నిబంధనలకు లోబడి,స్థానిక అధికారుల నుండి సమర్పించడం మరియు సిఫార్సు చేసిన ఇతర సాధారణ షరతులకు లోబడి ఉంటుంది.

# రెండో విడత భూసేకరణపై నిర్ణయం తీసుకోలేదు

- 8 ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు కోసం భూసేకరణ బదులు పూలింగ్ చేయాలని కోరుతున్నారు
- 30 వేల ఎకరాలు ల్యాండ్ పూలింగ్ చేస్తే ప్రభుత్వానికి చివరికి మిగిలేది ఐదువేల ఎకరాలే
- గత ప్రభుత్వ నిర్వాకంతోనే అమరావతి పనులు ఆలస్యం
- రాజధాని పనుల కోసం అనంతవరం లోని గ్రావెల్ కొండలను పరిశీలించిన మంత్రి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతిలో మరోసారి భూసమీకరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు మంత్రి నారాయణ తెలిపారు. ఐదువేల ఎకరాల్లో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని...దానికోసం భూమి అవసరం ఉందన్నారు..అయితే ల్యాండ్ ఎక్విజిషన్ ద్వారా భూములు తీసుకుంటే రైతులు నష్టపోతారనే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యేలు తన దృఎష్టికి తీసుకువచ్చినట్లు మంత్రి చెప్పారు..రాజధానిలోని అనంతవరంలో గ్రావెల్ క్వారీలను మంత్రి నారా యణ పరిశీలించారు..ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లా డారు... మంగళగిరి, తాడేపల్లి,గుంటూరు,విజయవాడను కలిపి త్వరలో మెగాసిటీ ఏర్పాటుచేయాలనే ఆలోచనతో సీఎం ఉన్నారని మంత్రి తెలిపారు... అందుకే అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించినట్లు మంత్రి నారాయణ చెప్పారు. ల్యాండ్ ఎక్విజిషన్ ద్వారా భూములు తీసుకుంటే కేవలం రిజిస్ట్రేషన్ ధరలో రెండున్నర రెట్లు మాత్రమే ఎక్కువ వస్తుందని...అలా కాకుండా ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకుంటే రైతులకు ప్రయోజనం ఉంటుంద న్నారు..రైతులు కూడా ల్యాండ్ పూలింగ్ ను కోరుకుంటున్నారని అన్నారు.. భూసమీకరణ ద్వారా ఎయిర్ పోర్ట్ కోసం ముప్పై వేల ఎకరాలు సమీకరించాల్సి ఉంటుందన్నారు.వీటిలో రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వగా మిగిలిన భూముల్లో రోడ్లు,డయిన్లు,ఇతర మౌళిక వసతుల కోసం మరికొన్ని వేల ఎకరాలు అవసరం ఉంటుందన్నారు...ఇవన్నీ పోగా ఇంకా ఐదువేల ఎకరాలు మాత్రమే మిగులుతు ందన్నారు... అందుకే ల్యాండ్ పూలింగ్ ద్వారా ఎక్కువ భూమి తీసుకోవాల్సి ఉంటుందన్నారు...అయినప్పటికీ ప్రస్తుతం ఎయిర్ పోర్ట్ విషయంలో భూసమీకరణ లేదా భూసేకరణ అనేది ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేసారు..అమరావతి నిర్మాణం కోసం 2015లో కేవలం 58 రోజుల్లోనే రైతు లు స్వచ్ఛందంగా 34 వేల ఎకరాలు భూమిని పూలింగ్ ద్వారా ఇచ్చారనే విషయాన్ని మంత్రి గుర్తు చేసారు.

గత ప్రభుత్వం రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడిందని మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేసారు.. పనులు మధ్యలో నిలిపివేసిన నాటి ప్రభుత్వం....అప్పటి టెండర్లను కూడా రద్దు చేయకపోవడంతో న్యాయ సమస్యలు రాకుండా వాటినన్నింటిని పరిష్కరించాల్సి వచ్చింది... దీనికోసం 8 నెలల సమయం పట్టిందన్నారు..అయితే ప్రస్తుతం రాజధానిలో పనులు ప్రారంభమయినట్లు మంత్రి తెలిపారు...మొత్తం 68 పనులకు సంబంధించి 42360 కోట్ల విలువైన పనులకు టెండర్లు పూర్తయ్యాయి...ఈ పనులన్నీ ఇప్పటికే ప్రారంభం అయ్యాయి.. .నిర్మాణానికి సంబంధించి అవసరమైన గ్రావెల్ కోసం గనుల శాఖ 851 ఎకరాలు సీఆర్డీయే కు కేటాయించిందన్నారు మంత్రి నారాయణ...గతంలో అనంతవరం కొండను సీఆర్డీయే కు కేటాయించారని...అయితే గత ప్రభుత్వంలో 8 మీటర్ల లోతు వరకూ తవ్వేశారని అన్నారు...అయితే డ్రోన్ సర్వే ద్వారా ఎంత లోతు వరకూ తవ్వారనే దానిపై స్పష్టత తీసుకుంటామన్నారు...ఇక్కడ ఖాళీగా ఉన్న భూమిని కూడా ఏదొక అవసరానికి ఉపయోగించాలని చూస్తున్నామన్నారు... రాజధాని అమరావతి నిర్మాణ పనులు ఇప్పుడిప్పుడే ఊపందుకుంటున్నాయన్నారు మంత్రి నారాయణ...ఒక నిర్ధిష్ట కాలపరిమితితో పనులు పూర్తి చేసేలా ముందుకెళ్తు న్నామన్నారు...ఏడాదిలో అధికారుల నివాస భవనాలు పూర్తి చేస్తామ న్నారు...ఏడాదిన్నరలో ట్రంక్ రోడ్లు,రెండున్నరేళ్లలో లేఅవుట్ రోడ్లు,మూడేళ్లలో ఐకానిక్ భవనాలు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు.

# మైనార్టీలను మభ్యపెట్టి మోసం చేయాలంటే కుదరదు

- వక్ఫ్ సవరణ చట్టంపై వైసీపీ ఎంపీలు లోక్‌సభలో వ్యతిరేకించి రాజ్యసభలో మద్దతుగా ఓటు వేశారు
- ఇప్పుడు సిగ్గు లేకుండా వక్ఫ్ బిల్లుపై వైసీపీ సుప్రీంకోర్టుకు వెళ్లి ముస్లింలను మోసం చేస్తున్నాడు
- ముస్లిం సమాజం కోసం జగన్ రెడ్డి చేసిన ఒక్క మంచి పని లేదు
- చంద్రబాబు ముస్లిం సమాజం కోసం అండగా ఉన్నారు
- వక్ఫ్ భూములను కాపాడేందుకు చంద్రబాబు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేస్తున్న డ్రామాలు, నాటకాలను రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసని... ఏదో మభ్య పెట్టి మోసం చేయాలంటే రాష్ట్ర ప్రజలు సహించరని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. వక్ఫ్ సవరణ చట్టంపై జగన్మోహన్ రెడ్డి, వాళ్ల ఎంపీలు లోక్ సభలో వ్యతిరేకించి... రాజ్యసభలో బిల్లుకు అనుకూలంగా ఓటు వేశారు. ఓటింగ్ అనంతరం జగన్ రెడ్డి పార్టీ ఎంపీలకు విప్ జారీ చేసింది. రాజ్యసభలో వక్ఫ్ బిల్లుకు మద్దతు ఇవ్వకముందే విప్ జారీ చేస్తారు.. కానీ ఎంపీలు ఓటు వేసిన తర్వాత విప్ జారీ చేసి మైనార్టీలను మోసం చేశాడు. గతంలో ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు అవసరం లేకున్నా సీఏఏ, ట్రిపుల్ తలాక్, ఆర్టికల్ 370 వంటి మైనార్టీ వ్యతిరేక బిల్లులకు వైసీపీ సంపూర్ణ మద్దతు ఇచ్చింది.

ఈరోజు లోక్ సభలో ఒక డ్రామా, రాజ్యసభలో మరో డ్రామా ఆడారు. ఈ రోజు సిగ్గులేకుండా మళ్లీ సుప్రీంకోర్టుకు వెళ్లి పిటిషన్ వేశారు. ముస్లిం సమాజంపై జగన్ రెడ్డికి చిత్తశుద్ధి లేదు. గత వైసీపీ ఐదేళ్ల పాలనాకాలంలో మైనార్టీలను అనేక మందిని హత్య చేశారు. వారిపై దాడులకు దెగబడ్డారు. ఒక్క రోజుకు కూడా బయటికి వచ్చి విచారం వ్యక్తం చేయలేదు. దాడులు చేసిన వారిని అరెస్ట్ చేయలేదు. ఈ రోజు 11 సీట్లు ఇచ్చి ఇంట్లో కూర్చోబెడితే ముస్లింలపై డ్రామాలు ఆడుతున్నారు. హైదరాబాద్ లోని సాక్షి ఆఫీస్, జగన్ మామ రవీంద్రనాథ్ రెడ్డి థియేటర్ వక్ఫ్ భూముల్లో ఉంది. మీ తండ్రి ల్యాంకో హిల్స్ ను ఎందుకు అమ్మేశారు. ముస్లింలను మభ్యపెట్టాలని జగన్ రెడ్డి చూస్తున్నారు. ముస్లింలు జగన్ రెడ్డిని నమ్మే పరిస్థితిలో లేరు. నేడు సీఎం చంద్రబాబు ముస్లింలకు అండగా ఉన్నారు. మైనార్టీల కోసం నిలబడి వారి అభివృఎద్ధి, సంక్షేమం కోసం చంద్రబాబు కృఎషి చేస్తున్నారు.

రాష్ట్రంలో వక్ఫ్ భూములను కాపాడే బాధ్యత చంద్రబాబు తీసుకున్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం నిరసన వ్యక్తం చేసే హక్కు అందరికీ ఉంది. దాన్ని మేం తప్పు బట్టడం లేదు. జగన్ రెడ్డిని గతంలో కూడా చీ కొట్టారు. ఇప్పుడు డ్రామాలు ఆడి అధికారంలోకి రావాలని చూస్తున్నారు. అది జరగని పని అని జగన్ రెడ్డి గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు.

## మతకలహాలు సృష్టించాలన్నదే
# వైసీపీ కుట్ర



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మత కలహాలు సృఎష్టించడమే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుట్రలు పన్నుతోందని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు కుయుక్తులకు దిగుతోందని ఆమె స్పష్టం చేశారు. అందులో భాగంగానే పాస్టర్ ప్రవీణ్ ప్రమాదంలో మృఎతి చెందినా హత్యగా చిత్రీకరించేందుకు తప్పుడు ప్రచారం చేశారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంపై బురదజల్లేందుకు నిత్యం విప్రచారం చేస్తున్నారన్నారు. గతంలో పింక్ డైమండ్‌పైనా ఇలాగే దుష్ప్రచారం చేసిన విషయాన్ని హోంమంత్రి అనిత ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ స్వయంగా పింక్ డైమండ్ లేదని తేల్చి చెప్పినా విప్రచారం చేశారని హోంమంత్రి పేర్కొన్నారు. ఇటీవల నరసన్నపేటలోని ఆలయ సమీపంలో జీసస్ వాక్యాలు రాయించడం..చర్చి దగ్గర జై శ్రీరామ్ అని రాయించడం వైసీపీ కుట్రే అన్నారు.తిరుమల అనేది పవిత్ర స్థలం..సున్నితమైన అంశమైనందున వైఎస్ఆర్సీపీ నాయకులు టీటీడీ కేంద్రంగా విష ప్రచారాలు చేస్తున్నారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్‌గా గతంలో పనిచేసిన వ్యక్తి అయి ఉండి కూడా రాజకీయాలు చేస్తుండడం దుర్మార్గమన్నారు. టీటీడీ, గోశాలపై ఈవో శ్యామలారావు నిజాలు వెల్లడించారన్నారు. టీటీడీపై బురదజల్లి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలనే ప్రయత్నాలు సాగనివ్వబోమన్నారు. తిరుపతి లడ్డూ విషయంలో సిట్ విచారణ పూర్తి చేస్తామన్నారు. నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. తప్పు చేసిన వారు తప్పించుకోలేరు..శిక్ష అనుభవించక తప్పదని హోంమంత్రి తెలిపారు. అనంతపురం హెలికాప్టర్ ఘటనపైనా అలాగే అబద్ధాలు చెప్పి అసత్య కథనాలు రాశారని హోంమంత్రి స్పష్టం చేశారు. 1100 మందితో జగన్ మోహన్ రెడ్డికి భద్రత కల్పించామని తాను చెబితే బలగాల మోహరింపు అని సాక్షి రాసిన ఉదంతాన్ని ఉదహరించారు. జగన్ లాంటి ఒక క్రిమినల్ రాజకీయాల్లో ఉంటే ఎలా ఉంటుందనడానికి జరుగుతున్న పరిణామాలే నిదర్శనన్నారు. జగన్ గ్యాంగ్ అరాచకాలను ఎదుర్కొని నిజాలు ప్రజల ముందుంచేందుకు అప్రమత్తంగా ఉన్నామన్నారు. ఫ్యాక్షన్, నక్సలైట్ల సమస్యను ప్రక్షాళన చేసిన చంద్రబాబునాయుడుకు మతఘర్షణలు అణచం పెద్ద విషయం కాదని హోంమంత్రి అనిత అన్నారు. షెడ్యూల్డ్ కులాల ఉపవర్గీకరణను మంత్రి మండలి ఆమోదించినట్లు హోంమంత్రి అనిత వెల్లడించారు. సమాన, స్వేచ్ఛ హక్కులు, అవకాశాలను కల్పించమే ప్రభుత్వం లక్ష్యమన్నారు. రెల్లి కులస్థులకు కూడా ఒక శాతం రిజర్వేషన్ కల్పించినట్లు పేర్కొన్నారు. అన్ని ఉపకులాలకు సమాన అవకాశాలు కల్పించడం కోసం 2011 జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కొత్త జనాభా లెక్కలు వస్తే తదనుగుణంగా నిర్ణయం తీసుకుంటామన్నారు. పవన్ కళ్యాణ్ పర్యటన వల్ల విద్యార్థులు జేఈఈ మెయిన్స్ హాజరుకాలేకపోవడం అన్నది ఆరోపణ మాత్రమేనని మరోసారి హోంమంత్రి అనిత మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. విద్యార్థుల సెల్ ఫోన్‌లను ట్రాక్ చేసి, టవర్ డంప్ తో వాస్తవాలను ఆధారాలతో సహా విశాఖ సీపీ బాగ్చీ తేల్చారన్నారు. ఎక్కడ ఏ నేరం జరిగినా గంటల్లోనే నిందితులను పట్టుకుంటున్నట్లు హోంమంత్రి స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే నేరాలు పెరగలేదని , పైగా టెక్నాలజీ సాయంతో నేరస్తులను పట్టుకునే సమయం చాలా తగ్గిందన్నారు.

## నాటక రంగంలో అత్యుత్తమ సేవలకు గాను
# కందుకూరి పురస్కారాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏప్రిల్ 16వ తేదీన ప్రముఖ రచయిత, సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం పంతులు గారి 177వ జయంతిని పురస్కరించుకొని నిర్వహించుకునే తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో ముగ్గురికి కందుకూరి ప్రతిష్టాత్మక రంగస్థల పురస్కారం మరియు 26 జిల్లాలకు గానూ జిల్లా స్థాయిలో 107 మంది ప్రతిభ గల నాటక రంగ కళాకారులు, సాంకేతిక నిపుణులకు కందుకూరి విశిష్ట పురస్కారాలను అందిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాటక, సినీ రచయిత డాబుర్రా సాయి మాధవ్ ఛైర్మన్ గా 11 మంది నాటక రంగ ప్రముఖులతో నియమించిన ఎంపిక కమిటీ ఈ మేరకు పురస్కార గ్రహీతలను పారదర్శకంగా ఎంపిక చేసిందన్నారు. నాటక రంగంలో కృఎషి చేసిన వారికి రాష్ట్రస్థాయిలో కందుకూరి ప్రతిష్ఠాత్మక రంగస్థల పురస్కారంతో పాటు లక్ష రూపాయల నగదు, జిల్లా స్థాయిలో ఎంపికైన వారికి కందుకూరి విశిష్ట పురస్కారంతో పాటు రూ. 10 వేల నగదును ఏప్రిల్ 16న సాయంత్రం 6 గం.లకు విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో అందించనున్నామన్నారు. కళా, నాటక రంగాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టీవీ మరియు నాటక రంగ అభివృఎద్ధి సంస్థ ఆధ్వర్యంలో తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రకటనలో పేర్కొన్నారు. కళాకారులు, నాటకరంగ ప్రముఖులు, సాంకేతిక నిపుణులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అని వెల్లడించారు.

## వివేకా హత్య కేసులో ఉదయ కుమార్ రెడ్డికి
# సుప్రీంకోర్టు నోటీసులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత వైఎస్ వివేకా హత్య కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అత్యున్నత న్యాయస్థానం ఈ కేసును విచారిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంగళవారం వైఎస్ సునీత సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉదయ్ కుమార్ రెడ్డి ప్రస్తుతం బెయిల్ పై బయట ఉన్నారని, ఆయన బెయిల్ ను రద్దు చేయాలని సునీత కోరారు. ఈ పిటిషన్ ను విచారణకు స్వీకరించిన సీజేఐ ధర్మాసనం.. వివేకా హత్యతో ఉదయ్ కుమార్ రెడ్డికి సంబంధం ఏంటని ప్రశ్నించింది.సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా అడిగిన ప్రశ్నకు సునీత తరపు లాయర్లు బదులిస్తూ.. వివేకా చనిపోయిన తర్వాత జరిగిన నాటకీయ పరిణామాల్లో ఉదయ్ కుమార్ రెడ్డి పాత్ర ఉందన్నారు. వివేకా మరణాన్ని గుండెపోటుగా చిత్రీకరించేందుకు ప్రయత్నించిన వ్యక్తుల్లో ఆయన ఒకరని చెప్పారు. దీంతో ఉదయ్ కుమార్ రెడ్డికి సుప్రీంకోర్టు ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. గతంలో దాఖలైన బెయిల్ రద్దు పిటిషన్లతో కలిపి ఈ పిటిషన్ ను విచారిస్తామని తెలిపింది. అనంతరం వివేకా హత్య కేసు విచారణను వాయిదా వేసింది.2019 లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు.. మార్చి 15న పులివెందులలోని తన నివాసంలో వైఎస్ వివేకానంద రెడ్డి హత్యకు గురయ్యారు. తొలుత గుండెపోటుతో వివేకా చనిపోయారని ప్రచారం జరిగింది. అయితే, పోస్ట్ మార్టం నివేదికలో గొడ్డలిపోట్ల వల్లే వివేకా చనిపోయారని తేలింది. వివేకా శరీరంపై ఏడు చోట్ల గొడ్డలి గాయాలు ఉన్నాయని వైద్యులు తెలిపారు.

## జస్టిస్ రాజీవ్ రంజన్ మిశ్రా
# కమిషన్ గడువు పొడగింపు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపిలో ఎస్సీ వర్గీకరణ కోసం ఎస్సీ ఉపకులాల్లో స్థితిగతులు అధ్యయనం చేసి ప్రభుత్వానికి సిఫార్సులు ఇవ్వడం కోసం నియమించిన వన్ మ్యాన్ కమిషన్ జస్టిస్ రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ గడువును పెంచింది. ఈ మేరకు ప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీ చేసింది.. ఈ కమిషన్ గడువును ఈ మే 10 వ తేదీ వరకు పొడిగించినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు.

సూర్య
features@suryaa.com
కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
హైదరాబాద్
బుధవారం
16 ఏప్రియల్ 2025




# భారత్ అమ్ముల పొదిలో లేజర్ అస్త్రం

## శత్రు దేశాల డ్రోన్లు, క్షిపణులలో ఛేదనలో కచ్చితత్వం

## లేజర్ వెపన్ వినియోగానికి అడ్వాన్స్డ్ వెపన్స్

## వణుకుతున్న చైనా, పాక్ లు

**ఇండియాతో.. ఇప్పుడంత ఈజీ కాదు. ఏళ్లు గడుస్తున్నకొద్దీ.. భారత్ అధునాతన ఆయుధాలని సమకూర్చుకుంటోంది. మరింత శత్రుదుర్భేద్యంగా తయారవుతోంది. ఇప్పటికే ఎన్నో అడ్వాన్స్డ్ వెపన్స్ని తన అమ్ములపొదిలో చేర్చుకున్న భారత్.. కొత్తగా మరో అధునాతన అస్త్రాన్ని ప్రయోగించింది. దేశంలో తొలిసారి.. లేజర్ డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్ని విజయవంతంగా టెస్ట్ చేసింది డీఆర్డీవో. అసలు.. ఇదెలా పనిచేస్తుంది? దీని వల్ల కలిగే ప్రయోజనమేంటి? మరిన్ని వివరాలలోకి వెళితే....**



భారత రక్షణ రంగం మరింత బలోపేతమవుతోంది. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన లేజర్ %ణ.జు.ఔ% వ్యవస్థలు కలిగిన అతి కొద్ది దేశాల సరసన భారత్ చేరింది. డ్రోన్లను ధ్వంసం చేసే లేజర్ డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్ ప్రయోగం విజయవంతం కావడంతో.. భారత్ ఈ ఘనత సాధించింది. కర్నూలు జిల్లాలోని రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ ఈ ప్రయోగానికి వేదికైంది

### అధునాతన ఫ్యూచరిస్టిక్ స్టార్ వార్స్ వెపన్

ఈ వెపన్ని.. అధునాతన ఫ్యూచరిస్టిక్ స్టార్ వార్స్గా చెబుతున్నారు. కర్నూలులో ఉన్న నేషనల్ ఓపెన్ ఎయిర్లో.. ఎంకే2ఏ వెపన్ లేజర్ కిరణాలతో.. డ్రోన్ల సమూహాలను, ఫిక్స్డ్ వింగ్ యూఏవీలను ధ్వంసం చేసింది. అదేవిధంగా నిఘా సెన్సార్ వ్యవస్థని కూడా పనిచేయకుండా చేసింది. టెక్నాలజీలో ఇది భారత్ సాధించిన మరో విజయంగా చెప్పొచ్చు. ఈ లేజర్ కిరణాలను అత్యంత శక్తిమంతమైనవి. ఎలాంటి డ్రోన్లనైనా ధ్వంసం చేయగలవని డీఆర్డీవో తెలిపింది. మొత్తానికి.. వెహికల్ మౌంటెండ్ లేజర్ ఎనర్జీ డైరెక్టెడ్ వెపన్ ల్యాండ్ వెర్షన్ ప్రయోగం విజయవంతం అయింది. ఈ అడ్వాన్స్డ్ సిస్టమ్.. భారత సైనిక దళాలకు గేమ్ ఛేంజర్గా మారనుంది.

### డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్ వ్యవస్థలున్న దేశాల సరసన భారత్

డీఆర్డీవో చేసిన లేజర్ వెపన్ ప్రయోగం సక్సెస్ అవడంతో.. ప్రపంచవ్యాప్తంగా అత్యంత శక్తిమంతమైన డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్ వ్యవస్థలు ఉన్న అతికొద్ది దేశాల సరసన భారత్ కూడా చేరినట్లయింది. ప్రయోగానికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్గా మారింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో.. ఈ తరహా అధునాత టెక్నాలజీ కలిగిన అరుదైన దేశాల జాబితాలో భారత్ కూడా చేరింది.

## మెరుపు వేగం!

దేశీయంగా రూపొందించిన ఎంకే-2(ఏ) డీఈడబ్ల్యూ లేజర్ అస్త్రం.. సుదూర లక్ష్యాలను కూడా మెరుపు వేగంతో సమర్థవంతంగా ఛేదించగలదని డీఆర్డీవో తెలిపింది. అదేవిధంగా డ్రోన్ల సమూహాలను, శత్రు నిఘా సెన్సార్లకు కూడా అడ్డుకట్ట వేయనుందని పేర్కొంది. ఇది మెరుపు వేగం, ఖచ్చితత్వంతో కేవలం సెకన్ల వ్యవధిలోనే లక్ష్యాలను చేరుకునే సామ-ర్థ్యం ఉంది. ఈ అస్త్రం రూపకల్పనలో డీఆర్డీవోకు చెందిన సెంటర్ ఫర్ హైఎనర్జీ సిస్టమ్స్ అండ్ సైన్సెస్ (చెస్) హైదరాబాద్, ఎల్ఆర్డీఈ, ఐఆర్డీఈ, డీఎల్ఆర్ఎల్ సహా వివిధ విద్యాసంస్థలు, పరిశ్రమలు భాగస్వామ్యం పంచుకున్నాయి. ఈ ఆయుధ వ్యవస్థతో మందుగుండు సామగ్రి వినియోగం సాధ్యమైనంత వరకు తగ్గుతుంది.



### అమెరికా, రష్యా, చైనా దగ్గర లేజర్ ఆయుధాలు

ఇప్పటివరకు ఇలాంటి వ్యవస్థను ప్రదర్శించిన దేశాల్లో.. అమెరికా, రష్యా, చైనా ఉన్నాయి. ఇజ్రాయెల్ కూడా ఇదే తరహా ప్రయత్నాలు చేస్తోంది. ఆ లెక్కన.. భారత్ టాప్-5 దేశాల సరసన చేరినట్లయింది. ఈ కొత్త టెక్నాలజీ.. మన ఎయిర్ డిఫెన్స్ దళాన్ని మరింత పటిష్టం చేస్తుంది. ఈ లేజర్ వెపన్.. మనకు స్టార్ వార్స్ కెపాసిటీని అందిస్తుందని డీఆర్డీవో వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రయోగం.. స్టార్ వార్స్ టెక్నాలజీలో ఒకటి మాత్రమేనని తెలిపారు.

### దేశీయంగా తయారైన ఎంకే-2ఏ డీఈడబ్ల్యూ లేజర్ అస్త్రం

దేశీయంగా తయారుచేసిన ఈ ఎంకే-2ఏ డీఈడబ్ల్యూ లేజర్ అస్త్రం.. సుదూర లక్ష్యాలను సైతం మెరుపువేగంతో సమర్థవంతంగా ఛేదించగలదు. అదేవిధంగా.. డ్రోన్ల సమూహాలు, శత్రు దేశాల నిఘా సెన్సార్లకు కూడా అడ్డుకట్ట వేయగలదు. ఇది.. మెరుపు వేగం, కచ్చితత్వంతో కేవలం.. కొన్ని సెకన్ల వ్యవధిలోనే.. టార్గెట్లను ఛేదిస్తుందని చెబుతున్నారు.

### సెంటర్ ఫర్ హైఎనర్జీ సిస్టమ్స్ అండ్ సైన్సెస్

ఈ లేజర్ వెపన్ రూపకల్పనలో.. డీఆర్డీవోకు చెందిన సెంటర్ ఫర్ హైఎనర్జీ సిస్టమ్స్ అండ్ సైన్సెస్, ఎల్ఆర్డీఈ, ఐఆర్డీఈ, డీఎల్ఆర్ఎల్ సహా వివిధ విద్యాసంస్థలు, పరిశ్రమలు భాగస్వామ్యం పంచుకున్నాయి. ఈ అడ్వాన్స్డ్ టెక్నాలజీ వెపన్ సిస్టమ్తో.. మందుగుండు సామాగ్రి వినియోగం సాధ్యమైనంత వరకు తగ్గుతుంది. ఈ లేజర్ అస్త్రం ఎంకే-2ఏ డీఈడబ్ల్యూ.. రాడార్, ఎలక్ట్రో ఆప్టిక్ వ్యవస్థ ద్వారా టార్గెట్లను గుర్తిస్తుంది.



### కాంతివేగంతో దూసుకెళ్లి టార్గెట్లను ధ్వంసం చేసే వ్యవస్థ

ఆ వెంటనే.. కాంతివేగంతో దూసుకెళ్లి 30 కిలోవాట్స్ సామర్థ్యంతో కూడిన లేజర్ కిరణాలను ప్రయోగించి.. లక్ష్యాలను ధ్వంసం చేస్తుంది. శత్రు డ్రోన్ల స్ట్రక్చర్ని నాశనం చేయడంతో పాటు వార్హెడ్ను విధ్వంసం చేస్తుంది. మానవ రహిత వైమానిక వ్యవస్థలు విస్తరిస్తున్న ఈ కాలంలో.. వివిధ దేశాలు డ్రోన్ ఆధారిత యుద్ధాలకు సిద్ధమవుతున్నాయి. ఈ క్రమంలో లేజర్ అస్త్రం ప్రాధాన్యత సంతరించుకుంది.

### అత్యాధునిక ఆయుధాలపై ఆధారపడాల్సిన అవసరం లేదు!

ఈ అడ్వాన్స్డ్ లేజర్ టెక్నాలజీ వెపన్.. యుద్ధ సమయాల్లో వినియోగించే అత్యాధునిక ఆయుధాలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గిస్తుంది. అదేవిధంగా.. మందుగుండు సామాగ్రి వినియోగం తగ్గుతుంది. విప్లవాత్మక మార్పులతో కూడిన వ్యవస్థను అందుబాటులోకి తెస్తుంది. ముఖ్యంగా.. యుద్ధం కారణంగా తలెత్తే ఇతర నష్టాలను నివారించే అవకాశం ఉంది. తక్కువ ఖర్చుతోనే.. మిసైల్ డిఫెన్స్ సిస్టమ్ని భర్తీ చేస్తుంది. ప్రధానంగా.. మిసైళ్లు, డ్రోన్ల ద్వారా పొంచి ఉన్న ముప్పును.. అత్యంత కచ్చితత్వంతో అడ్డుకునే కెపాసిటీ.. ఈ డీఈడబ్ల్యూ వ్యవస్థకు ఉంది.

### ఎలా పనిచేస్తుంది?

లేజర్ అస్త్రం ఎంకే-2(ఏ) డీఈడబ్ల్యూ.. రాడార్ లేదా అంతర్నిర్మితమైన ఎలక్ట్రో ఆప్టిక్ (ఈవో) వ్యవస్థ ద్వారా లక్ష్యాలను గుర్తిస్తుంది. ఆ వెంటనే కాంతి వేగంతో దూసుకుపోయి.. 30 కిలో వాట్స్ సామర్థ్యంతో కూడిన లేజర్ పుంజాలను ప్రయోగించడం ద్వారా లక్ష్యాలను ధ్వంసం చేస్తుంది. శత్రు డ్రోన్ల స్ట్రక్చర్ను నాశనం చేయడంతోపాటు వార్హెడ్ను విధ్వంసం చేస్తుంది. మానవ రహిత వైమానిక వ్యవస్థలు విస్తరిస్తున్న నేపథ్యంలో ఆయా దేశాలు డ్రోన్ ఆధారిత యుద్ధాలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో లేజర్ అస్త్రం ప్రాధాన్యం సంతరించుకుంది.

## శత్రు దేశాల డ్రోన్లు, క్షిపణులని కూల్చే టెక్నాలజీ

భారత సైన్యం అత్యాధునిక ఆయుధ వ్యవస్థని సమకూర్చుకుంటోంది. దేశంలో తొలిసారి లేజర్ డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్ ఎంకే-2ఏని.. డీఆర్డీవో సక్సెస్ఫుల్గా పరీక్షించింది. ఇది.. శత్రు దేశాల డ్రోన్లు, క్షిపణుల లాంటి టార్గెట్లను కచ్చితత్వంతో ఛేదిస్తుంది. 30 కిలోవాట్ల లేజర్ కిరణాలతో.. క్షణాల్లో ధ్వంసం చేయగలిగే సామర్థ్యం కలిగి ఉంది. త్వరలోనే.. లేజర్తో పనిచేసే ఈ కొత్త టెక్నాలజీ కలిగిన ఆయుధం.. భారత సైన్యం అమ్ములపొదిలో చేరనుంది. ఈ లేజర్ ఎనర్జీ ఆధారిత ఎంకే2 ఆయుధాన్ని.. డీఆర్డీవో ఏపీలోని కర్నూలులో టెస్ట్ చేసింది.





## డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్ అభివృద్ధిలో ఇది తొలి అడుగు

ప్రస్తుతం ఇజ్రాయిల్ కూడా ఇదే తరహా టెక్నాలజీతో వెపన్స్ తయారు చేసే పనిలో ఉంది. డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్ అభివృద్ధిలో ఇది మొదటి అడుగు మాత్రమే. మన డీఆర్డీవో కూడా ఇంకా చాలా టార్గెట్లను నిర్దేశించుకుంది. హై ఎనర్జీ సిస్టమ్తో.. అత్యధిక పవర్ కలిగిన మైక్రోవేవ్స్, ఎలక్ట్రానిక్ మ్యాగ్నటిక్ ఆయుధాలను తయారుచేసేందుకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే మనకు ఉన్న అనేక రకాలైన టెక్నాలజీతో.. స్టార్ వార్స్ లాంటి శక్తిమంతమైన సామర్థ్యాలను కలిగిన ఆయుధాలను తీసుకొచ్చే అవకాశం ఉంది.



## కోల్‌కతా నైట్ రైడర్స్‌పై

# పంజాబ్ విజయం

## 16 పరుగుల తేడాతో అనూహ్య గెలుపు





చండీగఢ్: ఐపీఎల్ 2025లో భాగంగా కోల్‌కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 16 పరుగుల తేడాతో సంచలన విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ 15.3 ఓవర్లలో 111 పరుగులకు ఆలౌటైంది. ఈ స్వల్ప లక్ష్యఛేదనలో కోల్‌కతా ఘోరంగా తడబడి 15.1 ఓవర్లలో 95 పరుగులకే ఆలౌటైంది. కేకేఆర్ బ్యాటర్లలో అంగ్‌క్రిష్ రఘువంశీ (37) టాప్ స్కోరర్. రహానె (17), ఆండ్రీ రస్సెల్ (17) పరుగులు చేశారు. సునాయసంగా విజయం సాధించేలా కనిపించిన కోల్‌కతాను యుజ్వేంద్ర చాహల్ (4/28) దెబ్బకొట్టాడు. మార్కో యాన్సెన్ (3/17) కూడా బంతితో మెరిశాడు. మ్యాక్స్‌వెల్, అర్ష్‌దీప్, బార్ట్‌లెట్ తలో వికెట్ పడగొట్టారు.

**చాహల్ చమక్**

లక్ష్యఛేదనకు దిగిన కోల్‌కతాకు ఆరంభంలోనే షాక్ తగిలింది. సునీల్ నరైన్ (5)ని యాన్సెన్ బౌల్డ్ చేశాడు. డికాక్ (2)ని బార్ట్‌లెట్ వెనక్కి పంపాడు. తర్వాత రహానె, రఘువంశీ ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టారు. బార్ట్‌లెట్ వేసిన ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లో రహానె ఒక సిక్స్ కొట్టగా.. రఘువంశీ సిక్స్, ఫోర్ బాదాడు. ఈ క్రమంలో కోల్‌కతా 7 ఓవర్లు ముగిసేసరికి 60/2తో నిలిచి సునాయసంగా గెలిచే కనిపించింది. కానీ, యుజ్వేంద్ర చాహల్ బంతి అందుకోవడంతో కోల్‌కతా ఇన్నింగ్స్ ఒక్కసారిగా



కుదుపునకు లోనైంది. క్రీజులో కుదురుకున్న రహానె, రఘువంశీని వరుస ఓవర్లలో పెవిలియన్‌కు పంపాడు. రహానె వికెట్ల ముందు దొరికిపోగా.. రఘువంశీ బార్ట్‌లెట్‌కు చిక్కాడు. తర్వాత వచ్చిన వెంకటేశ్ అయ్యర్ (7) మ్యాక్స్‌వెల్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. అనంతరం చాహల్ వరుస బంతుల్లో రింకు సింగ్ (2), రమణ్‌దీప్ సింగ్ (0)ని ఔట్ చేశాడు. రింకు స్టంపౌట్ కాగా.. రమణ్‌దీప్ స్లిప్‌లో శ్రేయస్‌కు చిక్కాడు. కాసేపటికే హర్షిత్ రాణా (3)ను యాన్సెన్ వెనక్కి పంపాడు. దీంతో కోల్‌కతా 13 ఓవర్లకు 79/8తో నిలిచింది.

అయితే, రస్సెల్ క్రీజులో ఉండటంతో కోల్‌కతా శిబిరంలో గెలుపు ఆశలు సజీవంగా ఉన్నాయి. చాహల్ వేసిన 14 ఓవర్‌లో రస్సెల్ రెండు సిక్స్‌లు, ఫోర్ కొట్టాడు. అర్ష్‌దీప్ వేసిన 15 ఓవర్‌లో తొలి ఐదు బంతులకు పరుగులు చేయలేకపోయిన వైభవ్ అరోరా (0).. చివరి బంతికి జోష్ ఇంగ్లిస్‌కు క్యాచ్ ఇవ్వడంతో కోల్‌కతా తొమ్మిదో వికెట్ కోల్పోయింది. మార్కో యాన్సెన్ బౌలింగ్‌లో రస్సెల్ చివరి వికెట్‌గా వెనుదిరిగాడు. బ్యాట్‌కు తగిలిన బంతి ఇన్‌సైడ్ ఎడ్జ్ అయి స్టంప్స్‌ను తాకడంతో పంజాబ్ ఆటగాళ్లు సంబరాల్లో మునిగితేలారు.

టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ 15.3 ఓవర్లలో 111 పరుగులకు ఆలౌట్ అయింది. ప్రభ్‌సిమ్రన్ సింగ్ (30), ప్రియాంశ్ (22) మినహా మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు. కోల్‌కతా బౌలర్లలో హర్షిత్ రాణా 3, వరుణ్ చక్రవర్తి 2, సునీల్ నరైన్ 2, అన్రిచ్ నోకియా, వైభవ్ చెరో వికెట్ తీశారు.

పంజాబ్ కింగ్స్ సరికొత్త చరిత్ర..

112 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని డిఫెండ్ చేసుకున్న పంజాబ్ కింగ్స్ సరికొత్త చరిత్ర సృష్టించింది. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే అత్యల్ప టార్గెట్‌ను కాపాడుకున్న తొలి జట్టుగా పంజాబ్ కింగ్స్ రికార్డులకెక్కింది. ఇంతకుముందు ఈ రికార్డు చెన్నై సూపర్ కింగ్స్ పేరిట ఉండేది. 2009 సీజన్‌లో సీఎస్‌కే 116 పరుగుల స్కోర్‌ను డిఫెండ్ చేసుకుంది. తాజా మ్యాచ్‌తో సీఎస్‌కే ఆల్‌టైమ్ రికార్డును పంజాబ్ బ్రేక్ చేసింది.

ఐపీఎల్లో డిఫెండ్ చేసుకున్న అత్యల్ప స్కోర్లు..

111 – పంజాబ్ కింగ్స్ vs కేకేఆర్, ముల్లన్‌పూర్, 2025
116/9 – సీఎస్‌కే vs పంజాబ్ కింగ్స్, దర్బన్, 2009
118 – ఎస్ఆర్‌హెచ్ vs ముంబై ఇండియన్స్, ముంబై , 2018
119/8 – పంజాబ్ vs ముంబై ఇండియన్స్, దర్బన్, 2009
119/8 – ఎస్ఆర్‌హెచ్ vs పుణే వారియర్స్, పూణే, 2013





సూర్య
హైదరాబాద్
బుధవారం
16 ఏప్రిల్ 2025



suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

# హిట్3 లో వైలెన్స్ పూనకాలే- నాని

నేచురల్ స్టార్ నాని తన అప్ కమింగ్ హిట్: ది 3rd కేస్‌లో మోస్ట్ ఇంటెన్స్ అండ్ వైలెంట్ అవతార్‌లో కనిపించను న్నారు. ఈ సినిమా గ్లింప్స్, టీజర్, పాటలు, ఇతర ప్రమోష నల్ కంటెంట్ ట్రెమండస్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని, నాని యునాని మస్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మించారు. HIT: ది 3rd కేస్ మే 1న థియేటర్లలో విడుదల కానుంది. ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్ వైజాగ్ సంగమ్ థియేటర్‌లో భారీగా తరలివచ్చిన అభిమానులు సమక్షంలో లాంచ్ చేశారు. అనంతరం హైదరాబాద్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ.. పొద్దున్న వైజాగ్‌లో ట్రైలర్ లాంచ్ చేసాం. ట్రైలర్ రిలీజ్ అయినప్పటి నుంచి నా ఫోన్ మెసేజ్‌లతో ఫుల్ అయింది. ట్రైలర్‌కి వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్ ఇది. చాలా ఆనందాన్నిచ్చింది. గత కొన్ని రోజులుగా మా టీమ్ అంతా చాలా కష్టపడ్డారు. ఈ మధ్యకాలంలో లాస్ట్ మినిట్ లో ట్రైలర్స్ ఇస్తున్నారు. ఇంతకుముందు 20 రోజులు ముందు ట్రైలర్ వచ్చేది. ఆ నోస్టాల్జిజియా ఫీలింగ్ మళ్లీ ఇద్దామని ట్రైలర్‌ని ముందుగానే రిలీజ్ చేసాము. ట్రైలర్ కోసం టీం అంత డే అండ్ నైట్ పనిచేసింది. ట్రైలర్ కి వస్తున్న రెస్పాన్స్ కారణం శైలేష్ అండ్ టీం. వారందరికీ థాంక్యూ' అన్నారు. డైరెక్టర్ శైలేష్ కొలను మాట్లాడుతూ.. ట్రైలర్ చూశారు. యూనిక్‌గా క్రియేట్ చేసాము. నాతో కలిసి ఈ సినిమా చేసిన నా టీమ్ అందరికీ థాంక్యూ సో మచ్' అన్నారు.





# "భరత్ అనే నేను" రీ రిలీజ్

రాజకీయాలు ఎలా ఉండాలి? ఎలా ఉండకూడదు? అన్న సందేశాన్ని ఆవిష్కరిస్తూ, దానికి చక్కటి ఫ్యామిలీ డ్రామా, ప్రేమ, వినోదం వాటి అంశాలను మేళవించి రూపొందించిన "భరత్ అనే నేను" చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో వేరుగా చెప్పనక్కరలేదు. సూపర్ స్టార్ మహేష్ బాబు కథానాయకుడిగా తన పాత్రకు ప్రాణ ప్రతిష్ట చేయగా, అందాల భామ కైరా అద్వాణీ జోడీగా నటించింది. కొరటాల శివ దర్శకత్వంలో డీవీవీ దానయ్య నిర్మించిన ఈ చిత్రం 2018 ఏప్రిల్ 20న ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. సరిగ్గా ఏడేళ్ల కిందట ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన ఈ చిత్రం ఈ నెల 26న ప్రపంచవ్యాప్తంగా రీ రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 19న ఉదయం గం.11-11 నిమి. అడ్వాన్స్ బుకింగ్ ఓపెన్ చేస్తున్నారు. కాగా ఈ రీ రిలీజ్‌లో కూడా ఈ చిత్రం అద్భుతమైన ప్రేక్షకుల, అభిమానుల ఆదరణను చూరగొంటుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ఈ చిత్రంలో ముఖ్యమంత్రి పాత్రలో మహేష్ బాబు తన నటనలోని మరో కొత్త కోణాన్ని ఆవిష్కరించారు. నేటి రాజకీయ వ్యవస్థ ఎలా ఉంటోంది, ఎలాంటి రాజకీయ నాయకుల వల్ల వ్యవస్థ ఎలాంటి పరిణామాలకు దారితీస్తోంది అన్న అంశాలను అన్ని తరగతుల ప్రేక్షకులకు అర్థమయ్యేలా చూపించారు. సినిమా ఆద్యంతం అందులో లీనమయ్యేలా చేస్తుంది.

# అరుంధతి, అమ్మోరు లాంటి 'ఓదెల 2'

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. సంపత్ నంది సూపర్ విజన్ లో అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి. మధు నిర్మించిన ఈ చిత్రం



ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. తమన్నా నాగ సాధువుగా, మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రలో కనిపించనున్నారు. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్. సింహ ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా టీజర్ ట్రైలర్ అంచనాలని నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్ళింది. ఈ వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లలో ఒకటిగా ఏప్రిల్ 17న ఓదెల2 థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు శర్వా చీఫ్ గెస్ట్ గా హాజరైన ఈ ప్రీరిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. హీరో శర్వా మాట్లాడుతూ.. కొన్ని కొన్ని సినిమాలు ప్లాన్ చేయాల్సిన అవసరం లేదు. ఆ మంచి వాటంత అదే జరిగిపోతుంది. ఓదెల 2 టీజర్ చూడగానే అరుంధతి, అమ్మోరు సినిమాలు చూసిన ఫీలింగ్ వచ్చింది. ఏదో మ్యాజిక్ జరగబోతుందనే ఫీలింగ్ నాకుంది. సంపత్ నందితో ఏడాదిగా ట్రావెల్ చేస్తున్నాను ఆయన ఒక అడిక్షన్. తమన్నా ఆయనతో నాలుగు సినిమాలు చేశారంటే మామూలు విషయం కాదు. తమన్నాని హీరోయిన్ అని పిలవడం నాకు ఇష్టం లేదు తను వండర్‌ఫుల్ ఆర్టిస్ట్. రెండు దశాబ్దాలుగా హీరోయిన్ గా ఉండడం మామూలు విషయం కాదు. ఒక మాస్ సినిమాకి ఎలా అయితే ఆడియన్స్ వెయిట్ చేస్తారో ఈ సినిమా కోసం ఆడియన్స్ అంతా ఈగర్‌గా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా ఓపెనింగ్స్ అదిరిపోతాయని ఎందుకో నాకు స్ట్రాంగ్ ఫీలింగ్. కొన్ని సినిమాలుకి ఆడియన్స్ డెఫినెట్‌గా చూడాలని ముందే ఫిక్స్ అయిపోతున్నారు. ఓదెల 2 కూడా అలాంటి సినిమానే. ఈ సినిమాకి నేను వెళ్తాను. ఆడియన్స్ కూడా వెళ్దామని ఫిక్స్ అయ్యారని నమ్ముతున్నాను. మధుకి టీమ్ అందరికీ ఆల్ ద వెరీ బెస్ట్. ఈ సినిమా టీజర్ చూడగానే నాకు నచ్చింది సౌందర్ రాజన్ విజువల్స్. మంచి సినిమా చేశారు. బ్లాక్ బస్టర్ కొట్టాలి. ఈ సమ్మర్ కి ఇదే బ్లాక్ బస్టర్ అవుతుందని నా నమ్మకం. విష్ యు ఆల్ ది బెస్ట్'అన్నారు.

## ఎక్సయిట్మెంట్ క్రియేట్ చేసే హై ఎమోషన్ యాక్షన్ మూవీ

# 'అర్జున్ S/O వైజయంతి' - ప్రొడ్యూసర్స్

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఏప్రిల్18న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నిర్మా



తలు అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**అర్జున్ S/O వైజయంతి మూవీ ఎలా స్టార్ట్ అయింది?**

కళ్యాణ్ రామ్‌తో ఒక సినిమా చేయాలనుకున్నాం. ఆయన ఎక్స్‌పిరిమెంటల్ ఫిలిమ్స్ ఎక్కువగా చేస్తున్నారు. ఒక మాస్ కమర్షియల్ సినిమాని ఆయనతో చేయాలని ఈ కథని సిద్ధం చేయించాం. కథ ఆలోచన దగ్గర నుంచి ప్రతిదీ కళ్యాణ్ రామ్ కోసం తయారు చేసినవే. మదర్ క్యారెక్టర్‌ను విజయశాంతి చేయాలని ముందే ఫిక్స్ అయ్యాం. అన్ని ప్లాన్ చేసుకుని చేసిన సినిమా ఇది. మంచి ఎమోషనల్ యాక్షన్ ఫిల్మ్.

**దర్శకుడిగా ప్రదీప్‌ని ఎంపిక చేసుకోడనికి కారణం?**

ప్రదీప్‌తో నేనొక వెబ్ ఫిల్మ్ చేశాను. ఆయనతో నాకు మంచి ఎక్స్‌పీరియన్స్ ఉంది. ఆయన కమర్షియల్ మీటర్ తెలిసిన డైరెక్టర్. ఈ కథకు ఆయన బెటర్ అనిపించింది. హై ఎమోషన్ వున్న ఈ సినిమాని ఆయన అద్భుతంగా తీశారు.

**అశోక్ మీరు 'అలాఎలా' సినిమా చేసి పదేళ్లు అవుతుంది. మళ్లీ ఈ సినిమా చేయడం ఎలా అనిపించింది?**

'అలాఎలా' సినిమా నా ఫ్రెండ్ అనీస్ కోసం చేశాను. అందులో సునీల్ కూడా ఉన్నారు. ఆ సినిమాని సునీల్ నే ప్రమోట్ చేశారు. కళ్యాణ్ నా ఫ్రెండ్. అందరం కలసి ఒక సినిమా చేద్దామని ఈ ప్రాజెక్ట్ చేయడం జరిగింది.

**విజయశాంతి పాత్ర గురించి?**

లేడీ పోలీస్ ఆఫీసర్ అనగానే విజయశాంతి గుర్తుకు వస్తారు. కర్తవ్యం సినిమా స్ఫూర్తితో తీర్చిదిద్దిన పాత్రలో కనిపిస్తారు. ఈ కథని ఆమె ఓకే చేస్తారని మాకు గట్టి నమ్మకం. మా నమ్మకం ప్రకారం ఈ సినిమాని ఆమె ఒప్పుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఇందులో చాలా పవర్ ఫుల్ రోల్ చేశారు.

# ఆసక్తిని పెంచుతున్న శంబాలా మేకింగ్ వీడియో



హీరో ఆది సాయి కుమార్ కెరీర్ డిఫరెంట్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ అవుతోంది. ప్రతి సినిమాలో వైవిధ్యం చూపిస్తూ దూసుకుపోతున్న ఈ హీరో ప్రస్తుతం ఆడియెన్స్‌ను నూతన ప్రపంచంలోకి తీసుకెళ్లే సినిమా చేస్తున్నారు. ఆ సినిమానే శంబాలా. కాల్పనిక ప్రపంచంలో జరిగే అద్భుతమైన ఘట్టాల్ని చూసి ఆడియెన్స్ థ్రిల్ అవుతు న్నారు. ఈ క్రమంలోనే ఆధ్యాత్మిక ప్రపంచంలోకి తీసుకెళ్లేలా 'శంబాల' చిత్రాన్ని పూర్తి చేస్తున్నారు ఆది సాయి కుమార్. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్ పై రాజశేఖర్ అన్నభీమోజు, మహిధర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమాకు 'ఏ-యాడ్ ఇన్ఫినిటిమ్' ఫేమ్ డైరెక్టర్ యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్నారు. ఖర్చులకు ఎక్కడా రాజీ పడకుండా భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో ఆది సాయి కుమార్ సరసన అర్చన అయ్యర్ కథానాయికగా నటి స్తోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుతున్న దర్శకనిర్మాతలు.. ఓ వైపు షూటింగ్ చేస్తూనే మరోవైపు జోరుగా ప్రమోషన్స్ చేస్తున్నారు. ఇప్పటికే శంబాల మూవీ నుంచి విడుదలైన ఫస్ట్ లుక్ మొదలుకొని.. వరుసగా వస్తున్న అన్ని అప్ డేట్స్ సినిమాపై అంచనాలు క్రియేట్ చేశాయి. ఈ క్రమంలోనే తాజాగా శంబాలా మేకింగ్ వీడియో వదిలారు మేకర్స్. టీజర్ లోడింగ్ అంటూ వదిలిన ఈ వీడియోలో సినిమా కోసం చిత్రయూనిట్ ఏ రేంజ్ లో కష్టపడుతోందో చూపిస్తూ ఆసక్తిరేకెత్తించారు.

# అగ్లీ స్టోరీ నుంచి మరో మెలోడీ

నందు, అవికా గోర్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న మూవీ 'అగ్లీ స్టోరీ'. తాజాగా ఈ సినిమా నుంచి 'హే ప్రియతమా' అనే సాంగ్ రిలీజ్ అయ్యింది. ఇక ఈ "హే ప్రియతమా" సాంగ్ ఒక రొమాంటిక్ మెలోడీ. ఇది హృదయాన్ని తాకే ఎమోషన్స్‌తో నిండి ఉంది. శ్రవణ్ భరద్వాజ్ మ్యూజిక్ ఈ పాటకి ఫ్రెష్ ఫీల్ ఇచ్చింది. కాల భైరవ సింగింగ్ స్టైల్, అతని వాయిస్‌లోని డెప్త్ ఈ సాంగ్‌ని మరో లెవెల్‌కి తీసుకెళ్లాయి. భాస్కరభట్ల రాసిన లిరిక్స్ సింపుల్‌గా ఉంటూనే లవ్‌లోని ఎమోషన్స్‌ని పర్ఫెక్ట్‌గా క్యాప్చర్ చేశాయి."ప్రియతమా" అనే పదం చుట్టూ తిరిగే ఈ లిరిక్స్ యూత్‌కి కనెక్ట్ అవుతాయి. విజువల్స్‌లో శ్రీ సాయికుమార్ దారా సినిమాటోగ్రఫీ అద్భుతం. నందు, అవికా గోర్ జోడీ మధ్య కెమిస్ట్రీ సాంగ్‌కి లైఫ్ ఇచ్చింది. ఈశ్వర్ పెంటి కొరియోగ్రఫీ రొమాంటిక్ మూడ్‌ని మరింత ఎన్‌హాన్స్ చేసింది. రికార్డింగ్ క్వాలిటీ టాప్ నాచ్, ఇయర్‌ఫోన్స్ పెట్టుకుని విన్నా, స్పీకర్స్‌లో విన్నా సౌండ్ క్లారిటీ సూపర్బ్‌గా ఉందనే చెప్పాలి. టోటల్‌గా చెప్పాలంటే, "హే ప్రియతమా" ఒక ఫీల్ గుడ్ రొమాంటిక్ ట్రాక్. ఇక ఈ సినిమాలో శివాజీరాజా, రవి తేజ మహదాస్యం, ప్రజ్ఞ లాంటి టాలెంటెడ్ కాస్ట్ నటిస్తున్నారు. రియా జియా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై జె.ఎస్. సుభాషిణి, కొండా లక్ష్మణ్ నిర్మించిన ఈ చిత్రానికి రచన, దర్శకత్వం ప్రణవ స్వరూప్ అందించారు.



# 'డియర్ ఉమ' అందరికీ అవగాహన కల్పించేలా ఉంటుంది- సుమయ రెడ్డి

తెలుగమ్మాయి అయిన సుమయరెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా 'డియర్ ఉమ' అనే చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. ఈ చిత్రంలో పృథ్వీ అంబర్ హీరోగా నటించారు. ఈ మూవీకి లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ప్రమోషన్స్‌లో భాగంగా సుమయ రెడ్డి మీడియాతో ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు.

**సుమయ రెడ్డి మీ నేపథ్యం ఏంటి?**

మాది అనంతపూర్. మోడలింగ్ రంగం నుంచి ఇటు వైపు వచ్చాను. నాకు చిన్నప్పటి నుంచీ సినిమాలంటే ఇష్టం. మొదట్లో సినిమాలు చేయడం అంటే చాలా ఈజీ అనుకున్నాను. కానీ అది అంత సులభం కాదు అని అర్థమైంది.

**డియర్ ఉమ కథను రాయడానికి, సినిమా చేయడానికి స్ఫూర్తి ఏంటి?**

కరోనా టైంలో నాకు ప్రతీ రోజూ ఓ కల వస్తూనే ఉండేది. అది నన్ను వెంటాడుతూ ఉన్నట్టుగా అనిపించింది. అలా ఆ కలలో వచ్చిన పాయింట్ మీదే కథను రాసుకున్నాను. అందరికీ కనెక్ట్ అయ్యేలా మా చిత్రం ఉంటుంది.

**డియర్ ఉమ చిత్రంలోకి పృథ్వీ అంబర్ ఎలా వచ్చారు?**

తెలుగు హీరోని ట్రై చేశాం. కానీ చాలా కారణాల వల్ల మిస్ అవుతూ వచ్చాం. కానీ పృథ్వీ అంబర్‌కి కథ చెప్పిన వెంటనే ఓకే చేశారు. కొత్త ప్రొడక్షన్ అని కూడా చూడకుండా కథ నచ్చిన వెంటనే ఓకే చెప్పారు.

**డియర్ ఉమ చిత్రంలో వైద్య రంగం మీద విమర్శలు గుప్పిస్తున్నారా?**

కార్పొరేట్ హాస్పిటల్స్‌లో జరిగే వాటిని చూపించబోతున్నాం. డాక్టర్లు, పేషెంట్స్‌కి మధ్యలో ఉండే పర్సన్స్ సరిగ్గా లేకపోతే ఏం జరుగుతుందో చూపిస్తాం.

**డియర్ ఉమ చిత్రం ఎలా ఉండబోతోంది?**

డియర్ ఉమ చిత్రం కాస్త ఫిక్షనల్. కాస్త రియల్. సోషల్ మెసెజ్ అని కాకుండా ఓ సొల్యూషన్‌ని కూడా చెబుతాం. అం దరికీ అవగాహన కల్పించేలా చిత్రం ఉంటుంది. హీరోయిన్‌గా ఉండి నిర్మాతగానూ సినిమాను చేయాలని అనుకోలేదు. కానీ అలా చేయాల్సి వచ్చింది.

**డియర్ ఉమ చిత్రానికి బడ్జెట్ పెరిగిందా?**

డియర్ ఉమ సినిమాకి ముందు అనుకున్న దానికంటే ఎక్కువే పెరిగింది. కెమెరామెన్, మ్యూజిక్ డైరెక్టర్ ఇలా అందరినీ పెద్ద వాళ్లని తీసుకున్నాం. ఆర్టిస్టుల్ని కూడా చాలా పెద్ద వాళ్లని తీసు కున్నాం. అలా ముందుకు వెళ్తూ ఉన్న కొద్దీ బడ్జెట్ పెరుగుతూనే వచ్చింది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044